# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

సంపుటి:02 సంచిక:92 శనివారం నవంబర్ 23, 2024 పేజీలు :10 వెల:రూ 5/-

published from Ananthapuramu, Kadapa, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana







## ముగిసిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

**నవంబరు 11న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు**

**మొత్తం 10 రోజుల పాటు సాగిన సభ కార్యకలాపాలు**

**మొత్తం 59 గంటల 55 నిమిషాల పాటు సాగిన సభ**

**21 బిల్లులు, 3 ప్రభుత్వ తీర్మానాలకు ఆమోదం**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నేటితో ముగిశాయి. విజన్ డాక్యుమెంట్-2047పై చర్చ అనంతరం అసెంబ్లీ నిరవధికంగా వాయిదా పడింది. నవంబరు 11న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు 10 రోజుల పాటు జరిగాయి. మొత్తం 59 గంటల 55 నిమిషాల పాటు సభా కార్యకలాపాలు కొనసాగాయి. ఈ సమావేశాల్లో ఏపీ అసెంబ్లీలో మొత్తం 21 బిల్లులు ఆమోదం పొందాయి. 3 ప్రభుత్వ తీర్మానాలకు ఆమోదం లభించింది. అసెంబ్లీలో వివిధ చర్చల్లో 120 మంది సభ్యులు పాల్గొన్నారు.

2

### ఎవరొచ్చినా విజన్-2047 దెబ్బతినకుండా పునాది వేస్తున్నాం

# వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ అనేదే నినాదం



**విజన్ డాక్యుమెంట్-2047 పై ఏపీ అసెంబ్లీలో చర్చ**

**డబ్ల్యూ హెచ్ హెచ్ గురించి వివరించిన సీఎం చంద్రబాబు**

**రొటీన్ గా చేస్తే ఎక్కడ ఉంటామో అక్కడే ఉంటామని వ్యాఖ్యలు**

**నవ్య రీతిలో ముందుకెళ్లాలని సూచన**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో పెట్టుబడులపై దృష్టి సారించి అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. అసెంబ్లీలో 'స్వర్ణాంధ్ర - 2047' డాక్యుమెంట్‌పై అసెంబ్లీలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'ఏపీలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను బ్యాలెన్స్ చేస్తూ కార్యక్రమాలు చేపడుతున్నాం. భద్రత లేకుంటే ఎవరూ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రారు. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ నినాదంతో స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్ రూపొందించాం. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంది. 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు అవుతుంది. ప్రధాని మోదీ వికసిత్ భారత్ పిలుపునిచ్చారు.

మనం స్వర్ణాంధ్ర - 2047తో ముందుకెళ్లాలి. ఎమ్మెల్యేలపై గురుతర బాధ్యత ఉంది. నియోజకవర్గ పరిధిలోనూ విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలి. 2047 నాటికి మీ నియోజకవర్గం ఎలా ఉండాలని కోరుకుంటున్నారో అందులో పొందుపర్చాలి. ప్రజలకు సేవ చేస్తే ఏ నియోజకవర్గమైనా గెలిపిస్తారు.' అని సీఎం పేర్కొన్నారు.వైసీపీ ప్రభుత్వం అక్రమాలపై లోతులోకి వెళ్లే కొద్దీ ఆశ్చర్యకర విషయాలు తెలుస్తున్నాయని.. చరిత్రలో ఏ రాజకీయ నాయకుడూ ఇన్ని తప్పులు చేయరని చంద్రబాబు అన్నారు. 'గత ఐదేళ్లలో వ్యవస్థలన్నీ విధ్వంసం చేశారు. అధికార యంత్రాంగం మొత్తం నిర్వీర్యమైంది. రాష్ట్ర అప్పులు తీవ్రస్థాయికి చేరాయి. తప్పుడు ప్రచారాన్నే ఆధారంగా చేసుకుని పనిచేశారు.

మిగతా 2లో

### ఏపీ తరపునా దర్యాప్తు

- అదానీ వ్యవహారంపై చంద్రబాబు
-ఏపీ బ్రాండ్ ఇమేజ్ ను జగన్ నాశనం చేశారన్న చంద్రబాబు
-అమెరికా కోర్టులో వేసిన ఛార్జ్ షీట్ తమ వద్ద ఉందన్న ముఖ్యమంత్రి
-ఈ అంశాన్ని ప్రభుత్వం జాగ్రత్తగా గమనిస్తోందని వెల్లడి

2

### ఐదోసారి సీఎంగా వస్తా - అసెంబ్లీలో చంద్రబాబు




ప్రజాభూమి

## తెలంగాణ సీఎంతో ఆరు ఫార్మా కంపెనీల ప్రతినిధులు భేటీ..!

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

రాష్ట్రంలో పరిశ్రమలను నెలకొల్పి తద్వారా యువతకు ఉపాధి అవకాశాలను పెంచాలని చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా మరో కీలక ముందడుగు వేసింది. తాజాగా దేశంలో పేరొందిన పలు ఫార్మా కంపెనీలతో ఎంవోయూలు కుదుర్చుకుంది. దీంతో రాష్ట్రానికి దాదాపు రూ.5,260 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. వీటి ద్వారా ఫార్మా రంగంలో 12,490 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఎంఎస్ఎన్ గ్రూప్, లారస్ ల్యాబ్స్, గ్లాండ్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, అరబిందో ఫార్మా, హెటిరో ల్యాబ్స్ కంపెనీల ప్రతినిధులు ఇవాళ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో సంప్రదింపులు జరిపారు.

# ముగిసిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

10 రోజుల పాటు కొనసాగిన సభలో మొత్తం 21 ప్రభుత్వ బిల్లులకు ఆమోదం లభించింది. మొత్తం 60 గంటల పాటు సభ కొనసాగినట్లు స్పీకర్ తెలిపారు. ఈ సమావేశాల్లో 120 మంది సభ్యులు ప్రసంగించినట్లు చెప్పారు. 75 ప్రశ్నలకు మంత్రులు సమాధానం ఇచ్చినట్లు పేర్కొన్నారు. సమావేశాల్లో చివరి రోజు 3 బిల్లులకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. వీటిలో విశాఖ డెయిరీ అక్రమాలపై సభా సంఘం వేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.మరో వైపు, శాసనమండలి సైతం నిరవధికంగా వాయిదా పడింది. ఈ 2 సభలు ఈ నెల 11 నుంచి ప్రారంభం అయ్యాయి. అదే రోజున రాష్ట్ర బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అటు, తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని ఈ సమావేశాలను వైసీపీ బహిష్కరించింది. కేవలం శాసనమండలికే వైసీపీ ఎమ్మెల్సీలు హాజరయ్యారు. మండలిలో టీడీపీ, వైసీపీ సభ్యులు ప్రశ్నలు, సమాధానాలతో సభ దద్దరిల్లింది.

**శాసనమండలిలో 8 బిల్లులకు ఆమోదం**

శాసనసభలో ఆమోదం పొందిన 8 కీలక బిల్లులకు శుక్రవారం శాసనమండలి ఆమోదం తెలిపింది. విజయనగరం జిల్లాలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాలని కేంద్ర పౌరవిమానయాన శాఖను కోరుతూ మండలి తీర్మానం చేసింది.గత ప్రభుత్వం చేసిన చెత్తపన్ను విధింపు చట్టాన్ని రద్దు చేసింది. లోకాయుక్త సవరణ బిల్లు 2024కు ఆమోదం తెలిపింది.గూడ్స్ అండ్ సర్వీసెస్ సవరణ బిల్లు 2024కు ఆమోదం తెలిపింది.ఏపీలో సహజవాయు వినియోగం జీఎస్టీ పన్నును తగ్గిస్తూ జీఎస్టీ సవరణ బిల్లుకు ఆమోదం. ఏపీ హిందూ ధార్మిక, మత సంస్థలు దేవాదాయ చట్ట సవరణ బిల్లుకు మండలి ఆమోదం తెలిపింది.ఏపీ మౌలిక సదుపాయాలు న్యాయపరమైన పారదర్శకత జ్యుడీషియల్ ప్రివ్యూ రద్దు బిల్లుకు ఆమోదంఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ 2024 రద్దుకు ఆమోదం. పీడీ యాక్ట్ సవరణ బిల్లు 2024కు ఆమోదం తెలిపింది. అటు, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) కొత్త చైర్మన్‌గా జనసేన ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ఎన్నికయ్యారు. PAC, పీయూసీ, అంచనాల కమిటీ ఎన్నిక కౌంటింగ్ పూర్తి కాగా.. కమిటీ సభ్యులను స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. ఎన్డీఏ ఎమ్మెల్యేలు ఓట్లు వేయగా.. వైసీపీ ఈ ఎన్నికను బాయ్‌కాట్ చేసింది.పీఏసీ కొత్త చైర్మన్‌గా జనసేన ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ఎన్నికయ్యారు. సభ్యులుగా నక్కా ఆనందబాబు, ఆరిమిల్లి రాధాకృష్ణ, అశోక్ రెడ్డి, బూర్ల రామాంజనేయులు, జయనాగేశ్వర్ రెడ్డి, లలిత కుమారి, శ్రీరామ్ రాజగోపాల్, విష్ణుకుమార్ రాజు ఎన్నికయ్యారు. కాగా, అసెంబ్లీ ఆర్థిక కమిటీలో ఏదైనా పార్టీ నుంచి ఒక సభ్యుడు ఎన్నికవ్వాలంటే ఆ పార్టీకి అసెంబ్లీలో కనీస సంఖ్యా బలం 18 ఉండాలి. అయితే, వైసీపీకి కేవలం 11 మంది సభ్యులు ఉండడంతో 3 కమిటీలకు ముగ్గురు వైసీపీ సభ్యులు మాత్రమే నామినేషన్ దాఖలు చేశారు. అటు, ఎమ్మెల్యేల కోటాలో 9కి గానూ మొత్తం 10 చొప్పున నామినేషన్లు దాఖలయ్యాయి. దీంతో పోలింగ్ నిర్వహించారు.అఖిలప్రియ, బండారు సత్యానందరావు, వేగుళ్ల జోగేశ్వరరావు, కందుల నారాయణరెడ్డి, మద్దిపాటి వెంకటరాజు, పార్థసారథి, సునీల్ కుమార్, ఏలూరి సాంబశివరావు, నిమ్మక జయకృష్ణఆనందరావు, ఈశ్వరరావు, గిడ్డి సత్యనారాయణ, గౌతు శిరీష, కూన రవికుమార్, కుమార్ రాజా, బేబీ నాయన, తెనాలి శ్రావణ్, వసంత కృష్ణప్రసాద్ సభ్యులుగా ఉన్నారు.అసెంబ్లీలో కాంప్రహెన్సివ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ సిస్టంపై కాగ్ నివేదిక ఇచ్చింది. 2018 నుంచి సీఎఫ్ఎంఎస్ ద్వారా ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నట్లు స్పష్టం చేసింది. 2022 - 23లో ఏపీ రెవెన్యూ రాబడులు గణనీయంగా తగ్గాయని.. వ్యయం 26.45 శాతం పెరిగినట్లు వెల్లడించింది. 2021 - 22తో పోలిస్తే రెవెన్యూ లోటు రూ.8,611 కోట్లతో 405 శాతం పెరిగిందని పేర్కొంది. 2022 - 23 ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ లోటు రూ.43,487 కోట్లు ఉన్నట్లు కాగ్ తెలిపింది.

# పీఏసీ చరిత్రలో ఇది చీకటిరోజు

**-చైర్మన్ పదవి ప్రతిపక్షానికి రానివ్వని వైనం**

**-ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ధ్వజం**

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:

పీఏసీ చరిత్రలో ఇవాళ చీకటి రోజుగా నిలిచిందని.. ప్రతిపక్షానికి రావాల్సిన పీఏసీ పదవిని రాకుండా అడ్డుకున్నారంటూ వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మండిపడ్డారు. శుక్రవారం ఆయన తాడేపల్లిలోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రభుత్వం చేసే ఖర్చులపై పీఏసీ నిఘా ఉంటుందనే ఇలాంటి కుట్ర చేశారన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడారు. స్వతంత్ర భారత చరిత్రతో పాటు, రాష్ట్ర ప్రజా పద్దుల సంఘం (పీఏసీ) చరిత్రలో ఈరోజును చీకటి రోజుగా చూడొచ్చు. సంప్రదాయబద్ధంగా దక్కాల్సిన పీఏసీ ఛైర్మన్ పదవిని విపక్ష వైయస్సార్‌సీపీకి దక్కకుండా కుట్ర చేశారు. పీఏసీ ఏర్పాటుతో కూటమి ప్రభుత్వం పరువు పోయింది. ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాలు, ఖర్చులపై నిఘా పెట్టి ప్రజల డబ్బు వృథా కాకుండా వాచ్ డాగ్‌లా పని చేయడమే పీఏసీ ముఖ్య ఉద్దేశం. బ్రిటిషర్ల కాలం 1921 నుంచే ఈ వ్యవస్థ కొనసాగుతోంది. అయితే స్వాతంత్య్రం వచ్చే వరకు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లోని ఫైనాన్స్ మెంబర్‌ను పీఏసీ ఛైర్మన్‌గా ఎన్నుకునేవారు.దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత, ఆర్థిక మంత్రి పీఏసీ ఛైర్మన్‌గా వ్యవహరించడం మొదలైంది. ఆ తర్వాత భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత.. అంటే జనవరి 26, 1950 నుంచి పీఏసీ ఛైర్మన్ ఎంపిక విధానం మారింది. పీఏసీ ఛైర్మన్ పదవి నుంచి ఆర్థిక మంత్రిని తప్పించి, విపక్షానికి ఆ పదవి ఇచ్చే సంప్రదాయం మొదలైంది. ఇంకా వ్యవస్థలో ఉన్నవారే పీఏసీలో ఉంటే, ఆర్థిక అవకతవకలు ఎత్తిచూపే అవకాశం ఉండదన్న నమ్మకంతో ఆ మంత్రిత్వ శాఖలోని వ్యక్తులు సభ్యులు గా ఉండకూడదని కూడా నిర్ణయించారు.అదే సంప్రదాయ పరంపరలో 1967లో నాటి ప్రధాని ఇందిరాగాంధీ, సభలో 44 మంది సభ్యులున్న పార్టీకి చెందిన ఎంఆర్ మసానీని పీఏసీలో నియమించారు. 1981–82లో పార్లమెంట్‌లో ఇద్దరే సభ్యులున్న బీజేపీకి సంబం ధించిన సతీష్ అగర్వాల్‌ను పీఏసీలో నియమించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1985లో టీడీపీ గెలవగా, కాంగ్రెస్‌కు 30 సీట్లు మాత్రమే వచ్చినా, ఏరాసు అయ్యపురెడ్డిని పీఏసీ ఛైర్మన్‌ను చేశారు.రాజీవ్‌గాంధీ ప్రభుత్వాన్ని వణికించిన 1.4 బిలియన్ల బోఫోర్స్ కుంభకోణం 1980–90 మధ్యలో, చంద్రజిత్‌యాదవ్ పీఏసీ చైర్మన్‌గా ఉన్నప్పుడే బయటపడింది. 2జీ స్పెక్ట్రం కేసు కూడా మురళీమనోహర్ జోషి పీఏసీ చైర్మన్‌గా ఉండగానే వెలుగు చూసింది. ఆ సమయంలో పీఏసీ అభ్యంతరాల మేరకు సుప్రీంకోర్టు 122 టెలికాం లైసెన్సులు రద్దు చేసింది. 2010లో కోల్గేట్ వ్యవహారం, ఆ తర్వాత కామన్వెల్త్ గేమ్స్‌లో జరిగిన అవినీతి, హర్షత్ మెహతా స్టాక్ మార్కెట్ కుంభకోణం.. ఇవన్నీ వెలుగులోకి తెచ్చింది పీఏసీలే.అంత ఘనచ రిత్ర కలిగిన పీఏసీల పరువు తీస్తూ, దశాబ్ధాల సంప్రదాయానికి మంగళం పాడుతూ, కుట్ర చేసిన కూటమి ప్రభుత్వం, పీఏసీ ఛైర్మన్ పదవి విపక్షానికి రాకుండా అడ్డుకుంది. తద్వారా తమ యథేచ్ఛ దోపిడిని ఎవరూ ప్రశ్నించకూడదన్న ధోరణితో కూటమి ప్రభుత్వం వ్యవహరించింది.పీఏసీ ఛైర్మన్ పదవి విపక్షానికి ఇవ్వడం ఇష్టం లేకపోతే, నామినేషన్ ప్రక్రియను ఎందుకు తీసుకొచ్చారు? దరఖాస్తులు ఎందుకు తీసుకున్నారు? అప్పుడు కూడా అసెంబ్లీ అధికారులు అందుబాటులో లేకుండా మూడు గంటలపాటు మేము ఎదురుచూసేలా చేశారు?.పక్కనే ఉన్న ఆఫ్ఘనిస్తాన్‌లో కూడా పీఏసీని ప్రతిపక్షానికే ఇచ్చేవారు. ఎప్పుడైతే దేశం తాలిబన్ల చేతికి వెళ్లిందో అప్పుడే ఈ వ్యవస్థను రద్దు చేశారు.. ఇదే తరహాలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాలిబన్ల మాదిరిగా పీఏసీ ఛైర్మన్ పదవిని తీసుకున్నారంటే ప్రజా స్వామ్యంపై మీకున్న గౌరవం ఏపాటిదో అర్థమవుతోందని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు.

# ఎవరొచ్చినా విజన్-2047 దెబ్బతినకుండా పునాది వేస్తున్నాం

మొదటిపేజీ తరువాయి

అసత్యాలను చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని చూశారు. ఇది చాలా దురదృష్టకర రాజకీయం. నా 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఇలాంటి విచిత్ర పరిస్థితిని ఎప్పుడూ చూడలేదు. ఎన్నికల్లో ప్రజలు విస్పష్ట తీర్పు ఇచ్చారు. 1995లో తొలిసారి నేను సీఎం అయినప్పుడు ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. ప్రజలకు చెప్తే సహకరించారు. అనివార్య కారణాలతో రూ.2 కిలో బియ్యం ధర పెంచాల్సి వచ్చింది. 1999లో విజన్ - 2020 తీసుకొచ్చాం. నాలెడ్జ్ ఎకానమీకి హైదరాబాద్ చిరునామాగా మారింది. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే భద్రత ఉండాలి. ప్రజలు కూడా దీన్ని అర్థం చేసుకోవాలి.

వారికి చెప్పాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉంది.' అని సీఎం వెల్లడించారు.వైసీపీ హయాంలో ఏపీ బ్రాండ్ దెబ్బతీసేలా వ్యవహరించారని చంద్రబాబు మండిపడ్డారు. మాజీ సీఎం జగన్ చేసిన అవినీతి అంశాన్ని ప్రస్తావించడానికి కూడా ఇబ్బందికరమైన పరిస్థితి ఎదురైందన్నారు. 'ఏపీ ప్రభుత్వం ఈ అంశాన్ని జాగ్రత్తగా గమనిస్తోంది.

మరింత సమాచారం తీసుకుని తగిన విధంగా స్పందిస్తాం. మరొకరు ఇలాంటి తప్పులు చేయకుండా చూస్తాం. అమెరికా కోర్టులో వేసిన ఛార్జిషీట్ కూడా మా దగ్గర ఉంది. దీనిపై అధ్యయనం చేసి ఎలాంటి చర్యలు చేపట్టాలో నిర్ణయం తీసుకుంటాం.' అని తెలిపారు.

# ఏపీ తరపునా దర్యాప్తు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అమెరికా కోర్టులో అదానీ సహా 8 మందిపై కేసులు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసులో మాజీ ముఖ్యమంత్రి జగన్ పేరు కూడా వినిపించడం కలకలం రేపుతోంది. గత ప్రభుత్వాధినేతకు రూ. 1,750 కోట్ల ముడుపులు అందాయనే వార్త ఏపీ రాజకీయాలను కుదిపేస్తోంది. ఏపీ శాసనసభలో పలువురు సభ్యులు ఈ అంశాన్ని ప్రస్తావించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఈ అంశంపై మాట్లాడారు. ఏపీ బ్రాండ్ ఇమేజ్ ను జగన్ నాశనం చేశారని చంద్రబాబు విమర్శించారు. జగన్ చేసిన అవినీతి అంశాన్ని ప్రస్తావించడానికి కూడా ఇబ్బందిపడే పరిస్థితి ఉందని అన్నారు. అమెరికా కోర్టులో వేసిన ఛార్జిషీట్ తమ వద్ద ఉందని చెప్పారు. దీనిని అధ్యయనం చేసి, మరింత సమాచారం తీసుకుని తగిన విధంగా స్పందిస్తామని తెలిపారు. ఈ అంశాన్ని తమ ప్రభుత్వం జాగ్రత్తగా గమనిస్తోందని చెప్పారు. చరిత్రలో ఏ నాయకుడు చేయని తప్పులను ముఖ్యమంత్రిగా జగన్ చేశారని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వం బరితెగించి తప్పులు చేసిందని... ఆ తప్పులను ఒప్పులుగా చిత్రీకరించిందని విమర్శించారు.

# ఐదోసారి సీఎంగా వస్తా

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్-2047పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఐదోసారి కూడా ముఖ్యమంత్రిని అవుతానని ధీమా వ్యక్తం చేశారు. మంచి పనులు చేస్తే ప్రజలు గెలిపిస్తారని, మళ్లీ మనమందరం గెలిచి విజన్ 5.0ను కూడా తీసుకువద్దామని చంద్రబాబు కూటమి ఎమ్మెల్యేలను ఉద్దేశించి పిలుపునిచ్చారు.

గుజరాత్ లో గత 30 ఏళ్లుగా ఒకే పార్టీ ఉందని, అక్కడ బీజేపీనే గెలుస్తోందని తెలిపారు. హర్యానాలోనూ బీజేపీ మూడో పర్యాయం విజయం సాధించిందని అన్నారు. మన ప్రవర్తన వల్ల, మన పనుల వల్ల చైతన్యవంతులను చేయగలిగితే... వారు ఎప్పుడూ మన వెంటే ఉంటారు అని చంద్రబాబు వివరించారు.

ఇప్పుడు నేను తొమ్మిదోసారి ఎమ్మెల్యేగా ఉన్నానని, పదోసారి కూడా ఎమ్మెల్యే అవుతానని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు.

# రెండు పత్రికలు, పది చానళ్లలో ప్రతి రోజూ జగన్ పై విషం చిమ్ముతున్నారు

**పేర్ని నాని**

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:

అమెరికాలో అదానీ గ్రూప్ పై కేసు నమోదు కాగా, వైసీపీ అధినేత జగన్ పేరు కూడా తెరపైకి వచ్చిందంటూ ఏపీలో తీవ్ర రాజకీయ దుమారం రేగింది. కూటమి నేతలు జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఈ నేపథ్యంలో, వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని స్పందించారు. రాష్ట్రంలో 2 పత్రికలు, 10 చానళ్లు ప్రతి రోజూ జగన్ పై విషం చిమ్ముతున్నాయని విమర్శించారు. అమెరికాలో కేసులు అంటూ జగన్ పేరును తెరపైకి తీసుకురావడం ఇదేమీ కొత్త కాదని, గతంలో కూడా ఇలాగే ప్రచారం చేశారని మండిపడ్డారు. అప్పట్లో ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు నమ్మలేదని, జగన్ నే ముఖ్యమంత్రిగా గెలిపించారని పేర్ని నాని వివరించారు. ఇప్పుడు మరోసారి విషం వెళ్లగక్కుతున్నారని వ్యాఖ్యానించారు. తండ్రి మరణించాక జగన్‌గారు కాంగ్రెస్ పార్టీ సంకెళ్లు తెంచుకుని స్వేచ్ఛగా పార్టీని స్థాపించి రాజకీయాలకు సిద్ధమైతే.. అదే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఏర్పాటైన టీడీపీకి అధ్యక్షుడిగా ఉన్న చంద్రబాబు చీకట్లో అదే కాంగ్రెస్‌తో చేతులు కలిపారు. చంద్రబాబుకు కొమ్ము కాస్తూ తప్పుడు వార్తలు సైతం అచ్చేసే ప్రచార మాధ్యమాలు.. ఈనాడు, ఆంధ్రజ్యోతి.. వైయస్ జగన్‌పై వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ గత 15 ఏళ్లుగా విషం చిమ్మని రోజు లేదు. అయినా వారి విషపు రాతలు, రాజకీయ కుట్రలను పటాపంచలు చేస్తూ మా నాయకుడు వైయస్ జగన్, ఏ మాత్రం తగ్గకుండా మొక్కవోని ధైర్యంతో అలుపెరుగని




పోరాటం చేస్తున్నారు. ప్యారడైజ్ పేపర్లని, అర్ధరాత్రి అమెరికా పోలీసులు వచ్చి పట్టుకెళ్లి పోతారని తప్పుడు ప్రచారం చేసినా.. ప్రజలు ఆయన్ను ముఖ్యమంత్రిని చేశారు. ఇప్పుడు 11 సీట్లకు పరిమితం చేసినా, 40 శాతం మంది ఓటేశారని, వారు కూడా లేకుండా చేయాలనే కుట్రతో చంద్రబాబు, ఆయన భజన మీడియా చేయని కుట్ర లేదు. రోజూ అలుపు లేకుండా ఆ రాక్షసులంతా దాడి చేస్తున్నారు. రామోజీ పోయాక, తప్పుడు వార్తలు రాసి చంద్రబాబును కాసే పాత్ర ఆయన కొడుకు తీసుకున్నాడు.జగన్‌కు ఆదాని లంచం రూ.1700 కోట్లు. జగన్‌ను ఆయన చీకట్లో మూడుసార్లు కలుసుకున్నారు. ఆ తర్వాతే ఒప్పందాలు కుదిరాయి. అంతర్జాతీయ స్థాయికి జగన్ అవినీతి'.. అంటూ, ఇంకా పుష్ప అంటే నేషనల్ కాదు.. ఇంటర్నేషనల్ అని ఈమధ్య సినిమాలో వచ్చింది. అది కూడా రాశారు. కానీ వారికి తెలియంది ఏమిటంటే చంద్రబాబు ఎప్పుడో ఇంటర్నేషనల్. సింగపూర్ కథ మర్చిపోయారా? ఆయనో పెద్ద పుష్పం. సింగపూర్ మంత్రి ఈశ్వరన్ జైలుకి పోయాడు. అవన్నీ మీకు అసలు కనిపించడం లేదా?.

– ఆర్బీఐ నియమాలు తుంగలో తొక్కి, చట్టాలను ఏమార్చి చీటీ కంపెనీ ముసుగులో ఊరూపా దొడ్డిదారిన ఫిక్స్‌డ్ డిపాజిట్లు పోగేసి వేల కోట్లు మోసం చేసిన వీరు ప్రపంచానికి నీతులు చెబుతున్నారు!. ఏ రోజైనా ఇదే ఈనాడులో మార్గదర్శి పాపాల గురించి రాశారా? మీ గురించి కనీసం రాసుకున్నారా?.ఇదే అదానీ గ్రూప్‌పై సీఎం చంద్రబాబు, గతనెల 24న చేసిన ట్వీట్ ఇది. 'రాష్ట్రంలో అదానీ భారీ పెట్టుబడులు. ఐటీ, పర్యాటకం, పోర్టుల రంగంలో పెట్టుబడులు పెడతారు' అని ఈనాడులో గొప్పగా రాశారు. ఇదే అదానీ గ్రూప్ పెద్దలు జగన్‌గారి హయాంలో వచ్చి కలిస్తే ఏం రాశారు?. 'అడ్డగోలుగా అదానీకి. బొగ్గు టెండర్లు కూడా అదానీకే' అని రాశారు. ఇంకా ఇదే అదానీ గ్రూప్ గత మా ప్రభుత్వ హయాంలో డేటా సెంటర్ పెడుతుంటే ఇదే ఈనాడులో ఏం రాశారు?. డేటా సెంటర్‌ను పెద్దగా ప్రస్తావించకుండా.. అదానీకి జగన్ 60 ఎకరాలు అని రాశారు. అంటే నిస్సిగ్గుగా అప్పుడలా.. ఇప్పుడిలా ఈనాడు రాతలు.సెకీతో కరెంటు కొనుగోలు ఒప్పందాలు చేసుకుంటే అవినీతికి పాల్పడినట్టు ఎలా అవుతుందని ప్రశ్నించారు. పాతికేళ్ల పాటు యూనిట్ విద్యుత్ రూ.2.49కే ఇచ్చేందుకు సెకీ అంగీకరించిందని... ఇందులో అవినీతి ఎక్కడుందన్నారు. జగన్ కంటే ఏడాది ముందు, జగన్ పలు రకాల ధరలతో విద్యుత్ కొనుగోలు చేశారని, ఆ రోజు ఇతర రాష్ట్రాలు తక్కువ ధరకు కొనుగోలు చేస్తే, చంద్రబాబు మాత్రం ఎక్కువ ధరకు కొనుగోలు చేశారని పేర్ని నాని ఆరోపించారు.

# మంత్రి సవిత వ్యాఖ్యలు హేయం

**వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

మంత్రి సవిత వ్యాఖ్యలు చాలా హేయమైనవని వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మండిపడ్డారు. ఆమె ఒక మహిళా మంత్రిగా ఉండి ఇలా మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో మహిళలకు కనీస విలువ లేదు. వైయస్ జగన్ మహిళలకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. మహిళలను కించపరిచే సంస్కృతి చంద్రబాబుది. 2014-19లో సాక్షాత్తూ చంద్రబాబు సీఎంగా మహిళలను కించపరిచేలా మాట్లాడారు. నోటితో చెప్పలేని విధంగా బాలకృష్ణ మహిళలను అవమానపరిచారు. తక్షణమే మహిళలందరికీ మంత్రి సవిత క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండు చేశారు. వైయస్ జగన్ బటన్ నొక్కడం వల్ల మహిళలు గంజాయికి, మద్యానికి అలవాటు పడ్డారని మంత్రి సవిత అనడం దుర్మార్గం అని వైయస్ఆర్‌సీపీ మండిపడ్డారు. ఏపీ శాసనమండలిలో మంత్రి సవిత చేసిన వ్యాఖ్యలపై వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో డీబీటీ డబ్బుల ద్వారా మహిళలు గంజాయి, మద్యానికి బానిసలు అయ్యారని మంత్రి వ్యాఖ్యలు చేయడంపై ఎమ్మెల్సీలు మండిపడ్డారు. మంత్రి సవిత.. తక్షణమే రాష్ట్ర మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ తోట




త్రిమూర్తులు మాట్లాడుతూ..సభలో మంత్రి సవిత తీవ్ర అభ్యంతరమైన వ్యాఖ్యలు చేశారు. మంత్రి సవిత తక్షణమే రాష్ట్రంలోని మహిళలకు క్షమాపణ చెప్పాలి. మంత్రి పదే పదే సభలో కాపుల గురించి ప్రస్తావించారు. కాపులు ఓటేశారు కాబట్టే కూటమి అధికారంలోకి వచ్చింది. ఈ ఆరు నెలల్లో కాపులకు ఏం చేశారో మీరు సమాధానం చెప్పాలి. పది వేల కోట్లు ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం బడ్జెట్‌లో ఒక్క రూపాయి ఇవ్వలేదు. దేశంలో ఎవరూ చేయనంత సంక్షేమం కాపులకు వైయస్ జగన్ చేశారు. బటన్ నొక్కడం వల్ల మహిళలు గంజాయికి, మద్యానికి అలవాటు పడ్డారనడం దుర్మార్గం అని మండిపడ్డారుఎమ్మెల్సీ కుంభా రవిబాబు మాట్లాడుతూ..'సభలో బాధ్యత గల మంత్రులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. అనుచితమైన వ్యాఖ్యలతో కించపరిచేలా మాట్లాడుతున్నారు. మంత్రి సవిత మహిళలను అవమానించేలా మాట్లాడారు. సంక్షేమాన్ని అద్భుతంగా అమలు చేసిన నాయకుడు వైఎస్ జగన్. మహిళలు గంజాయి, మద్యానికి బానిసలైపోయారనడం దారుణం. సభ్య సమాజం తలదించుకునేలా మంత్రి సవిత వ్యాఖ్యానించారు. ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ మాట్లాడుతూ.. ఎస్సీ, బీసీ, మైనార్టీలను అవమానించేలా కూటమి నేతల వైఖరి ఉంది. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్..హోంమంత్రిని చులకన చేసి మాట్లాడారు. దళిత హోంమంత్రి పదవిలో ఉండటం వల్లే చులకనగా మాట్లాడారని మేం భావిస్తున్నాం. మంత్రి సత్యకుమార్ ముస్లిం, మైనార్టీలను కించపరిచేలా మాట్లాడారు. ఈరోజు మంత్రి సవిత.. మహిళలు గంజాయి, మద్యానికి అలవాటై పోయారంటున్నారు. మంత్రులు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వెనుక పెద్దలు ఉన్నారని మేం భావిస్తున్నాం. ఇలాంటి వ్యాఖ్యలు మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు. ప్రతీ ప్రైవేట్ స్కూల్‌లో 25 శాతం పేదలకు సీట్లు కేటాయించాలని చట్టం చెబుతోంది. వైఎస్ జగన్ అమ్మఒడి ద్వారా పేదలు చదువుకునేలా చర్యలు తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యార్థుల కోసం ఎలాంటి చర్యలు తీసుకున్నారో సమాధానం చెప్పాలి.ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ..సోషల్ మీడియా పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోంది. అమాయకులను స్టేషన్లకు తీసుకెళ్లి చిత్రహింసలకు గురిచేస్తున్నారు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే చర్యలు తీసుకుంటామని చంద్రబాబు, పవన్, హోంమంత్రి చెబుతున్నారు. సోషల్ మీడియాలో టీడీపీ, జనసేన పెట్టిన తప్పుడు పోస్టులపై ఎందుకు మాట్లాడరు. మంత్రులను చెప్పులతో కొడతానని పవన్ మాట్లాడలేదా?. వైయస్ జగన్‌పై నోటికొచ్చినట్లు పవన్ మాట్లాడలేదా?. పవన్ కళ్యాణ్ చేసింది నేరం కాదా?. మేం మాట్లాడితేనే నేరమా?. ప్రజా గొంతుకై మాట్లాడితే మాగొంతు నొక్కేస్తారా. కేసులకు మేం భయపడం.. ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొంటాం అని దువ్వాడ శ్రీనివాస్ అన్నారు.

అక్టోబర్,



ప్రజాభూమి



# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం...

## 87వ వార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్

ప్రజా భూమి గాజువాక



గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో జీవీఎంసీ వారి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం (జగన్), ఏ.ఎమ్. హెచ్. ఓ కిరణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు, టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు,జీవీఎంసీ సిబ్బంది, గ్రామ ప్రజలతో కలిసి గాంధీ బొమ్మ సెంటర్ నుండి వడ్లపూడి హైవే వరకు ప్లాస్టిక్ నిషేధంపై ప్లాకార్డ్స్ మరియు బ్యానర్స్ తో నినాదంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్లాస్టిక్ బ్యాగ్ మరియు సింగల్ యూస్ ప్లాస్టిక్ ని నిషేధించాలని వాటికీ బదులుగా గుడ్డ లేక నారసంచులు వాడాలని ప్లాస్టిక్ ను ఎక్కువ వినియోగించడం వల్ల క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని, ప్లాస్టిక్ భూమిలో ఇంకడానికి కొన్ని ఏళ్ళు పడుతుందని దానివల్ల భూమి సాంద్రత తగ్గి వ్యవసాయ ఉత్పత్తి తగ్గుతున్నాయని ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు వలన భూమి నీరు గాలి కాలుష్యం అవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజ్, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, జిల్లా కార్యదర్శి కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ, సీనియర్ నాయకులు ఆనందకుమార్,గెద్దాడ రాంబాబు, కడుపుట్ల శ్రీను ,చెక్రి, సానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు, సచివాలయం సిబ్బంది,మూర్తి,శ్రీను, తిరుమల నగర్ అసోసియేషన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# స్వర్గీయ గుడివాడ గుర్నాథరావు వర్ధంతి సందర్భంగా వారికి ఇవే మా ఘన నివాళులు

ప్రజా భూమి గాజువాక :



జీవీఎంసీ 87 వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ మంత్రివర్యులు గుడివాడ గురునాథరావు 23వ వర్ధంతి సందర్భంగా మింది గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద గల గురునాథరావు విగ్రహానికి పూలమాలవేసి మాజీ మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ తో కలిసి ఘన నివాళు లర్పించడం జరిగింది ఈ సందర్భంగా సీనియర్ నాయకులు అయినటువంటి ప్రగాఢ వేణుబాబు మాట్లాడుతూ స్వర్గీయ గుడివాడ గుర్నాథ్ రావు మంత్రివర్యులుగా పని చేసేటప్పుడు మా వడ్లపూడి రెహాబిటేషన్ కాలనీలో డ్రైన్లు రోడ్లు సామాజిక భవనాలు మరియు ప్రజలకు అందుబాటులో ఉండి పనులు నిర్వహించారని నిర్వాసితుల కాలనీలకు గ్రూప్ రూపు రేఖలు మార్చారని ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ప్రగడ వేణుబాబు, చిత్రాడ వెంకటరమణ, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, ప్రగడ శంకర్రావు , బోండా గోవిందరాజులు, ఎస్ ఈశ్వరరావు, దాసరి అప్పుడు తదితరులు పాల్గొన్నారు

# పరిశ్రమలకు నీటి సరఫరా వెంటనే చేయాలి. సిఐటియు డిమాండ్.

ప్రజా భూమి గాజువాక




పరవాడ. ఫార్మాసిటీ పరిశ్రమలు 98 అచ్చుతాపురం 200 పరిశ్రమలు గత ఐదు రోజులుగా నీటి సరఫరా లేక ప్రవేట్ ట్యాంకర్లపై ఆధారపడి పరిశ్రమలను నడుపుతున్నారని వెంటనే ఏపీఐఐసీ అధికారులు నీటి సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవాలని సిఐటియు అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం పరవాడ ఫార్మసిటీలో ఆయన పర్యటించారు. పరిశ్రమలు నీటి కష్టాలను కార్మికులనుఅడిగి తెలుసుకున్నారు.ఏపీఐఐసీ మరమ్మత్తులు గురైన మోటార్ రిపేరింగ్ చేస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఏపీఐఐసీ అధికారులు నిర్లక్ష్యం రాంకీ యాజమాన్యం బాధ్యతారైథింగా వ్యవహరించడం వలన పరిశ్రమలకు నీటి కష్టాలు ఏర్పడ్డాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వీజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో పరిశ్రమలకు ఆహ్వానిస్తున్న ముఖ్యమంత్రి కనీసం మౌలిక సదుపాయాలు నీటి సౌకర్యం కూడా కల్పించకపోవడం అన్యాయం అన్నారు. ఉన్న పరిశ్రమలు కి నీరు కూడా అందించలేని పరిస్థితి ఏర్పడడం దుర్మార్గమన్నారు. పరిశ్రమలో ఒకవైపు నీరు లేక మూతపడుతున్నాయని కార్మికులు తగ్గిస్తున్నారని ఉత్పత్తిని తగ్గించుకుంటున్నాయని కొట్లాది రూపాయలు నష్టం వాటిల్లుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకొని మూడు మోటార్లను వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని నీటి సరఫరాని వెంటనే ఇవ్వాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు, ఫార్మాసిటీ స్టాప్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగని శెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు

# ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్ చైర్మన్ విశాఖలో సుడిగాలి పర్యటన

ప్రజా భూమి గాజువాక:



ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్ చైర్మన్ విశాఖలో సుడిగాలి పర్యటన చేశారు ఏపీ ఎస్ ఎఫ్ ఎల్, చైర్మన్ గా తొలిసారి విశాఖ వచ్చిన జీవి రెడ్డి ఫైబర్ నెట్ వర్క్ ఆపరేషన్స్ సెంటర్ ని పరిశీలించారు ఆంధ్ర యూనివర్సిటీ లో ఉన్న ఏపీ ఫైబర్ నెట్ కార్యాల యాన్నిపరిశీలించి ఫైబర్ నెట్ ఉద్యోగులతో కాసేపు ముచ్చటించారు ఏపీ ఫైబర్ నెట్ లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏపీ ఫైబర్ నెట్ లో బాక్సుల కొరత ఉందని త్వరలో ఆపరేటర్లకు ఫైబర్ నెట్ బాక్సులు అందిస్తామని హామీ ఇచ్చారు అలాగే ఏపీ ఫైబర్ నెట్ కు సంబంధించి ఆపరేటర్లు ఎలాంటి భయాందోళనలు పెట్టుకోవద్దని త్వరలోనే ఏపీ ఫైబర్ నెట్ నెట్ వర్క్ ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు

# చేనేత కాలనీకి నీటి ఉధృతి నివారించేందుకు నిధులు మంజూరు

## వివరాలు వెల్లడించిన కొప్పిశెట్టి వెంకటేష్

ప్రజా భూమి నక్కపల్లి



తుఫాను వస్తే ఎక్కడ కాలనీ ముంపు గురవు తుందని భయంతో ఉన్న చేనేత కాలనీవాసులకు ఆ భయాందోళన తప్పించేం దుకు ఉధృతిని నివారించేందుకు పది లక్షల రూపాయలతో రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేపట్టనున్నామని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ శుక్రవారం తెలిపారు.రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఇచ్చిన హామీ మేరకు ఈ నిధులు మంజూరు అయ్యాయని,త్వరలో పనులు చేపడతారని ఆయన చెప్పారు. వర్షాకాలం వచ్చిందంటే కాలనీవాసులు భయాందోళనలతో ఉండేవారిని అటువంటి పరిస్థితి భవిష్యత్తులో రాకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారంలో భాగంగా ఈ నిధులు మంజూరయ్యారని పనులు చేపట్టారు ఆయన అన్నారు. ఇదిలా ఉండగా నక్కపల్లి బాలుర ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం 13. 5 లక్షలతో చేపట్టనున్నామని అందుకు సంబంధించిన పనులు ప్రారంభమయ్యాయని ఆయన చెప్పారు. ఆయనతోపాటు టిడిపి నాయకులు అడ్డూరి లోవరాజు,మీసాల ఉమామహేశ్వరరావు, దేవరపు లోవరాజు,పెదిరెడ్డి రమేష్ కొప్పిశెట్టి వీరబాబు,అడ్డూరి రవిశంకర్ నరేష్,వెంకటరమణ తదితరులు ఉన్నారు.

# కుక్కుటేశ్వర స్వామి దర్శించుకున్న కే.హర్షవర్ధన్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి అమ్మవారి పదో శక్తి పీఠములు పురోహితిక దేవిని శ్రీదత్తాత్రేయ స్వామి వారు లును దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొన్న శ్రీ కే హర్షవర్ధన్ ఐఏఎస్ ప్రిన్సిపల్ సెక్రెటరీ మైనార్టీ సంక్షేమ శాఖ ఎలక్షన్ అబ్జర్వర్ ది 22- 11 -2024 శుక్రవారం నాడు పాదయాత్రను సందర్శించి శ్రీ స్వామి వారి అమ్మవారి దర్శనం చేసుకుని వారిని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనానంతరం వేద ఆశీర్వచనం నిర్వహించి శ్రీ స్వామివారి చిత్రపటాన్ని అందజేయడమేందని దేవస్థాన సహాయ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి శ్రీ జగన్మోహన్ శ్రీనివాస్ ఆలయ సిబ్బంది తెలియజేసి ఉన్నారు

# పదోవ శక్తిపీఠం పురోహిత దేవి అమ్మవార్లను దర్శించుకున్న ఒలంపిక్స్ గోల్డ్ మెడల్స్ సాధించిన సురేఖ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో మొదటి కాశీగా పిలవబడుతున్న శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి అమ్మవార్లను 10వ శక్తి పీఠంగా పిలవబడుతున్న పురోహిత అమ్మవార్లను దత్తాత్రేయ స్వామి వారిని దర్శించుకున్నఏషియన్ ఒలంపిక్స్ నందు మహిళల విభాగంలో గోల్డ్ మెడల్స్ సాధించిన కుమారి జ్యోతి సురేఖ శుక్రవారం పాదగయ క్షేత్రం సందర్శించి స్వామివార్ల అమ్మవార్ల దర్శనం చేసుకుని ఉన్నారు వారికి దర్శనానంతరం వేద ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి అమ్మవారి చిత్రపటం అందజేసి ఉన్నారని దేవస్థానం సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి శ్రీ కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ మరియు ఆలయ సిబ్బంది తెలియజేసి ఉన్నారు

# పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించిన అధికారులు

ప్రజా భూమి గండేపల్లి




గండేపల్లి మండలం లోని మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా నూతనంగా మంజూరైన పశువుల షెడ్లను ఎంపీడీవో నాతి బుజ్జి ఆధ్వర్యంలో ఏపీడి భాను ప్రకాష్ ,ఉపాధి హామీ ఏపీవో గంగాభవాని పర్యవేక్షించారు. అందులో భాగంగా గండేపల్లి గ్రామంలో శుక్రవారం ఎల్ అన్నవరం పశువుల షెడ్ ను, మురారి గ్రామం నందు జె పద్మనాభ చౌదరి పశువుల షెడ్ ను అధికారులు పరిశీలించారు. అనంతరం గండేపల్లి గ్రామంలో 30 లక్షలు రూపాయల నిధులతో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణం ను పర్యవేక్షించి, ఆ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈసీ పి రమేష్, టెక్నికల్ అండ్ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు విస్తీరణ పై అవగాహన సదస్సు

ప్రజాభూమి గండేపల్లి



గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామం నందు ఆయిల్ ఫామ్ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ డీజీఎం ఏఎస్ ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోటలను వేసుకోవడం మూలంగా అధిక లాభాలను పొందవచ్చని తెలియచేసారు.ఆయిల్ ఫామ్ తోట పంట యొక్క ప్రాముఖ్యత,ప్రత్యేకతల గురించి, కంపెనీ రైతులకు కల్పించే సదుపాయాలు గురించి, పంటను ఆశించే చీడ పీడలు వాటి యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న హార్టికల్చర్ ఆఫీసర్ పి లావణ్య మాట్లాడుతూ పామాయిల్ తోటలలో వచ్చు తెల్ల దోమ నివారణ, డ్రిప్ ఇరిగేషన్ %ఽ% స్ప్రింక్లర్ ఇరిగేషన్ సబ్సిడీ, పామాయిలు తోట లలో అంతర పంటల ఆవశ్యకత,ఉద్యానశాఖ యొక్క రాయితీలు రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎస్ వీర్రాజు, జి వి వి ఎస్ దుర్గా ప్రసాద్, హార్టికల్చర్ వీ హెచ్ ఏ కనకయ్య, ఆయిల్ ఫామ్ రైతులు పాల్గొన్నారు.

# జోరుగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు





ప్రజాభూమి గండేపల్లి

గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామంలో మండల తెలుగు యువత అధ్యక్షులు కుంచే రామకృష్ణ, టిడిపి నాయకులు పోసిన బాబురావు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహన రావు హాజరై టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులతో సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా పోతుల మోహన రావు మాట్లాడుతూ జాతీయ టిడిపి అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు, జగ్గంపేట శాసనసభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పిలుపుమేరకు గ్రామాల్లో సభ్యత్వాల నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

# కొత్త కొండబాబు ని సన్మానించిన టిడిపి నాయకులు

ప్రజాభూమి గండేపల్లి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించబడిన కొత్త కొండ బాబును శుక్రవారం గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన మండల ఉపాధ్యక్షులు కుంచే రాజా, తెలుగుదేశం పార్టీ నాయకులు పోసిన బాబురావు, కుంచే రామకృష్ణ తదితరులు ఘనంగా సన్మానించి సత్కరించారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వగృహం నందు ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.



# ఆదిత్య లో జాతీయ స్థాయి లైబ్రేరియన్ డెవలప్మెంట్ ప్రోగ్రాం



ప్రజాభూమి గండేపల్లి

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి లైబ్రేరియన్ డెవలప్మెంట్ ప్రోగ్రాం విజయవంతంగా జరిగింది అని గ్రంథాలయ అధికారి కె అశోక్ కుమార్ తెలియజేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా మేడపాటి శ్రీనివాస రెడ్డి అధ్యక్షత వహించగా ఎన్ఐటి వరంగల్ డిప్యూటీ లైబ్రేరియన్ డా ఇరాన్ ఎం సెట్టర్, కిర్లోస్కర్ ఇన్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ పూణే లైబ్రేరియన్ డా ఆర్ కె కిషోర్ పట్నాల,ఆదిత్య యూనివర్సిటీ ప్రోవైస్ ఛాన్సలర్ డా ఎస్ రమాశ్రీ,రిజిస్ట్రార్ డా జి సురేష్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన వివిధ కళాశాలల నుండి గ్రంథాలయ విభాగం అధికారులు ఈ ప్రోగ్రాం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా ఎం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఒకప్పటి గ్రంథాలయ వ్యవస్థకు నేటి గ్రంథాలయ వ్యవస్థకు ఎంతో వ్యత్యాసం ఉన్నాదని అన్నారు.జాతీయ స్థాయి లైబ్రేరియన్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించడం అభినందనీయం అని అందుకు అశోక్ కుమార్ అండ్ టీమ్ ను అభినందిస్తున్నాను అని అన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులను ఆకర్షించే విధంగా గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు గా ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సూచించారు.విద్యార్థికి కావలసిన సమాచారం తక్కువ సమయంలో పొందే విధంగా అందుబాటులో ఉంచాలని వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ విజ్ఞాన ప్రపంచంలో కాలానుగుణంగా విద్యార్థికి కావలసిన సమాచారం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా కృషి చేయాలి అని తెలిపారు.కార్యక్రమం ఆద్యంతం విజ్ఞానదాయకంగా ఫలవంతంగా విజయవంతంగా ముగిసింది అని కె అశోక్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్య అథిధులును ఆదిత్య యూనివర్సిటీ తరపున జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుండే కాకుండా తెలంగాణా,తమిళనాడు,ఉత్తర ప్రదేశ్ కు చెందిన 105 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను అల్లుకున్న తీగలు



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట మండలంలోని గుర్రప్పాలెం గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను తీగలు అల్లుకున్నాయి. దీంతో అటుగా ప్రయాణించాలంటే ప్రయాణికులు గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. వారానికి ఒకసారి ట్రీ కటింగ్ లో భాగంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించి తూతూ మంత్రంగానే పనిచేస్తున్నారు గాని పూర్తిగా చేయడంలో విద్యుత్ అధికారులు విఫలమయ్యారని గ్రామస్తులు వాపోతున్నారు. చేతికి అందే ఎత్తులో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో ఆ తీగలను తినేందుకు పశువులు దగ్గరగా వెళ్లడంతో విద్యుత్ షాక్ గురవుతయని రైతులు భయాందోళన కి గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ ను అల్లుకున్న తీగలను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

# ఆకలి తీర్చిన అన్నపూర్ణ మహారాణి బుచ్చి సీతాయ్యమ్మ

ప్రజాభూమి శంఖవరం:

వాహన సదుపాయాలు లేని రోజుల్లో నడిచి వెళ్లే బాటసారులకు, నిరుపేదలకు, అభాగ్యులకు అన్నం పెట్టి ఆకలి తీర్చిన అన్నపూర్ణ మహారాణి బుచ్చి సీతాయ్యమ్మని కత్తిపూడి సత్రం కార్య నిర్వహణాధికారి యర్రా వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం కత్తిపూడి సత్రం నందు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో బుచ్చి సీతాయమ్మ 189వ వర్ధంతి పురస్కరించుకొని సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. తొలుతగా యర్రా వెంకటేశ్వరరావు రైతులచే సీతాయమ్మ విగ్రహానికి పూలమాలలు వేయించి నివాళులు అర్పించారు. శంఖవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కేళంగి హరినాథ్ మాట్లాడుతూ మహారాణి చేతుల మీదుగా కత్తిపూడిలో 1828లో అన్నదాన సత్రాన్ని ప్రారంభించారని, ఆ అన్నదానానికి సుమారు 196 సంవత్సరాలు అయిందని, ఆమె ఆశయాన్ని ఇప్పటికీ కొనసాగించడం అభినందనీయమని అన్నారు. అనంతరం యర్రా వెంకటేశ్వరరావు చేతుల మీదుగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి, అన్నదానం నిర్వహించారు.





ప్రజాభూమి


# పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఎప్పటిలోగా పూర్తి చేసేది స్వయంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రకటిస్తారు

**-వచ్చే వారంలో పోలవరం ప్రాజెక్టు సందర్శనకు రానున్న సీఎం చంద్రబాబు.**
**- పోలవరం నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది.**
**- జీలుగుమిల్లి మండలంలోని ఆయుధ కర్మాగారం ఏర్పాటు - ఏలూరు ఎంపీ పుట్టా మహేష్**

ప్రజా భూమి ప్రతినిది, ఏలూరు

ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు ఎప్పుడు ప్రారంభించి ఎప్పటిలోగా పూర్తి చేసేది సీఎం నారా చంద్రబాబు నాయుడు స్వయంగా ప్రకటిస్తారని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు శాంతినగర్ లోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడారు. వచ్చే వారంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టు సందర్శనకు రాను న్నారని ఎంపీ తెలిపారు. అధికారులు, తాను ఎప్పుడు పర్యటనకు వెళ్లినా పోలవరం నిర్వాసితుల నుంచి అర్జీలు వెల్లువెత్తుతు న్నాయని ఎంపీ స్పష్టం చేశారు. పోలవరం నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అనం తరం జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి పోలవరం నిర్వా సితులకు ఎలాంటి ప్రయోజనాలు చేకూర్చాలనే విషయంపై ప్రణాళిక సిద్ధం చేస్తారని ఎంపీ తెలిపారు. పోలవరం నిర్వాసి తులకు సంబంధించి ప్రభుత్వం కల్పించాల్సిన ప్రయోజ నాలపై వచ్చేవారంలో ముఖ్య మంత్రి చంద్రబాబును కలిసి నివేదిక



సమర్పిస్తున్నట్లు ఎంపీ హామీ ఇచ్చారు. అలాగే ఆయుధ కర్మాగారం జీలుగుమిల్లి మండలంలోనే ఏర్పాటు చేస్తున్నామని, దీనికి అన్ని రాజకీయ పార్టీలతో పాటు ప్రజలు తమకు పూర్తిగా సహకారం అందించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. ఆయుధ కర్మాగారం ప్రాజెక్టు ఏర్పాటు విషయంలో కొందరు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఎంపీ సూచించారు. జిల్లా కేంద్రమైన ఏలూరులో ట్రేడింగ్ కు సంబంధించిన పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ఔత్సాహికులు ముందుకు వచ్చారని, జనవరి లేదా ఫిబ్రవరి నెలలో పరిశ్రమ పనులు ప్రారంభించడానికి శంకుస్థాపన చేస్తామని ఎంపీ శుభవార్త చెప్పారు. ఏలూరు జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయటానికి సహకరించాలని ఇటీవల తాను కేంద్ర మంత్రులను కలిసి చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించారని, భవిష్యత్తులో ఆ పరిశ్రమలు కూడా ఇక్కడ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎంపీ స్పష్టం చేశారు. ఏలూరు జిల్లాలో పారిశ్రామికవాడగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా తాను పనిచేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా యువ నేత నారా లోకేష్ శక్తివంచ లేకుండా కృషి చేస్తున్నారని, దీనిలో భాగంగా 65 వేల కోట్లతో రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు రిలయన్స్ సంస్థ ముందుకు వచ్చిందని ఎంపీ తెలిపారు. ఈ పరిశ్రమ ద్వారా రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా రెండున్నర లక్షల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఎంపీ పేర్కొన్నారు. లక్ష కోట్లతో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లు నెలకొల్పేందుకు రాష్ట్రానికి పెట్టుబడులు రానున్నాయని ఎంపీ తెలిపారు. పంచాయతీ రాజ్ రహదారుల అభివృద్ధికి ఒక్కో పార్లమెంటుకు 100 కోట్లు కేటాయించేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలత వ్యక్తం చేశారని ఎంపీ స్పష్టం చేశారు. పీపీపీ విధంగా రహదారులను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని, తద్వారా భవిష్యత్తులో అధ్వానంగా ఉన్న రహదారులు నూతన శోభను సంతరించు కుంటాయని ఎంపీ వెల్లడించారు. ఈనెల 25 నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఏలూరు నియోజకవర్గం పరిధిలోని రైతులు, యువత, మహిళలు ఇలా అన్ని రంగాలు చెందిన ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధికి అవసరమైన నిధులు రాబట్టేందుకు పార్లమెంట్లో ప్రస్తావించే దుకు వీలుగా నివేదిక సిద్ధం చేసుకున్నట్లు ఎంపీ తెలిపారు. జాతీయ రహదారులు, రైల్వేకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు ఎంపీ పేర్కొన్నారు. జల్ శక్తి మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎంపీ తెలిపారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో నిలిచిన పంచాయతీ భవనాలను త్వరగా పూర్తి చేయడానికి తనవంతు కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు .

## గిరిజనులకు ఇచ్చిన ఇంటి స్థలాల హామీని నిలబెట్టుకోవాలి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాభూమి,బుట్టాయగూడెం.




పేద గిరిజనులకు ఏజెన్సీ ప్రాంతంలో మూడు సెంట్లు,పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు ఇంటి స్థలం అంటూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరక సీతప్పగూడెం సచివా లయం ఎదుట సిపిఐ మండల సమితి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సంఘం డివిజన్ కార్యదర్శి కారం దారయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల ప్రకారం పల్లెల్లో మూడు సెంట్లు పట్టణంలో రెండు సెంట్లు ఇళ్ల స్థలం అర్హులైన అందరికీ మంజూరు చేయాలని, ఇల్లు కట్టుకునేందుకు 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం కూడా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఒక్కో ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు ఉండటం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఉండడానికి సరైన ఇల్లు లేక పేద గిరిజనులు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. తక్షణమే ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలనిడిమాండ్ చేశారు. భవిష్యత్తులో దశలవారీగా ఈ ఇళ్ల స్థలాలు, ఇల్లు కోసం ఉద్యమ కార్యచరణ ఉంటుందని అన్నారు. మండల కన్వీనర్ చోడెం దుర్గ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ఇల్లు ఇళ్ల స్థలాల హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకు తీరాల్సిందేనని అన్నారు. ఈ విషయంలో కూటమి ప్రభుత్వాల అలసత్వం ప్రదర్శిస్తే కూటమి ప్రభుత్వానికి తీవ్ర నష్టం వాటిల్లక తప్పదని అన్నారు. భూములేని పేద గిరిజనులకు ప్రభుత్వం పేర్లు సేకరించి, ఒక్కో మనిషికి 5 ఎకరాలు భూమిని మంజూరు చేయాలని పేర్కొన్నారు ధర్నా అనంతరం సీతప్పగూడెం గ్రామ సచివాలయ సిబ్బందికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బేతి కిషోర్, తెల్లం మునేశ్వరరావు, తామ నాగమణి, తెల్లం వీరమ్మ, కురసం సూర్యచంద్రరావు, మడకం దుర్గారావు, పదం రమణ, ఊకే చంద్రం, తాతి సహదేవుడు, కారం రామలక్ష్మి, కురసం సూర్యచంద్రరావు, పాల్గొన్నారు.

## హైందవ శంఖారావసభను విజయవంతం చేయాలి

ప్రజాభూమి,టి.నరసాపురం.



జనవరి 5న విజయవాడలో జరిగే హైందవ శంఖా రావ సభను విజయవంతం చేసి హిందువులు ఐక్యత చాటుకోవాలనిసమరస త సేవ ఫౌండేషన్ ఏలూరు జిల్లా కన్వీనర్ తిప్పాపట్ల రామకృష్ణ అన్నారు. శుక్రవారం టీ నర్సాపురం శివాలయం కల్యాణ మండపంలో జరిగిన హైందవ శంకరావ సభలో ఆయన మాట్లాడారు. ధర్మాదాయ శాఖను రద్దుచేసి ఆలయాలను ఆలయ నిర్వహణను ధార్మిక సంస్థలకు అప్పగించాలని కోరారు. హిందువుల సొమ్మును హిందువుల దేవాలయాలకు కేటాయించాలన్నారు. శిథిలావస్థలో ఉన్న అనేక రామాలయాలకు శివాలయాలకు హిందువుల సొమ్ముతో బాగు చేయించాలన్నారు. జనవరి 5న విజయవాడలో జరిగే హైందవ శంఖారావసభకు ప్రతి గ్రామం నుండి హిందువులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమరస్త సేవా ఫౌండేషన్ ధర్మ ప్రచారక్ భూపతి ,శేషు , మరీదు వెంకట నాగేశ్వరరావు ,మురళీకృష్ణ విశ్వహిందూ పరిషత్ ప్రచారక్ సూర్యారావు రాటాలు కాగితాలు రాంబాబు నాగార్జున గ్రామస్తులు పాల్గొన్నారు

## హాస్పటల్లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన మామిడి రాజును పరామర్శించిన మండల టిడిపి నాయకులు



ప్రజాభూమి, వి.ఆర్.పురం

మండల కేంద్రం రేఖపల్లి గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ నాయకులు మామిడి రాజు గత పదిహేను రోజుల క్రితం ఆనారోగ్య కారణంగా తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం హాస్పటల్ కి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చిన ఆయనను మండల టీడీపీ నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని, సమయానికి మందులు వేసుకొని విశ్రాంతి తీసుకావాలని, మీకు అండగా మేము ఎప్పుడు ఉంటామనీ, అదేర్య పడొద్దు అని ఆయనకు నాయకులు ధైర్యాన్ని చెప్పారు. ఈసందర్భంగా మాజీ జెడ్పీటీసీ ముత్యాల రామారావు మాట్లాడుతూ ఆయన 15 రోజులక్రితం ఒక ముఖ్యమైన పనిమీద కుటుంబ సభ్యులతో కారులో వెళ్లి వస్తుండగా మార్గ మధ్యంలో అనాగోగ్యానికి గురై సృహతప్పి పోయారు. ప్రమాదకర పరిస్థితికిలో ఆయనను కుటుంబ సభ్యులు ఒక ప్రయివేటు ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందించారని, ఆదేవుని దయవల్ల ఆయన పెద్ద ప్రమాదం నుంచి బయటపడి, కోలుకొని ఇంటికి వచ్చారని అన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బుర్రక కన్నారావు, ఎంపీటీసీ వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్ర నరేష్ , నియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, ఐటిడీపీ కన్వీనర్ ముత్యాల సిద్దు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## 104 సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని జడ్పిటీసి కి వినతి పత్రం

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండలం లోని రేఖపల్లి పీహెచ్సి 104 సిబ్బంది తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ స్థానిక జడ్పిటిసి వాళ్ళ.రంగారెడ్డి కి శుక్రవారం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి నెల నెల సక్రమంగా జీతాలు చెల్లించకపోవడం తో కుటుంబాలను పోషించటం చాలా కష్టతరంగా మారిందని వారు వాపోయారు.104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము 50 వేలు రూపాయల ఖర్చుతో నిర్వహించి ప్రజా దనము వృధాకాకుండా చూడాలని, 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ మరియు డి.ఈ.ఓ కు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని, అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి.యఫ్ తిరిగి చెల్లించాలి అని 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలి అని, ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలని, ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విదంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలని అన్నారు . స్థానిక జడ్పిటిసి సానుకూలంగా స్పందించి ఆయన మాట్లాడుతూ మీ యొక్క సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి, మాకూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగులు ట్రెజరర్ బి.వర ప్రసాద్ (డి ఇ ఓ), డ్రైవర్ జి. యేసురాజు పాల్గొన్నారు.

# సోమవరపు పాడులో ఘనంగా వికార్ జనరల్ డాక్టర్ ఫాదర్ పి బాల జన్మదిన వేడుకలు

### ఫాదర్ బాలకు శుభాకాంక్షలు చెప్పిన పలురు

ప్రజాభూమి ప్రతినిధి ,ఏలూరు

ఏలూరు తూర్పుగోదావరి జిల్లాతో పాటు దెందులూరు నియోజకవర్గం లో ఆధ్యాత్మిక విద్య వైద్య మౌలిక వసతులు కల్పన రంగాల్లోసేవలు చేస్తున్న ఆర్ సి ఎం ఏలూరు పీఠం వికార్ జనరల్ . సోమవరపుపాడు సెయింట్ జాన్స్ బీఈడీ డిఈడి కాలేజీ లో కరెస్పాండెంట్ డాక్టర్ ఫాదర్ పి బాల అభినందనీయులని సెయింట్ జోసెఫ్ డెంటల్ కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ జి మోజెస్ అంబికా దర్బారు సంస్థల డైరెక్టర్ అంబిక రాజా అన్నారు. దశాబ్దాలుగా ఏలూరుపేట లోని ఏలూరు జిల్లా తూర్పుగోదావరి జిల్లాలో ప్యారిస్ ప్రీస్ట్ జ్యోతిర్మయి డైరెక్టర్ సెయింట్ జోసెఫ్ గంటల కాలేజీ వ్యవస్థాపక కరస్పాండెంట్ ఏలూరుపేటం ప్రొక్యురేటర్ సెయింట్ జోసెఫ్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ గా విశిష్ట సేవలు అందించారు అన్నారు విద్య వైద్య మౌలిక వసతుల కల్పన సేవా రంగాల్లో డాక్టర్ బాల ప్రత్యేక శైలిగా అభివర్ధించారు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు అన్నారు బలోపేతం ఐక్యతకు ఏ జిల్లాలో పనిచేసిన చెరగని ముద్ర వేసిన ఘనత ఆయనకు ఉందన్నారు సమాజంలో ప్రతి ఒక్కరిని విద్య నేర్చుకోవాలి విద్యతోనే అవగాహన అభివృద్ధి ముడిపడి ఉంది అంటూ ఒకవైపు విద్యను ప్రోత్సహిస్తూ పూర్తి పూర్తిగా ఆధ్యాత్మిక అభివృద్ధికి బలోపేతానికి అందించిన సేవలు ఆదర్శనీయమన్నారు గిరిజన ప్రాంతాల్లో ఆధ్యాత్మిక అభి వృద్ధికి స్థానికంగా గురువులు బ్రదరులు సిస్టర్లు సంఘ పెద్దలతో చేసిన సమన్వయం ప్రణాళిక చిరస్మరణీయమన్నారు కరోనాలో సహితం ఆయన అందించిన సేవలు అన్నారు గతంలో సునామీ వచ్చినప్పుడు సహితం అప్పటి పీఠాధిపతి మొలగాడ జాన్ ఆదేశాల మేరకు సమర్థవంతంగా ఆర్సిఎం సేవలను బాధ్యత ప్రాంతాల్లో ఇనుమడింప చేశారన్నారు. ఏ




ప్రాంతంలో ఏ హోదాలో విధులు నిర్వహించిన ఆ హోదాకి ఆ ప్రాంతానికి మరువలేని గుర్తింపును తీసుకురావడంలో డాక్టర్ బాలాజీ ప్రత్యేక శైలి అన్నారు చర్చలు టవర్లు వైద్యశాలలు పాఠశాలలు నిర్మాణంలో సూచనలు సలహాలు సహకారం అందించిన తీరు అందరి ప్రశంసలు అందుకుం దన్నారు. దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామంలో సెయింట్ జోసెఫ్ డెంటల్ కళాశాల వైద్యశాలను ఏర్పాటు చేసి నియోజకవర్గానికి ఏలూరు జిల్లాకి ఎనలేని గుర్తింపును తీసుకువచ్చారన్నారు కోస్తా జిల్లాల్లో ఎక్కడలేని విధంగా దుగ్గిరాల్లోని ఆర్.సి.యం సంస్థకు చెందిన సెయింట్ జోసెఫ్ డెంటల్ కళాశాల వైద్యశాల ఎంతో మంచి సేవలు అందిస్తుందని అందరూ చెప్పుకునేలా గుర్తింపును తీసుకువచ్చారన్నారు డెంటల్ కళాశాల వైద్యశాల మంజూరుకు నిర్మాణానికి దుగ్గిరాలలో నిర్మించాలన్న ఆలోచనలు సంస్థలు ఆయన పేరును మరింత ఇనుమడెంప చేసింద న్నారు. శుక్రవారం పాదు పాదులోని సెయింట్ జాన్స్ విద్యాసంస్థల్లోజన్మదిన వేడుకను సెంట్ జాన్స్ విద్యాసంస్థలు స్వచ్ఛంద సంస్థలు విద్య వైద్య సామాజిక సేవా రంగాల ప్రతినిధుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి.

ఏలూరు పీఠం ప్రథమాపీఠాధిపతి ములగడ జాన్ కు నమ్మకపాత్రునిగా ప్రస్తుత పీఠాధిపతి పొలిమేర జయరావుకు ఉత్తమ సహాయకునిగా రెవరెండ్ ఫాదర్ పి బాల



నిలిచారన్నారు. వివిధ రంగాల పలువురు ప్రముఖులు ఫాదర్ పి బాలకు జన్మదిన శుభాకాంక్షలు. తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫాదర్ బాల సేవలు ఆదర్శనీయం. నీడాబరం నీతి నిజాయితీ అపార అనుభవం ప్రేమ సేవలకు నిలువెత్తు నిదర్శనం డాక్టర్ ఫాదర్ పి బాల గా సర్వత్ర కొనియడ బడుతున్నారని ఫాదర్ బాల కుటుంబంలో ఐదుగురు వివిధ అంశాల్లో పరిశోధనలు చేసి డాక్టరేట్లు తీసుకోవడం ప్రత్యేక రికార్డ్. ప్రస్తుతం సోమవరప్పాడుసెయింట్ జాన్స్ డి ఈ డి కళాశాల ప్రిన్సిపల్ కరెస్పాండెంట్ గా ఏలూరు పీఠం వికార్ జనరల్ గా పనిచేస్తున్నారు. పేదల పెన్నిధిగా ఐక్యత పెంపొందించే దుకు మార్గదర్శిగా 27 సంవత్సరాలుగా ఏలూరు పీఠం పరిధిలో ఆధ్యాత్మిక విద్య వైద్య సేవ మౌలిక వసతులు కల్పన లో ఫాదర్ బాల అందించిన సేవలు ప్రశంసనీయం.

### క్రీస్తుతో 13140 రోజులు సుదీర్ఘ ప్రయాణం.

క్రీస్తులో ఆధ్యాత్మికంగా 13140 రోజులు సుదీర్ఘంగా ప్రయాణం చేయడం తనకు ఆశీర్వాదంగా భావిస్తున్నానని సర్వేశ్వరుని దీవెనలు ప్రతి ఒక్కరి సహాయ సహకారాలతో తాను పయనిస్తున్నానని వికార్ జనరల్ ఫాదర్ బాల అన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఫాదర్ బాలకు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## జాకీ పరిశ్రమ పునర్నిర్మాణం తెదేపా తోనే సాధ్యం

### -ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీలో కృషి చేయడం అభినందనీయం

ప్రజాభూమి ,రాప్తాడు



గత వైకాపా ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే , తోపుదుర్తి సోదరులకు కప్పం కట్టలేక రాప్తాడు నుండి జాకీ పరిశ్రమ తరలి వెళ్ళింది . గత పాలకుల నిర్లక్ష్యానికి పరిశ్రమలు ఏర్పాటు కాక ఎంతో మంది నిరుద్యోగులు వలస వెళ్లారని , జాకీ పరిశ్రమ స్థాపన తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని , మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీత జాకీ పరిశ్రమలు తీసుకురావాలని అసెంబ్లీలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం హర్షించదగ్గ విషయమని తెదేపా మండల కన్వీనర్ పంపు కొండప్ప , ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు అన్నారు శుక్రవారం మండల, స్థానిక తెదేపా నాయకులతో కలిసి జాకీ పరిశ్రమ నెలకొల్పన ప్రదేశానికి వెళ్లి పరిశీలించే కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాజీ మంత్రి పరిటాల సునీత చొరవతో రాప్తాడు దగ్గర జాతీయ రహదారికి పక్కన 27 ఎకరాల్లో జాకీ పరిశ్రమ నెలకొల్పేందుకు శ్రీకారం చుట్టారని పరిశ్రమ పనులు జరుగుతున్న సమయంలో 2019లో వైకాపా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తోపుదుర్తి సోదరులు దౌర్జన్యాలకు, ధన దాహానికి జాకీ పరిశ్రమను పారద్రోలారని 15 కోట్లు కప్పం కడితేనే పరిశ్రమలు స్థాపించండి లేదంటే తరలించండి అని హుకుం జారీ చేశారని మండిపడ్డారు . ఆ పరిశ్రమ నెలకొల్పి రాప్తాడు మండల ప్రజల ఉపాధి కల్పనకు శ్రీకారం చుట్టాలనే ఉద్దేశంతో మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిటాల సునీత జాకీ పరిశ్రమ తిరిగి తీసుకురావడానికి కృషి చేస్తుందని తెలిపారు ఈ జాకీ పరిశ్రమపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి మంత్రుల దృష్టికి పరిటాల సునీత తీసుకెళ్లారని ఇది ఎంతో సంతోషమని అన్నారు . నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే పరిటాల సునీత శ్రమిస్తున్నారని గ్రామాల్లో ఎక్కడ చూసినా సీసీ రోడ్డు నిర్మాణం జరుగుతోందని గత ప్రభుత్వంలో ఒక్క గ్రామంలో అయినా సీసీ రోడ్డు నిర్మించలేదని అన్నారు జాకీ పరిశ్రమను తిరిగి నెలకొల్పేందుకు మాజీ మంత్రి పరిటాల సునీత అహర్నిశలు శ్రమిస్తారని నియోజకవర్గ ప్రజల అభివృద్ధికై అలుపెరగని పోరాటం చేస్తుందని వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపాల్, మాజీ కన్వీనర్ సాకే నారాయణస్వామి , గోనుపట్ల శ్రీనివాసులు ,విశ్వనాథ రెడ్డి , మోహన్ రెడ్డి , నారాయణస్వామి , ప్రతాప్ , గేట్ సత్తి , కిష్ట , దండు నరేంద్ర, తలారి శివయ్య , పామెల్ల కొండప్ప , ముత్యాలప్ప , చిదకొండ బీరన్న , జూటు రామకృష్ణ గంగాధర , డీలర్ వెంకటరాముడు, చీర్ల వెంకటేష్ తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వ నమోదు కార్యక్రమానికి అనూహ్య స్పందన

### - ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పిలుపుతో ముందుకు వచ్చిన నాయకులు.

ప్రజాభూమి ప్రతినీది,ఏలూరు

ఏలూరు శాంతినగర్ లోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత నమోదు కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పిలుపుతో ఏలూరు పార్లమెంట్ పరిధిలోని నాయకులు శాశ్వత సభ్యత్వం తీసుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు.

తొలి రోజు ఒక్కొక్కరు లక్ష రూపాయల చొప్పున 20 మంది నాయకులు చెల్లించి ఎంపీ సమక్షంలో శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకునేందుకు మరికొందరు నాయ కులు సిద్ధంగా ఉన్నారని ఎంపీ తెలిపారు. తన పిలుపుకు స్పందించి తెలుగుదేశంపార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకునేందుకు ముందుకు వచ్చిన నాయకులను ఎంపీ అభినందించారు. శాశ్వత సభ్యత్వ నమోదుకు సహకరించిన నాయకులకు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. సాధారణ, శాశ్వత సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా అత్యధిక సభ్యత్వాలు చేసి ఏలూరు పార్లమెంటును ఆదర్శంగా నిలపాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
కాకినాడ

# రామలింగేశ్వరునికి వరికంకులతో అలంకరణ

ప్రజాభూమి, గొల్లప్రోలు




గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శివాలయంలో కార్తీకమాసం శుక్రవారం సందర్భంగా వరి కంకుల ధాన్యము తో రామలింగేశ్వర స్వామి వారిని, అమ్మవారిని దాన్యలక్ష్మి, గౌరీఈశ్వర్ గా అలంకరణ చేశారు.సౌభాగ్య స్త్రీలచే లలితా సహస్రనామ కుంకుమార్చన నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు దత్తు సోదరులు సేవా సభ్యులు మాట్లాడుతూ ప్రజలందరూ కూడా ధాన్యానికి లోటు లేకుండా ఉండాలని వ్యవసాయాలు బాగుండాలని ఈపూజా కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు.

# బూత్ లవారీగా బిజెపి అభివృద్ధికి కృషి చేయాలి - బిజెపి నాయకుడు మధు

ప్రజాభూమి, గొల్లప్రోలు



బూతుల వారిగా బిజెపి అభివృద్ధికి కృషి చేయాలని ఆ పార్టీ గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని చేబ్రోలు గ్రామంలో మండల అధ్యక్షుడు పోసిన సత్య నారాయణ ఆధ్వర్యంలో, శుక్రవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో మధు తోపాటు పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ, మండలం లో 46 బూత్ ల్ లో పార్టీ నీ అభివృద్ధి చేసి, ప్రతి బూత్‌లో బూత్ అధ్యక్షుడు ఎన్నుకొవాలని , బూత్ అధ్యక్షుడు క్రింద, 11మంది సభ్యులు ఉండాలని, బూత్ అధ్యక్షులతో మండల అధ్యక్షుడు ఎన్నకోవాలని తెలిపారు. ఐదు బూత్ అధ్యక్షులు పై శక్తి కేంద్ర అధ్యక్షుడు ఉండాలని, ప్రతి బూత్ లో పార్టీ సంక్షేమ పథకాలు గురించి వివరించాలని, బూత్ నుంచే పార్టీ అభివృద్ధికి తోడ్పడాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డివిఎస్ రాజు,కోకన్వీనర్ వాసంశెట్టి శ్రీనువాసురావు, కొమ్మినేని భద్రారావు,కర్రి చిట్టిబాబు, లోకారెడ్డి వరాలు,సిద్దా రమణబిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఉత్సాహంగా ఉల్లాసంగా వనభోజనాలు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ప్రస్తుత సమాజం లో పెరిగిపోతున్న మనుష్యుల మధ్య సత్సంబంధాలను తగ్గిపోతున్న తరుణంలో అంతరాలను తగ్గించేందుకు కార్తీక మాస వనభోజనాలు ఎంతో దోహదం చేస్తాయని ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షుడు ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఎస్ విజయబాబు అన్నారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వనభోజనాలలో సభ్యులందరూ కుటుంబాలతో సహా హాజరై పలు క్రీడ పోటీల్లో పాల్గొన్నారు.ఉదయం నుండి సాయంత్రం వరకు ఆటలు పాటలతో ఆనంద ఉత్సాహాలతో గడిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ అనసూరి నాగేశ్వరరావు,ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం కార్యదర్శి గోళ్ళ నాగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ జ్యోతుల నాగ సత్య శ్రీనివాస్, సంఘం నాయకులు కరోతు సత్యనారాయణ,తాళ్లూరి గొల్లాజీ,వేల్పుల సూరిబాబు,రౌతు సహదేవుడు,చందువోలు రాజా,నారాయణరావు,సిరిపురపు రాజేష్, పెచ్చేటి కృష్ణ, సంఘం కోశాధికారి కోట శ్రీనివాస చక్రవర్తి, నర్ల చిదంబరం,చల్లంచర్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# గౌరీ సాంబశివులను దర్శించి పూజించిన వరుపుల తమ్మయ్య బాబు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం నగర పంచాయతీ నేయిలు పేటలో అనధికాలంగా నిర్వహిస్తున్న గౌరీ సాంబ శివరావు ఉత్సవంలో భాగంగా ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు శుక్రవారం గౌరీ సాంబశివుల ఆలయంలో కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆయన గౌరీ శంకర్ల ఉత్సవంలో పాల్గొన్న పలువురిని పలకరిస్తూ కమిటీ సభ్యులనే అభినందిస్తూ ఆయన ముచ్చటించారు. తమ్మయ్య బాబును వారి అనుచరులను సాదరంగా ఆహ్వానించిన కమిటీ సభ్యులు, మత్స్యకార సంఘ అధ్యక్ష కార్యదర్శులు పొట్నూరు వీర గణపతి, పొట్నూరు దుర్గారావు, పెద్దలు పొట్నూరు సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు బోధ చిరంజీవి, జోగా వెంకటరమణ, తురోతు సత్యనారాయణలు ఆహ్వానం పలక గా తమ్మయ్య బాబు వెంట జనసేన పార్టీ టౌన్ నాయకులు వైస్ చైర్మన్ మసిరపు బుజ్జి నాగేశ్వరరావు, పొట్టా సత్యనారాయణ స్వామి, జనసేన యువ నాయకుడు వరుపుల సాయికిరణ్, వరుపుల అప్పన్నపల్లి,బంక కోదండ రాంబాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ శ్రావణి దుర్గ అమ్మవారి ఆలయం వద్ద భారీ కార్తీక వన సమారాధన

**- వేలాదిగా తరలివచ్చి అమ్మవారి అన్న ప్రసాదం స్వీకరించిన భక్తులు**

ప్రజా భూమి కిర్లంపూడి



కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామ శివారున వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ శ్రావణి దుర్గ అమ్మవారి ఆలయం వద్ద భారీ కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఆలయ నిర్మాతలు చిట్టి బోయిన సూర్యనారాయణ, తలుపులమ్మ,చిట్టిబోయిన శ్రీనివాసరావు, వరలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమానికి వేలాదిగా భక్తులు,బాటసారులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి అన్న ప్రసాదములు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కర్త చిట్టిబోయిన సూర్యనారాయణ మాట్లాడుతూ సొంత ఖర్చులతో పాటు గ్రామస్తుల సహకారంతో అమ్మవారి ఆలయం వద్ద భారీ కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్తీక వన సమారాధన కార్యక్రమానికి వేలాదిగా విచ్చేసి అన్న ప్రసాదములు స్వీకరించిన ప్రతి ఒక్కరికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆంధ్రా భద్రాద్రి క్షేత్రానికి డిసెంబర్ 12న చిన జీయర్ స్వామి రాక

**స్వాగతం పలికేందుకు సర్వం సిద్ధం చేస్తున్న ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు**

ప్రజా భూమి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు జాతీయ రహదారిని ఆనుకుని నరేంద్ర గిరి కొండ పై వివేకానంద స్వామి విగ్రహం ఎదురుగా నిర్మాణంలో ఉన్న ఆంధ్రా భద్రాద్రి క్షేత్రానికి డిసెంబర్ 12 వ తేదీన పరమహంస పరివ్రాజకులు, పద్మ భూషణ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ జీయర్ స్వామి రానున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులైన చాట్ల పుష్పారెడ్డి,పత్రి రమణ శుక్రవారం తెలిపారు. చిన్న జీయర్ స్వామి స్వీయ పర్యవేక్షణలో వేదమంత్రాలతో శ్రీరామ పాదుకా పూజ వేలాది మంది



భక్తులతో నిర్వహించడానికి సర్వం సిద్ధం చేస్తున్నామని,ఆసక్తి ఉన్న భక్తులు కమిటీ వారిని సంప్రదించి పేరు నమోదు చేయించుకోవాలని భక్తులకు తెలియజేస్తున్నామని అన్నారు.ఆయనకు హిందూ సాంప్రదాయం ప్రకారం వివిధ రకాలసాంస్కృతిక కార్యక్రమాలతో ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.ప్రముఖ వ్యాపారవేత్త చామంతుల శ్రీనివాసరావు ఇంటి వద్ద నుండి ఆంధ్రా భద్రాద్రి క్షేత్రం వరకు నడక మార్గంలోనే ఆయన చేరుకుంటారని,అందువల్ల రోడ్లకి ఇరువైపులా శుభ్రపరచి ఘన స్వాగతం పలకడానికి ప్రత్యేక ఏర్పాట్లుచేస్తున్నట్లు తెలిపారు.ఈ అభివృద్ధి పనుల పర్యవేక్షణలో నేతి శ్రీనివాసరావు,గంటా నాగబాబు కంబాల నారాయణరావు, తోలేటి రామకృష్ణ ఉన్నారు.

# విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి సాధనకు ప్రధానోపాధ్యాయులు ప్రణాళిక ప్రకారం కృషి చేయాలి..

**-చెడు వ్యసనాలు, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా రోజు నిషిత పరిశీలన చేయాలి..**

**-డిసెంబర్ 7న నిర్వహించే మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశాలు సక్రమంగా నిర్వహించాలి..**

**కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి**

ప్రజాభూమి, కాకినాడ

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అన్ని అంశాలలో సర్వతోముఖాభివృద్ధి సాధించే దిశగా ప్రధానో పాధ్యాయులు ప్రణాళిక ప్రకారం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కాకినాడ జేఎన్టీయూ అలుమ్ని ఆడిటోరియంలో నిర్వహించిన మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపా ధ్యాయుల సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. డీఈవో పి.రమేష్ తో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. విద్యార్థుల ఎన్రోల్మెంట్, చిన్న పిల్లలపై లైంగిక వేధింపులు నివారణకు చర్యలు, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణా మాలపై అవగాహన, మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్స్ నిర్వహిణ, ఉపాధ్యాయులు హాజరు, అటల్ టింకరింగ్ ల్యాబులు, అపార్ నమోదు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరు, పదో తరగతి పరీక్షలకు సన్నద్ధం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్..



మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానో పాధ్యాయులతో క్షుణ్ణంగా సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భావితర పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల ప్రత్యేక పాత్రని, విద్యార్థుల అన్ని అంశాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రణాళిక ప్రకారం కృషి చేయాలన్నారు. సమాజంలో విద్యార్థులు ఉత్తమ పౌరులుగా నిలిచేందుకు, తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దు కోనేందుకు అవసరమైన జీవన నైపుణ్యాలను పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు అలవర్చాలన్నారు. చిన్నపిల్లల లైంగిక వేధింపులకు గురికాకుండా ఉండేందుకు విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ ల్యాబ్ ల సక్రమ నిర్వహణకు ఆరు నెలల పాటు ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. విద్యార్థులకు శాశ్వత సంఖ్యను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంటు రిజిస్టర్ లో భాగంగా (అపార్) కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థుల విద్య వివరాలను భద్రపరు స్తారన్నారు. జిల్లాలో అపార నమోదు ప్రక్రియలో వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలన్నారు. అపార నమోదు ప్రక్రియలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను జిల్లా కలెక్టర్. .ప్రధానోపాధ్యా యులను ఈ సందర్భంగా అడిగి తెలుసు కున్నారు. రానున్న డిసెంబర్ 7న నిర్వహించే తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం జిల్లాలో విజయవంతం చేయాలన్నారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి స్థానిక ప్రజాప్రతినిధులు ఇతర సభ్యులను భాగస్వామ్యం చేసి ప్రశాంత వాతావరణంలో అన్ని పాఠశాలల్లో సమావేశాలు జరిగేలా చూడాలన్నారు. పదోతరగతి పరీక్షలకు మూడు నెలల మాత్రమే సమయం ఉందని పబ్లిక్ పరీక్షల దృష్ట్యా పదో తరగతి విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. వివిధ అంశాల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కింద నాణ్యమైన, శుచి శుభ్రతతో కూడిన రుచికరమైన భోజనం విద్యార్థులకు అందించేలా ప్రాధానోపాధ్యాలు సక్రమ పర్యవేక్షణలో చేయాలని సూచించారు. సమీక్ష సమావేశంలో ఉప విద్యాశాఖ అధికారులు, అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయుల, సమగ్ర శిక్ష, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఆలయానికి సత్తెమ్మతల్లి విగ్రహాన్ని బహుకరించిన ముదునూరి

**ఇరుముడి కార్యక్రమంలో ముదునూరి**

ప్రజాభూమి శంఖవరం :



జగ్గంపేట నియోజకవర్గం రామవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సత్తెమ్మ తల్లి ఆలయానికి ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత ముదునూరి మురళి కృష్ణంరాజు సత్తెమ్మతల్లి విగ్రహాన్ని బహుకరించారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే చల్లని తల్లి విగ్రహన్ని బహుకరించడం చాలా ఆనందంగా ఉందని మురళికృష్ణం రాజు అన్నారు. రామవరం గ్రామ ప్రజలచే పూజలు అందుకుంటున్న సత్తెమ్మ తల్లి నూతన ఆలయానికి విగ్రహన్ని అందించిన ముదునూరి మురళి కృష్ణంరాజును గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు అబినందించారు. ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో అయ్యప్ప మాలదారులు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేత మురళి కృష్ణంరాజు పాల్గొని శబరిమల బయలుదేరుతున్న స్వాములు కలుసుకుని అయ్యప్ప దయ, కృప మీ యందు ఉండి దర్శనం జరిగి లాభంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు, కోలా తాతబాబు, బోల్లు నాగేశ్వరరావు, శివ, పాల్గొన్నారు.

# అసెంబ్లీలో బేష్షైన వాణి వినిపించిన యనమల దివ్య

**నర్సింగ్ కాలేజ్ కోసం లేకేష్ కు లేఖ**

ప్రజా భూమి తుని



తుని నియోజకవర్గంలో ప్రధాన సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేస్తున్న ప్రభుత్వ విఫ్ తుని ఎమ్మెల్యే యనమల దివ్య ఆదిశగా చర్యలు తీసుకుంటున్నారు.ఇప్పటికేప్రధాన అంశాలను అసెంబ్లీ ద్వారా సర్కార్ దృష్టికి తీసుకొచ్చిన యపమల దివ్య వాటికి సత్వర చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఈనేపధ్యంలో మంత్రులకు ఆమె లేఖలు రాసారు ముఖ్యంగా నర్సింగ్ కాలేజ్ అనుమతులపై ప్రత్యేక ఫోకస్ పెట్టిన ప్రభుత్వ విఫ్ తునిలో తాను ప్రతిపాదించిన నర్సింగ్ కాలేజ్‌కుఅనుమతులు కోరుతూ ఆమె మానవ అభివృద్ధి వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కు లేఖ రాశారు.ఇంజనీరింగ్ విభాగం స్థలపరిశీలన చేసి సాంకేతిక అనుమతి ఇచ్చిందని పేర్కొన్న యనమల దివ్య సాధ్యమైనంత తొందరగా అన్ని అనుమతులు ఇచ్చి తరగుతులు ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే తొండంగి మండలంలోని ఉప్పుటేరు ఆక్రమణలపై అసెంబ్లీలో ప్రస్తావించిన దివ్య ఆ చెరువులో 80ఎకరాలు దురాక్రమణకు గురైందని, ఆక్రమణలను తొలగింపునకు చర్యలు తీసుకోవాలని రెవిన్యూ మంత్రికి ఆమె లేఖ రాశారు.

# చిన్నింపేట లోని జీడిపిక్కల ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలి

**.సిఐటియు జిల్లా అధ్యక్షుడు దుబాయ్ శేషు బాబ్జి డిమాండ్**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

నవంబర్ 16 వ తేదీన అర్ధాంతరంగా మూసివేసిన ఏలేశ్వరం మండలం చిన్నింపేట జీడి పిక్కల ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వ శేషుబాబ్జి డిమాండ్ చేశారు. ఈ మేరకు మూతపడ్డ ఫ్యాక్టరీ ఎదుట గత ఏడు రోజులుగా ధర్నాలు నిర్వహిస్తున్న కార్మికులను శేషు బాబ్జి కలిసి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతు 409 మంది కార్మికులు పనిచేస్తున్న జీడిపిక్కలు ఫ్యాక్టరీని యాజమాన్యం అర్ధాంత రంగా మూసివేయటంతొ కార్మికులు ఎలా బ్రతుకుతారని ప్రశ్నించారు. ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ప్రతి కార్మికునికి సంవత్సరానికి రెండు లక్షల రూపాయలు చొప్పున నష్టపరిహారం, పిఎఫ్, ఇతర అలవెన్సులు వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు సిఐటియు ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు, కార్మిక నాయకులు అనిశెట్టి వీరబాబు, వి రాజేష్, గంగరాజు, చక్రధర్, దుర్గాప్రసాద్, వి వీరబాబు, ఎస్ జయలక్ష్మి, వై శివవరలక్ష్మి, కె కృష్ణవేణి పెద్ద ఎత్తున కార్మికులు ఉన్నారు.

# సిటీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సేవలు అభినందనీయం-ముద్రగడ గిరిబాబు

**సాంబశివ హాస్పిటల్లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ముద్రగడ గిరిబాబు**

ప్రజా భూమి కిర్లంపూడి

సిటీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటుచేసి నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని వైసిపి నాయకులు ముద్రగడ గిరిబాబు పేర్కొన్నారు.ముందుగా కాకినాడ జిల్లా కిర్లంపూడిలో ప్రముఖ ఆర్ఎంపీ వైద్యులు డాక్టర్ వేగి సాంబశివకు సంబంధించిన సాంబశివ హాస్పిటల్లో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని హాస్పిటల్ అధినేత చిట్టుమూరి చినబాబుతో కలిసి వైసిపి నాయకులు ముద్రగడ గిరిబాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సిటీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సిఓఓ సిహెచ్



ప్రకాష్,గైనకాలజిస్ట్ హిమబిందులు మాట్లాడుతూ మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం,ముద్రగడ గిరిబాబు,మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు ప్రోత్సాహంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని,దానికి డాక్టర్ వేగి సాంబశివ సహకారం అందించారని తెలిపారు.ఈ శిబిరంలో బిపి,షుగర్,ఈసీజీ వంటి వైద్య పరీక్షలు ఉచితంగా చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశామని తెలిపారు.అలాగే అతి తక్కువ ఖర్చుతో మా హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని మీడియాకు తెలిపారు. నిరుపేదలకు ఈ శిబిరం ద్వారా ఉచిత వైద్య సేవలు అందించిన సిటీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృందాన్ని,సిబ్బందిని డాక్టర్ వేగిసాంబశివ అభినందించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు సిహెచ్. రాఘవేంద్ర,కె.మహేష్, పిఆర్ఓ విజయ్ కుమార్,నాయకులు మల్ల నాగబాబు,శరకణం సంతోష్ కుమార్,యల్లపు నానాజీ,పీలా సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు

## ద్రాక్షారామం భీమేశ్వరస్వామి సన్నిధిలో ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ హర్షవర్ధన్!




ప్రజాభూమి, రామచంద్రపురం.

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్, ఐఏఎస్ అధికారి, ప్రభుత్వ కార్యదర్శి,కె. హర్షవర్ధన్ ద్రాక్షారామం మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామిని దర్శించుకున్నారు. రామచంద్రపురం మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం ద్రాక్షారామ శ్రీమాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామిని శుక్రవారం హర్షవర్ధన్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆర్టీవో దేవరకొండ అఖిల ఆయనకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా భీమేశ్వర స్వామి ఆలయ పండితులు హర్షవర్ధన్ చే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈసందర్భంగా ఆయనకు ఆలయ విశిష్టతను వివరించారు.

## నేటి నుండి (23,24) ఇషా వాలీ బాల్ త్రో బాల్ పోటీలు



ప్రజా భూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నేటి నుండి రెండు రోజులు(23,24 తేదీల్లో) 16 వ ఇషా గ్రామోత్సవం భారతదేశ క్రీడా స్ఫూర్తి సమర్పించు రూరల్ ప్రీమియం లీగ్ 2024 సౌత్ ఇండియా లెవెల్ మ్యాచ్ లు నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని వీసీ ఆచార్య వై. శ్రీనివాసరావు కు ఇషా వాలీబాల్ వాలంటీర్లు అందజేసి ఆహ్వానించారు. రెండు రోజుల పాటు యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగే వాలీబాల్, త్రో బాల్ పోటీలకు జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాల నుండి క్రీడాకారులు హాజరుకానున్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన పురుషులకు మొదటి బహుమతి క్లస్టర్ లెవెల్ లో 9000, 2వ బహుమతి 6000, మూడవ బహుమతి 3000, నాలుగో బహుమతి 2000 అందిస్తారు. అలాగే త్రో బాల్ మహిళలకు క్లస్టర్ లెవెల్ మ్యాచెస్ లో మొదటి బహుమతి 5000, రెండో బహుమతి 3000, మూడో బహుమతి 2000, నాలుగో బహుమతి 1500 అందిస్తారు. ఫైనల్ మ్యాచెస్ కోయంబత్తూర్ లోని ఈషా ఆశ్రమం లోని ఆదియోగి ముందు జరుగుతాయని ఇషా ఫౌండేషన్ రాజమండ్రి వాలంటీర్లు తెలియజేసారు.

## జియో ఇండియా 2024 కాన్ఫరెన్స్ కు నన్నయ వీసీ, విద్యార్థులు




ప్రజా భూమి
ప్రతినిధి
రాజమహేంద్రవరం

ఉత్తర ప్రదేశ్ గ్రేటర్ నోయిడా లో జరిగిన జియో ఇండియా 2024 ఆరోవ సౌత్ ఆసియన్ జియోసైన్సెస్ కాన్ఫరెన్స్ అండ్ ఎగ్జిబిషన్ కు ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ, జియోసైన్సెస్ ఆచార్యులు వై.శ్రీనివాసరావు, ఫైనల్ ఇయర్ విద్యార్థులు కె. శతన, ఎన్. తేజస్వినిసాయి హాజరయ్యారు. "ఎనర్జీ డైనమిక్స్ యొక్క కొత్త కోణాలను అన్వేషించడం" అనే అంశంపై ఈ నెల 15 నుండి 17వ తేదీ వరకు మూడు రోజుల సదస్సు ను నిర్వహించారు. యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ సదస్సుకు హాజరై వీసీ వివరాలు తెలియజేస్తూ మూడు రోజుల సదస్సు లో 24 యూనివర్సిటీల నుండి ప్రొఫెసర్లు, విద్యార్థులు హాజరయ్యారని, దీనిలో భాగంగా దక్షిణ ఛాప్టర్ నుండి ఆదికవి నన్నయ యూనివర్సిటీ తరఫున హాజరయ్యామని చెప్పారు. రెండవ రోజు సదస్సు లో ఎనర్జీ డైనమిక్స్ నూతన అన్వేషనలపై క్విజ్, జామ్ (జస్ట్ ఎ మినిట్) ప్రోగ్రామ్స్ జరిగాయని, దీనిలో నన్నయ విద్యార్థులు కె. శతన, ఎన్. తేజస్వినిసాయి చక్కని ప్రతిభ కనపరిచారని విద్యార్థులను అభినందించారు. ఇటువంటి సదస్సులకు హాజరు కావడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని, నూతన విషయాలపై అవగాహన కలుగుతుందని అన్నారు.

## కిర్లంపూడి సాయిబాబా ఆలయంలో అన్నదాన కార్యక్రమం



ప్రజా భూమి
జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం కిర్లంపూడి గ్రామంలో కార్తీక మాసం సందర్భంగా సాయిబాబా వారి గుడి లో ఏర్పాటు చేసిన అన్నదాన సంతర్పణ కార్యక్రమం లో పాల్గొన్న జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమం లో ఎల్లపు దొరబాబు, గంధం ప్రభాకర్,రేవూరి శ్రీను, నల్లయ్య, కొలమూరి బుజ్జి ఇతరులు పాల్గొన్నారు.

## గొల్లపాలెంలో వృద్ధుడిపై వ్యక్తి దాడి !



ప్రజాభూమి, రామచంద్రపురం.

కాజులూరు మండలం గొల్లపాలెంలో శుక్రవారం మడికి అప్పారావు అనే వృద్ధుడిపై పలివెల వెంకటేష్ అనే వ్యక్తి దాడిచేసి తీవ్రంగా గాయపరచాడు. ఈ సంఘటనకు సంభందించి స్థానికులు, గొల్లపాలెం పోలీసులు తెలిపిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గొల్లపాలెం శివారు గుండారం కాలనీకి చెందిన మడికి అప్పారావు మార్కెట్ సెంటరులోని ఒక ఫలావు సెంటరులో పనిచేస్తున్నాడు. గురువారం అదే గ్రామానికి పలివెల వెంకటేష్ ఫలావు సెంటరు వద్దకు మద్యం సేవించి వచ్చి అప్పారావుతో గొడవ పడ్డాడు. ఈ సంఘటనలో పలివెల వెంకటేష్ ఫలావు సెంటరులో ఉన్న కూరకాయలు తరిగే చాకుతో మడికి అప్పారావు మెడపై దాడిచేసాడు. అయితే దాడి గమనించి అప్పారావు చెయ్యి అడ్డుగా పెట్టి కొంచెం వెనుకకు జరగటంతో అతని చేతిపైన, గెడ్డంపైనా చాకుతో నాటు పడింది. స్థానికులు గమనించి గాయాలపాలైన అతనిని చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గొల్లపాలెం ఎస్సై ఎం .మోహన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సమీపములోని తమకు నచ్చిన బిల్లులకు ధాన్యం తరలించి విక్రయించుకునే పెసులుబాటు

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి

ప్రజాభూమి ప్రతినిధి అమలాపురం

ధాన్యం కొనుగోలులో రైతు లకు ప్రతిబం ధకంగా మారిన రైస్ మిల్లుల రాండమైజేషన్ విధానాన్ని రద్దు చేయడంతో రైతులు సమీపంలోని తమకు నచ్చిన మిల్లులకు ధాన్యం తరలించి విక్రయించుకునే వెసులుబాటు ఏర్పడిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి తెలిపారు. శుక్ర వారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా లోని రైస్ మిల్లర్స్ అసోసి యేషన్ ప్రతిని ధులు తో సమావేశం నిర్వహించి ధాన్యం సేకరణ ప్రక్రియకు సంబం ధించిన సమస్యలు తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకా లను ఆదేశాలను మిల్ల ర్లకు వివరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ మిల్లుకు వెళ్లిన ధాన్యం వాహనం ట్రక్ సీట్ జనరేట్ అయిన ఆరు గంటలలోపు మిల్లుకు చేరాలని ఆదేశిం చారు.. కోనసీమ రైతాంగం ఆరుగాలం శ్రమించి పండిం చిన ధాన్యాన్ని దళారులు, మధ్యవర్తులకు అమ్ముకొని మోసపో కుండా ప్రభుత్వం నిర్దేశిం చిన కనీస మద్దతు ధరలకు విక్రయించు కోవాలన్నారు రైతులకు మిల్లర్లకు మధ్య వర్తులు ప్రమేయం ఉండరాదన్నారు. రైతు పండించిన ధాన్యం యొక్క తేమశాతం ఇతర నాణ్యత ప్రమాణాలు ఎఫ్ ఏ క్యూ ప్రమాణాలు విశ్లేషించ డం జరుగుతుందన్నారు. రైస్ మిల్లర్లు తమ మిల్లుల వద్ద వాహనాలు నిరీక్షణకు తావు లేకుండా రెండు షిఫ్టులలో హమాలీలను నియమించు కోవాలని ట్రక్ సీట్ జనరేట్




అయిన పిదప ఆరు గంటల లోపు మిల్లుకు చేరి అన్లోడ్ అయిన తరువాత ఎకనా లజిమెంట్ ఇవ్వాలని సూచిం చారు. ప్రతి మిల్లును రైతు సేవా కేంద్రాలను తరచుగా సందర్శించడం జరుగు తుందని ఆమె స్పష్టం చేశారు ట్రక్కు మిల్లు చేరిన దగ్గర్నుంచి దిగుమతి చేయడానికి హమాలీలు సిద్ధంగా ఉండాలని ట్రక్కు దిగుబడీ తర్వాత, కొనుగోలు పోర్టల్లో డీఎస్కే ద్వారా ప్రతి ట్రక్కు నోటిఫికేషన్ వెంటనే చేయాల న్నారు రైతాంగానికి మిల్లర్లు ధాన్యం కొనుగోలులో పూర్తిగా సహాయ సహ కారాలు అందిం చాలని ఆమె కోరారు. జిల్లాలో 2, లక్షల 37 వేల మెట్రిక్ టన్నులు ధాన్య%శీ% కొనుగో లుకు లక్ష్యంగా నిర్దేశించా మన్నారు. నాన్ ట్రేడింగ్ రైస్ మిల్లులకు ధాన్యం సేకరణలో ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. పారదర్శకత కోసమే రాండమైజేషన్ విధా నాన్ని ప్రభుత్వం రద్దు చేసిందన్నారు ప్రభుత్వ%శీ% నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను అనుస రించి రైతు సేవ కేంద్రాల వద్ద గల ధాన్యం కొను గోలు సిబ్బంది నాణ్యతా ప్రమాణ పరీక్షలను అన గా వ్యర్థ పదార్థాలు, రంగు మారిన, తేమ పరీక్ష నిర్వహించి నాణ్య తా ప్రమాణాలకు లోబడి ఉన్న దాన్యాన్ని కొనుగో లు చేస్తారన్నారు. ప్రభు త్వ సూచనల మేరకు ధాన్యాన్ని ఎగుమతి చేసిన దగ్గర నుండి రైస్ మిల్లు వద్ద దిగుమతి అయ్యేవరకు జిపిఎస్ పరికరం ద్వారా ట్రాక్ చేయబడుతుందని కనుక వాహన యజమానులు తమ వాహనాలకు జిపిఎస్ పరికరాన్ని తప్పనిసరిగా అమర్చి మాత్రమే ధాన్య%శీ% రవాణా చేయాలన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు వారి ఆధార్ అనుసంధా నిత బ్యాంకు ఖాతాలలో డబ్బులు నేరుగా జమ చేయబ డునన్నారు రైతు సేవా కేంద్రం ద్వారా కాకుండా ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లో అమ్మదలచిన రైతులు సదరు వివరములను రైతు సేవ కేంద్రంలో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు ధాన్యం కొనుగోలులో ఏ దశ లోనైనా రైతు నష్టపో కుండా పూర్తి పారదర్శకత తో రైతుకు పూర్తి మద్దతు ధర వచ్చే విధంగా చర్య లు తీసుకోవడం జరిగిం దన్నారు ధాన్యం విక్రయ %శీ%లో రైతులకు, మిల్లర్లకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ఫిర్యాదు చే యుటకు జిల్లా కేంద్ర కార్యాలయ కమాండ్ కంట్రోల్ రూమ్లు టోల్ ఫ్రీ నెంబర్ 1967ను లేదా 94416 92275, 83094 32487 లలో సంప్ర దించ వచ్చునని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ బాల సరస్వతి, జిల్లా పౌరస రఫరాల అధికారి ఉదయ భాస్క ర్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు దేశం శెట్టి లక్ష్మీనారాయణ, మరొక రైస్ మిల్లర్స్ అసోసి యేషన్ అధ్య క్షులు చౌదరి, ప్రతినిధులు నారాయణరెడ్డి మిల్లర్లు పాల్గొన్నారు.

## రామచంద్రపురం సిఐపై చిన్నతాళ్ళపాలం సర్పంచ్ పిర్యాదు!

ప్రజాభూమి, రామచంద్రపురం.



రామచంద్రపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కడియాల అశోక్ కుమార్ పై రామచంద్రపురం మండలం చిన్న తాళ్ళపొలం గ్రామ పంచాయతీ సర్పంచ్ కట్టా గోవిందు టిచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ , ప్రభుత్వ కార్యదర్శి హర్షవర్ధన్ కు పిర్యాదు చేశారు.ఈమేరకు శుక్రవారం ఆయన ద్రాక్షారామం భీమేశ్వరస్వామి దర్శనానికి వచ్చిన సందర్భంగా గోవిందు గురువారం రామచంద్రపురంలో జరిగిన శెట్టిబలిజ వనభోజన కార్యక్రమంలో సి.ఐ కె. అశోక్ కుమార్ ఎమ్మెల్సీ ఎన్నికలకోడ్ అమలులో ఉండగా యూనిఫామ్ వేసుకుని కుల సామాజిక వర్గాన్ని ఉద్దేశించి మాట్లాడం, అదేవిధంగా స్టేజీమీద ఎన్డీఏ కూటమి నాయకులు సమక్షంలో ప్రసంగించడం, నియోజకవర్గంలో ఒకపార్టీకి వతాస్తుపలుకుతూ పనిచేస్తున్నారని తదితర విషయాలు వినతి పత్రం ద్వారా అందజేశారు.అలాగే ఆయన రామచంద్రపురంలో విధుల్లోకి చేరిన నాటినుండి ఇటివల పేదల ఇసుక దొంగతనంలోప్రమేయం ఉన్న వ్యక్తితోఅనుకూలంగా ఉంటూ శెట్టిబలిజ సంఘం మీద తన కుటుంబం మీద తన అధికారాన్ని ఉపయోగించి మాపై అదికార దుర్వినియోగానికి పాల్పడినట్లు పిర్యాదు లో పేర్కొన్నారు.అంతేకాకుండా గురువారం ఒక దిన పత్రికలో సిఐ అశోక్ కుమార్ కుల సామాజికవర్గంపై మాట్లాడిన విషయాన్ని ప్రచురించిన కటింగ్ ను సైతం వినతి పత్రం తోపాటు అందజేశారు.ఈవిషయంలో ప్రజల మనోభావాలు దృష్టిలో పెట్టుకుని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా సిఐ తగిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ ఈసంధర్బంగా సర్పంచ్ గోవిందు కోరారు .

## జేఎన్టీయూకేలో ఫార్మా సైన్స్ ఆధ్వర్యంలో కార్యశాల.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




జెఎన్టియుకె ప్రాంగణంలో శుక్రవారం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఐఎస్టి)లోని స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ %ుర% టెక్నాలజీస్ మరియు విజయవాడలోని లైలా న్యూట్రాస్యూటికల్స్ కంపెనీల సంయుక్త ఆధ్వర్యంలో సెనేట్ హాలు నందు "ఇన్నోవేషన్స్ ఇన్ డ్రగ్ డిస్కవరీ" అను అంశంపై ఫార్మశీ ప్రొఫెషనల్స్ మరియు విద్యార్థులకు వర్క్షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్. మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా అతిథులుగా ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాథ్, లైలా న్యూట్రాస్యూటికల్స్ ఆర్ %ుర%డి జిఎం డా.ఏ. వి. కృష్ణరాజు, ఫార్ములేషన్ డివిజన్ జనరల్ మేనేజర్ డా.జి. కిశోర్ బాబులు విచ్చేశారు. స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ %ుర% టెక్నాలజీస్ స్పెషల్ ఆఫీసర్ డా.కె.పద్మప్రియ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఫార్మశీ కోర్సుల విభాగాధిపతి డా.బి. భవానీ కన్వీనర్గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్ జి. మురళీకృష్ణ మాట్లాడుతూ ఫార్మశీ విద్యార్థులకు 63వ జాతీయ ఫార్మశీ వారోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వినూత్న ఆలోచనలతో సమాజానికి శ్రేయస్కరమైన ఔషదాలను రూపొందించేందుకు కృషి చేయాలన్నారు. జ్ఞానం అనేది భవిష్యత్తు కరెన్సీ వంటిదని, భారతదేశం భవిష్యత్తు విద్యా కేంద్రంగా అవతరించనుందని, అందుకే ప్రపంచం అంతటా భారతదేశ విద్యార్థుల వైపు చూస్తోందన్నారు. ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఫార్మా రంగంలో తమ ఆలోచనలను పరిశోధనలుగా మలచి ఉత్తమ ఔషధాల రూపకల్పనకై కృష చేయాలన్నారు. ప్రపంచం అంతటా ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలో ఫార్మసిస్ట యొక్క పాత్ర కీలకమని, ప్రజలు తమకు కావాల్సిన ఔషధాలలో ఉత్తమమైన వాటిని పొందేందుకు వీరు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఫార్మాసిస్టుకు ఏ రంగంలో లేని డిమాండ్ ఉందని, అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు.

లైలా న్యూట్రాస్యూటికల్స్ ఆర్ %ుర%డి జిఎం డా.ఏ.వి. కృష్ణరాజు మాట్లాడుతూ డ్రగ్ డిస్కవరీ అనేది కొత్త ఔషధాల అభివృద్ధితో కూడిన సంక్లిష్టమైన ప్రక్రియ అన్నారు. వ్యాధుల యొక్క జీవ విధానాలను అర్థం చేసుకోవడంతో పాటు ఔషధ లక్ష్యాలను ఎంపిక చేసుకోవడం జరుగుతుందన్నారు. భవిష్యత్తుపై చక్కటి ప్రణాళికతో ముందుకు సాగేందుకు ఫార్మశీ రంగంలోని అన్ని సాంకేతిక అంశాలపై పట్టు సాధించాలన్నారు. మనం నైతిక విలువలతో పనిచేసినపుడు జీవితంలో విజయం సాధిస్తామన్నారు. డా.జి.కిశోర్ బాబు మాట్లాడుతూ విద్యార్థులుగా మీకోసం మీరు నిలబడేందుకు ప్రయత్నించినపుడు సరైన నిర్ణయాలు తీసుకున్నపుడు కెరీర్ లో విజయవంతం అవుతామన్నారు. ఫార్మశీ అనేది ఒక గొప్ప వృత్తి అని, వృత్తిపరంగా మొదటిరోజులలో కష్టపడితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునన్నారు.

అనంతరం స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ %ుర% టెక్నాలజీస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అతిథులు చేతుల మీదుగా మెమెంటోలను బహూకరించారు.ఈ కార్యక్రమంలో ఐఐఐపి%ుర%టి డైరెక్టర్ ప్రొ.బి.టి. కృష్ణ, రీసోర్స్పర్సన్లు కె. కృష్ణచైతన్య, డా.కె.శ్రీనాథ్, వి.గాయత్రి, ఫార్మశీ విభాగం అధ్యాపకులు, సిబ్బంది, జెఎన్టిటియుకె మరియు అనుబంధ కళాశాలల ఫార్మశీ మరియు ఎం. ఫార్మశీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదపు అంచున జగ్గంపేట గవర్నమెంట్ హాస్పిటల్ మలుపు



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట గుర్రప్పాలెం రోడ్డులో వున్న గవర్నమెంట్ హాస్పిటల్ కు చుట్టుపక్కల గ్రామాల నుండి నిత్యం ప్రజలు వస్తూ ఉంటారు గవర్న మెంట్ హాస్పిటల్ నుండి బయటకు గుర్రప్పాలెం వెళ్ళు టర్నింగ్లోఉన్న చెట్టు కొమ్మలు పాదులు తో రోడ్ మార్గాన్ని ముసి వేయడం తో ఎదురుగా వస్తున్న వాహనాలు కనబడక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు దీనిపై జగ్గంపేట సర్పంచ స్పందించి....శు క్రవారం సర్పంచ్ తనయుడు బచ్చల సుదీర్ దగ్గర ఉండి ఇద్దరు మను షులతో ఉదయం నుండి రోడ్ కి అడ్డుగా ఉన్న చెట్లను, తుప్పలను కొట్టించి హాస్పిటల్ కి వచ్చే ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా హాస్పిటల్ మలుపులో ప్రమాదం జరగకుండాచర్యలు తీసుకున్నందుకు పలువురు అనందం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులు నైపుణ్యం నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

విద్యార్థులు నైపుణ్యం, నాయకత్వం లక్షణాలు పెంపొందించుకోవాలని ఎంఎస్ ఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి ఉషారాణి అన్నారు.జగన్నాథపురంలో గల ఎమ్ ఎస్ ఎన్ కళాశాలలో నైపుణ్యం నాయకత్వ లక్షణాలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశాభివృద్ధికి యువత పాటుపడాలని కోరారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జెఎన్టియుకె ఇంజనీరింగ్ క ప్రొఫెసర్ ఆలపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ నైపుణ్యం, నాయకత్వం ఈరెండు లక్షణాలు వ్యక్తిత్వ వికాసానికి వారి ఔనత్యానికి దోహద పడతాయని,అలాగే రాజ్యాంగం పట్ల ప్రతి విద్యార్థి అవగాహన పెంచుకోవాలని దాని ద్వారా దేశాభివృద్ధికి తోడ్పడాలని ఆయన పేర్కొన్నారు.మరో విశిష్ట అతిథిగా విచ్చేసిన శ్రీ మాణిక్ రెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ ,అక్కూ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అడ్వైజర్ బోర్డు మెంబర్ డాక్టర్ మానికి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తప్పనిసరిగా సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలని, సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా శ్రీ మానికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలను సామాజిక సేవాకార్యక్రమాలు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## చంద్రగిరిలో గోడ కూలీఒకరు మృతి- 6 మందికి గాయాలు..!



ప్రజా భూమి,చంద్రగిరి:

చంద్రగిరి పి.ఎన్. రోడ్డులోచంద్రగిరి గ్రామ నివాసి సుధా మెడికల్స్ యజమాని తనసొంత స్థలములో రెసిడెన్షియల్ కాంప్లెక్స్ నిర్మాణంపనులు చేపట్టారు.ఈ పనుల నిర్మాణం కోసం చంద్రగిరి మండలం పరిధిలోని ముంగిలిపట్టు లో నివాసమున్న కాంట్రాక్టర్ దిలీప్ కుమార్ నాయుడు నిర్మాణం పనులు చేపట్టారు.ఈ నిర్మాణంలో భాగంగా జెసిబి తోపనులు చేపట్టడంతో పడమర వైపు ఇంటినినిర్మించుకొని ఉన్నవెంకటేష్ వారి కడగాలు దెబ్బ తినడంతో వాటి నిర్మాణంలోభాగంగా గురువారం 10 అడుగుల ఎత్తు40 అడుగులు పొడవుతోసిమెంట్ రాళ్లతో గోడ నిర్మించారు. శు క్రవారం ఉదయం ఒరిస్సా కు చెందిన లేబర్ కూలీలుచెమ్మగా ఉన్న గోడలపైనిలబడుకొనిఇసుక భర్తీ చేస్తుండడంతో ఆ బరువుకు మొత్తం గోడమొత్తం కూలిపోవడంతో 7 మందికి గాయాలయ్యాయి. వీరిని 108అంబులెన్స్ లో ఆసుపత్రికితరలించారు. గాయపడిన వారిలో ఒక కార్మికుడుతిరుపతి రూయాఆస్పత్రిలో కళాకర్ రానా (36 సం)చికిత్స పొందుతూమృతి చెందాడు.చంద్రగిరిపోలీసులు కేసు నమోదు చేసిదర్యాప్తుచేస్తున్నారు.

## పైప్ లైన్ లీక్ పట్టించుకోని మునిసిపల్ అధికారులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని 2 వా వార్డు ఎస్టేట్ ఏకలవ్య కాలనీలో మూడు నెలలుగా వాటర్ పైపులైన్లు డ్యామేజీ కావడంతో నీరు రోడ్లమీద ప్రవళిస్తుంది ఇక్కడ వాటర్ వదిలే మున్సిపాలిటీ వాటర్స పై. ఉద్యోగి నగేష్ కు స్థానిక మహిళలు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకునే పరిస్థితి లేదు అంతేకాకుండా మున్సిపాలిటీఅధికారులకు. కూడా తెలియ జేయడం జరిగింది.కాలనీకి వెళ్లే దారిలో నీటి కుంటల వలే దర్శనమిస్తున్నాయి ఇకనైనా ఉన్నతాధి కారులుకలగజేసుకొని సమస్యను పరిష్కరించని పక్షంలో ఆందోళనకు దిగుతామని స్థానిక ప్రజలు డిమాండ్

## ప్రగతిశీల ప్రభుత్వాల ఏర్పాటులో యువత పాత్ర కీలకం

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం ప్రపంచంతో పోటీపడి మనదేశం అభివృద్ధి మార్గంలో పయనించాలంటే అందుకు సామర్థ్యం గల ప్రభుత్వాలను ఎన్నుకోడవం అవసరం అని ఈవిషయంలో విద్యావంతులైన యువత పాత్ర కీలకం అని మార్కాపురం తహశీల్దార్ కె. చిరంజీవి అన్నారు. స్థానిక శ్రీసాధన డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఉదయం జరిగిన నూతన ఓటరు నమోదు అవగాహనా కార్యక్రమంలో తహశీల్దార్ పాల్గొని కీలక ప్రసంగం చేశారు. ఉన్నత వ్యక్తిత్వం గల నాయకులను దేశాభివృద్ధి పట్ల చిత్తశుద్ధి గల నేతలను ఎంపిక చేసుకోవడంలో విద్యావంతులుగా ఆలోచనా శక్తిని వినియోగించాలని నైరాశ్య భావాన్ని విడిచి పెట్టి యువకులు ఎన్నికల ప్రక్రియలో తమ బాధ్యత నిర్వహించాలని తహశీల్దార్ కె.చిరంజీవి పిలుపునిచ్చారు. ఉప తహశీల్దార్ యమ్. ప్రభావతి మాట్లాడుతూ 2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరములు నిండే వారందరికీ ఎన్నికల సంఘం ఓటరు గుర్తింపు కార్డు మంజూరు చేస్తుందని ఫామ్ 6 ద్వారా అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ అధ్యక్షతన జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో తహశీల్దార్ కె.చిరంజీవి స్ఫూర్తివంత ప్రసంగానికి విద్యార్థులు మంత్ర ముగ్ధులైనారు. ఒక నిరుపేద కుటుంబం నుండి పట్టుదలతో తహశీల్దార్ స్థాయికి నడచిన తన జీవన ప్రయాణాన్ని చిరంజీవి విద్యార్థులకు తెలపడం వారిలో స్ఫూర్తి నింపింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. మధుసూదన్ తో పాటు, వైస్ ప్రిన్సిపల్ పి. శ్రీధర్ కుమార్, ప్లేస్మెంట్ సెల్ కోఆర్డినేటర్ కె. పవన్కుమార్, రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ యమ్.శేషుకుమార్, కళాశాల అకడమిక్ ఇన్చార్జ్ డాక్టర్ పి.ఆర్.కె.ప్రసాద్, బి.సి.డి.ఇ. కోఆర్డినేటర్ యమ్.వి.రాఘవేంద్ర ఇతర అధ్యాపక బృందం తోపాటు ఎన్నికల విభాగం సిబ్బంది మరియు రెవిన్యూ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కార్తీక మాసం కోటి దీపోత్సవం

**- కార్యక్రమం పై అవగాహన**

**- విశ్వహిందూ పరిషత్. జిల్లా ధ్యక్షుడు ఇమ్మడిశెట్టి వీర రావు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహణ**

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణం నందు టీ.టీ.డి. కళ్యాణ మండపం నందు 28 వ తేది సాయంత్రం 6 గంటలకు కోటి దీపోత్సవం కార్యక్రమము నిర్వహించుటబికు ఈ రోజు శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం నెహ్రూ బజార్ మార్కాపురం కళ్యాణ మంటపం నందు జరిగిన సమావేశం లో నిర్ణయించడం జరిగింది. కోటి దీపోత్సవం లో శివ భక్తులు తాళ్ళయ పాలెం పీఠాధిపతులు శివ స్వామి ,యక్కలి రాఘవులు అంతర్జాతీయ విశ్వ హిందూ పరిషత్ సహా కార్యదర్శులు ,ముఖ్య అతిథులు గా హాజరు అవుతారని తెలిపినారు, స్వామీజీ వారు కార్తీక దీపోత్సవం విశిష్టత గురించి ఉపన్యసించే దరు, ఆ రోజు శివ పార్వతులు కు విశిష్ట పూజ కార్యక్రమములు,భజన ,దీపోత్సవం, నక్షత్ర హారతి , కర్పూర హారతులు వేద పండితులు చే నిర్వహించి ఆ తరువాత తీర్థ ప్రసాదాలు వినియోయం ఉంటుందని విశ్వ హిందూ పరిషత్ గౌరవ అధ్యక్షులు గోపాలుని హరి హర రావు తెలిపినారు కోటి దీపోత్సవం కార్యక్రమము విశ్వ హిందు పరిషత్, సనాతన హిందూ ధర్మం పరిషత్ సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు విశ్వ హిందు పరిషత్ అధ్యచులు ఇమ్మడిశెట్టి వీర రావు తెలిపినారు, మార్కాపురం పట్టణం లోని ప్రజలందరూ పాల్గొనాలని కోరారు.సమావేశం కు సనాతన హిందూ ధర్మం పరిషత్ కార్యదర్శి గుంటక సుబ్బ రెడ్డి ,కోశాధికారి దేవిసెట్టి శేఖర్ కమిటీ సభ్యులు వూటు కూరి రామకృష్ణ,చిన్న వేంకట రెడ్డి, వేంకట రెడ్డి, గోళ్ళ అపర్ణ, గుంటక వనజాక్షి,రత్నాకర్,పెరం సత్యం,ఇస్కాన్ కన్వీనర్ దశరథ రామి రెడ్డి, వేంకటేశ్వర స్వామి దేవాలయం కార్యదర్శి ర్. కె.నరసింహులు, తదితరులు పాల్గొని ప్రసంగించారు

## అరుణ్ యోగిరాజ్ కు నరసింహ స్వామి విగ్రహ తయారీ బాధ్యతలు

### -ఒప్పందం కుదుర్చుకున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ నడిబొడ్డులో ఉన్న గాంధీ సర్కిల్లో నూతనంగా నిర్మించనున్న లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో మూలవిరాట్ తయారీ బాధ్యతలను మైసూర్ కు చెందిన ప్రఖ్యాత శిల్పి అరుణ్ యోగిరాజ్ కు అప్పగించారు. అరుణ్ యోగి రాజ్ అయోధ్య రామాలయంలో బాలరాముడి విగ్రహాన్ని తయారుచేసిన శిల్పి కావడంతో శుక్రవారం స్థానిక ఆలయ కమిటీ ప్రతినిధులు మైసూర్ కి వెళ్లి ఆయనతో ఒప్పందం కుదుర్చుకున్నారు. అయోధ్య రామాలయంలో ప్రతిష్టించిన బాలరాముడి విగ్రహం సర్వాంగ సుందరంగా ఉండడంతో అదే తరహాలో లక్ష్మీనరసింహస్వామి మూలవిరాట్ విగ్రహాన్ని తయారు చేయాలని శిల్పిని కోరారు. అందుకు శిల్పి అరుణ్ యోగిరాజ్ సమ్మతం తెలిపినట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు జేఈ. వెంకటస్వామి, రఘునాథ్, సుధాకర్, నెట్టప్ప, సూర్యనారాయణ, నవీన్, నారాయణ, మైసూర్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.



# కస్తూరిబా కాలనీలో అడుగడుగునా అక్రమం

**- రెవెన్యూ అధికారుల అండతో ప్రభుత్వ స్థలాలు కబ్జా**
**- సమాచార హక్కు చట్టంతో వెలుగులోకి వచ్చిన అక్రమాలు**
**- గత ప్రభుత్వ హయాంలో కబ్జా అయిన కోట్ల రూపాయల స్థలాలు**
**- అధికారంలోకొస్తే అక్రమాలు బయటకు తీస్తామన్న మంత్రి సత్య కుమార్, పరిటాల శ్రీరామ్.**
**- ఇరువురు పట్టించుకోకపోవడంపై ముదిగుబ్బ ప్రజల అసంతృప్తి**



ముదిగుబ్బలోని కస్తూర్బా కాలనీ

ప్రజాభూమి, ముదిగుబ్బ

ముదిగుబ్బ మండల కేంద్రంలో ఇల్లులేని నిరుపేదల కోసం ప్రభుత్వం 2010లో 22ఎకరాలు భూమిసేకరించి 2012లో వెంచర్ వేసి అప్పటి నుండి 2019 వరకు పేదలకు పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. అయితే సేకరించిన నివేశస్థలాలను గత ప్రభుత్వ హయాంలో అధికారం అండతో పలువురు అక్రమార్కులు రూ.కోట్లు విలువచేసే ఆభూములను ఆక్రమించి సొమ్ము చేసుకున్నారు. ముదిగుబ్బ మండల కేంద్రంలో ప్రస్తుతం నిర్మించిన బైపాస్ రోడ్డు సమీపంలో జాతీయ రహదారి పక్కనే పేదల కోసమని ప్రభుత్వం గుంజేపల్లి రెవెన్యూ పొలంలోని సర్వే నంబరు 826, 1190-1, 1190-3 లో 22ఎకరాల భూమిని సేకరించింది. ఇందులో నిరుపేదలకు, పాత్రికేయులకు, హోంగార్డులకు ఇలా దరిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాలకు 2012 నుండి 2019 వరకు అప్పటి ప్రభుత్వాలు అర్హులైన లబ్ధిదారులకు మాన్యువల్ పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. వీటితోపాటు స్టేడియం నిర్మాణం కోసం 5ఎకరాలు, భవిష్యత్తు అవసరాల కోసం(ఫ్యూచర్ నీడ్స్) మరికొంత స్థలాన్ని అదేవెంచర్ లో నాలుగు చోట్ల కేటాయించారు. ఈ22 ఎకరాలలో కస్తూరిబాయ్ గాంధీ విద్యాలయంకు కొంత భూమి కేటాయించి విద్యాలయం నిర్మించగా పట్టణంలో ఈవెంచర్ కస్తూర్బాకాలనీగా గుర్తింపు పొందింది. ఇక్కడ కేటాయించిన స్థలంలో స్టేడియం నిర్మించేందుకు ఫిబ్రవరి 2014లో రూ.2.10కోట్ల నిధులతో అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి, ఫిబ్రవరి 2019లో గోనుగుంట్ల సూర్యనారాయణలు ఎమ్మెల్యే హోదాలో శిలాఫలకాలైతే వేశారు కానీ అక్కడ స్టేడియం నిర్మాణం మాత్రం నేటికీ నోచుకోలేదు.

**అధికారం అండతో రెచ్చిపోయిన అక్రమార్కులు : -**

2019లో వైయస్సార్సీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలువురు భూకబ్జాదారుల కన్ను ఈకాలనీపై పడింది. ఇంటి పట్టాలు ఉండి హౌసింగ్ మంజూరు కోసం ఎదురుచూస్తూ ఇళ్ళను నిర్మించుకోలేని వారి స్థలాలను కబ్జాచేయడం తోపాటు, భవిష్యత్తు అవసరాల కోసం(ఫ్యూచర్ నీడ్స్) కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని, స్టేడియం స్థలాన్ని కూడా కబ్జాచేసి అక్కడ పునాదులను, ఇళ్ళను నిర్మించారు. ఈఅక్రమాలకు అప్పటి రెవెన్యూ అధికారులు సైతం అండగా




కేతిరెడ్డి గోనుగుంట్ల వేసిన శిలాఫలకాలు

నిలవడంతో కోట్ల రూపాయల విలువైన భూములు అన్యాక్రాంతం అయ్యాయి. 2019లో వైసీపీ అధికారంలోకి రాగానే అప్పటి నుండి ప్రభుత్వం మ్యానువల్ పట్టాలకు స్వస్తి చెప్పాలని అధికారులకు ఆదేశాలిచ్చి ఆన్లైన్ పట్టాలు మాత్రమే రాష్ట్రవ్యాప్తంగా ఇస్తూ వచ్చింది. అయితే ముదిగుబ్బలో మాత్రం నవంబర్ 2020, 2021 లలో మాన్యువల్ పట్టాలు పొందినట్లు 2022లో వైసీపీ నాయకులు, అనుచరులు, వారికార్యకర్తల పేర్లతో(2021 మే 30న ఏసీబీ అధికారులకు చిక్కి సస్పెండ్ లోఉన్న తహసిల్దార్ అన్వర్ హుస్సేన్ సంతకంతో) పట్టాలు తయారు చేసుకున్నట్లు తెలిసింది. ఇలా అక్రమంగా వారు తయారు చేసుకున్న పట్టాలప్లాట్లలో ఎక్కువమంది ఇతర గ్రామాల వారు ఇతర మండలాల వారు ఇలాస్థానికేతరులే ఎక్కువగా ఉన్నారు. వారు కొన్నింటిలో పునాదులు, ఇల్లు నిర్మించుకోగా ఎక్కువ భాగం అమ్మి సొమ్ము చేసుకున్నారు. వీటిలోని కొన్ని ప్లాట్లలో అప్పటికే నిజమైన లబ్ధిదారులు పునాదులు వేసుకున్నవాటిని సైతం ఆక్రమించి సొమ్ము చేసుకోవడం, ఇల్లు నిర్మించుకోవడం జరిగింది. ఈఅక్రమాలపైన అప్పటి ముదిగుబ్బ ఎస్సై, తహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన పత్రికలలో కథనాలు వచ్చినా అధికారుల నుంచి స్పందన కరువైంది. ఇదిలా ఉండగా అప్పటి రెవిన్యూ అధికారులు భూకబ్జాదారులతో చేతులు కలిపి సగం సగం సుఖం సుఖం అంటూ ముదిగుబ్బ చివారిన ఉన్నమరిన్ని ప్రభుత్వ భూముల వివరాలు వారి కందివ్వడంతో వాటిని కబ్జాదారులు చదునుచేసి ప్లాట్లువేసి అమ్ముకోవడం జరిగింది. అంతేగాక పైన తెలిపిన కస్తూర్బా కాలనీలో 2012 నుండి 2019 వరకు కేతిరెడ్డి, గోనుగుంట్ల సూర్యనారాయణ పంపిణీ చేసిన పట్టాల వివరాల రికార్డులను( హౌస్ సైట్స్ రిజిస్టర్) తహసిల్దార్ కార్యాలయంలో లేకుండా మాయమైనట్లు రెవెన్యూ రికార్డులను బట్టి తెలుస్తోంది.

**సమాచార హక్కు చట్టంతో కొన్ని అక్రమాలు వెలుగులోకి : -**

కబ్జాకు సంబంధించిన వివరాలు సేకరించడానికి కొందరు వ్యక్తులు సమాచార హక్కు చట్టం ద్వారా రెవెన్యూ అధికారుల నుంచి తీసుకున్న సమాచారంతో అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. జాతీయ రహదారి ప్రక్కనే కస్తూర్బా కాలనీలో 2018లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు హామీమేరకు పాత్రికేయుల కోసం ఇంటిస్థలాలు కేటాయించారు. పాత్రికేయులస్థలాలకు జాతీయ రహదారికి మధ్య కొంత స్థలాన్ని జాతీయ రహదారి నాలుగు వరుసల విస్తరణ కోసం అధికారులు వెంచర్లో వదిలి వేయడం జరిగింది. అయితే రోడ్డు విస్తరణ ప్రణాళికాలో భాగంగా ఆస్థలం కొంత మిగిలిపోయింది. అయితే ఆస్థలంపై కన్నుపడ్డ అక్రమార్కులు మండల రెవెన్యూఅధికారులు, నాయకులు అండతో 477, 478, 479, 481 ఇలా ప్లాట్ నెంబర్లతో నకిలీ పట్టాలు తయారు చేసుకుని అక్రమ నిర్మాణాలు మొదలుపెట్టారు. అనంతరం సమాచార హక్కు చట్టం దరఖాస్తుకు ప్రతిస్పందనగా రెవిన్యూ అధికారులు ఇచ్చిన సమాచారంలో స్కూటిని చేసిన కస్తూరిబా కాలనీ వెంచర్ నందు ఉన్నది 410 ప్లాట్లు మాత్రమే అని అధికారులు ధ్రువీకరించారు. ఆసమాచారంలో అక్కడ ఉన్న ఖాళీస్థలం రోడ్డువిస్తరణ కోసం వదిలినట్లు తెలుపుతూ రోడ్డుపోను మిగిలేది కాలనీ



: భూ కబ్జాదారుల చేతుల్లో చిక్కిన స్టేడియం కోసం కేటాయించిన స్థలం



జాతీయ రహదారి ముందు ఆక్రమించిన వైసిపి నాయకులు

అవసరాలకు అని తెలియపరిచారు.

వెంచర్ లో లేని ప్లాట్ నెంబర్లకు పంచాయతీ అప్రూవల్ – స.హా చట్టంతో వెలుగు... ముదిగుబ్బ కస్తూర్బా కాలనీ వెంచర్ నందు లేని ప్లాట్ నెంబర్లకు పట్టాలు సృష్టించి భూకబ్జాదారులు ముదిగుబ్బ మేజర్ పంచాయతీ కార్యాలయంలో నకిలీ ఇంటి పట్టాలకు అప్రూవల్ కూడా అప్పటి పంచాయతీ కార్యదర్శితో తీసుకున్న విషయం సమాచార హక్కు చట్టంతో వెలుగు చూసింది . పంచాయతీ అప్రూవల్సు పై సమాచార హక్కు చట్టం పలువురు కోరగా అసలు రెవెన్యూ రికార్డుల్లోనే లేని ప్లాట్ల నంబర్లకు అప్పటి పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి అప్రూవల్ ఇచ్చినట్లు బహిర్గతమైంది. దీనిపై ప్రస్తుత పంచాయితీ కార్యదర్శి, ఈఓఆర్డి, ఇటీవల బదిలీపై వెళ్లిన ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం.

**ఎన్నికల ముందు ఇచ్చిన హామీని మంత్రి సత్య కుమార్ , పరిటాల శ్రీరామ్ నిలబెట్టుకుంటారా..!**

ఎన్నికల ప్రచారంలో భాగంగా ముదిగుబ్బకు వచ్చిన కూటమి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్, టిడిపి ధర్మవరం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ లు కస్తూరిబా కాలనీ తోపాటు మరికొన్నిటిపై పలు ప్రకటనలు చేశారు. తాము అధికారంలోకి వస్తే అన్నిటిపై సమగ్ర విచారణ జరిపి అక్రమాలను బయటకుతీసి, కబ్జాదారులను చట్టపరంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. అయితే ప్రభుత్వం ఏర్పడి 6మాసాలు కావస్తున్నా కూటమి నాయకులు ఇక్కడి జరిగిన అక్రమాల గురించి ఆలోచించలేదు. గత నెలలో మంత్రి ముదిగుబ్బ పర్యటనకు రాగా పలువురు కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అప్పటి సిఐ యతేంద్ర, ఇన్చార్జి తహసిల్దార్ మునిస్వామికివాటిపై చర్యలు తీసుకోవాలని మౌఖికంగా మంత్రి ఆదేశించిన వారు దానిపై దృష్టి సారించలేదు. ఫలితంగా ఇప్పుడు కూడా ఈ అక్రమ స్థలాలపై లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నాయి. ప్రభుత్వం మారితే తమ సమస్య తీరుతుందని ఎదురుచూస్తున్న ప్రజలు అక్రమాలను బయటకు తీసే సంగతి అటు ఉంచితే ప్రస్తుతం జరుగుతున్న అన్యాయం సంగతి కూడా విస్మరిస్తున్నారని నిరుత్సాహంతో ప్రజలు ఉన్నారు. ఇప్పటికైనా మంత్రి సత్యకుమార్ యాదవ్, టిడిపి ధర్మవరం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ముదిగుబ్బలో జరిగిన అక్రమాలను వెలుగులోకి తెచ్చి ప్రస్తుతం జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనేఆపి వాటిపై తగుచర్యలు చేపడితే వారిపై ప్రజలు పెట్టుకున్న నమ్మకం శాశ్వతంగా నిలబడుతుందని మండలవాసులు పేర్కొంటున్నారు.

## సభ్యత్వ నమోదులో వేగం పెంచండి- పార్టీ పరిశీలకుడు లక్ష్మీనారాయణ

**- అర్బన్ నియోజకవర్గ కార్యాలయంలో నేతలతో అబ్జర్వర్ సమావేశం**
**- సభ్యత్వ నమోదులో ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకు రావాలని సూచన**

ప్రజాభూమి, అనంతపురము

స్థానిక అర్బన్ నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదులో వేగం పెంచాలని తెలుగుదేశం పార్టీ పరిశీలకుడు లక్ష్మీనారాయణ పార్టీ శ్రేణులకు సూచించారు. శుక్రవారం అర్బన్ నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా, నగర కమిటీల నాయకులు, క్లస్టర్ ఇన్చార్జులు, మహిళా నాయకులు హాజరయ్యారు. క్లస్టర్లు, యూనిట్ల వారీగా సభ్యత్వ నమోదు వివరాలను అబ్జర్వర్ అందరి ముందు వెల్లడించారు. సభ్యత్వ నమోదులో వెనుకపడిన, తక్కువగా ఉన్న వారిని వివరాలను ప్రస్తావిస్తూ.. ఎందుకు ఇలాంటి పరిస్థితి ఉందని ఆరా తీశారు. సభ్యత్వ నమోదులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, ఇక్కడ పార్టీ అంటే వ్యక్తులు



కాదని, మనం పని చేస్తున్నది పార్టీ కోసం, చంద్రబాబు కోసం అన్నారు. సభ్యత్వ నమోదులో పాల్గొనకుండా ఉన్న క్లస్టర్ ఇన్ ఛార్జిలు, యూనిట్ ఇన్ ఛార్జిల వివరాలను కచ్చితంగా అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎ మ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై నమ్మకంతో పైలెట్ ప్రాజెక్టుగా అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని అధిష్టానం ఎంచుకుందన్నారు. అందుకే సభ్యత్వ నమోదు అన్నది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. పార్టీ కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. ఇంకా నామినేటెడ్ పోస్టులు, మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయన్నారు. ఎవరూ అసంతృప్తిగా ఉండవద్దన్నారు. భవిష్యత్ లో అందరికీ పార్టీ తగిన ప్రాధాన్యం ఇస్తుందన్నారు. అర్బన్ నియోజకవర్గాన్ని సభ్యత్వ నమోదులో అగ్ర స్థానంలో ఉండేలా అందరూ పని చేయాలని లక్ష్మీనారాయణ సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, మాజీ మేయర్ స్వరూప, క్లస్టర్ ఇంచార్జ్ లు సరిపూటి రమణ, గుర్రం నాగభూషణ, వన్నూరప్ప, టిడిపి రాష్ట్ర నాయకుడు కోనంకి గంగారామ్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, రజక ఫెడరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, మాజీ కార్పొరేటర్లు మల్లెల దుర్గేశ్, రహమత్ బీ, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచెపు వెంకటేష్, మైనార్టీ నాయకుడు తాజుద్దీన్, టిడిపి నాయకులు చేపల హరి, నెట్టం బాలకృష్ణ, తమ్మినేని వేణు, డాక్టర్ లక్ష్మీప్రసాద్, టైలర్ శీన, కంఠాదేవి, ఖాసిం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రాప్లింగ్ లో సత్తా చాటిన పురం విద్యార్థులు

ప్రజాభూమి, హిందూపురంటౌన్

హరిద్వార్ లో జరిగిన జాతీయ స్థాయిలో గ్రాప్లింగ్ పోటీలలో హిందూపురం కు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. ఈ నెల 18 నుంచి 20 వరకు ఉత్తరా ఖండ్ హరిద్వార్ లో ఈ పోటీలు జరిగాయి. ఈ పోటీలకు హిందూపురం పట్టణంలోని గ్రాప్లింగ్ శిక్షకులు చరణ్ రాజ్ వద్ద శిక్షణ తీసుకున్న ఎమ్. సి. హితేష్ దత్త, శ్రీ చరణ్, అర్షద్ లు పాల్గొన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయిలో ఎమ్.సి. హితేష్ దత్త తృతీయ స్థానం పొందినట్లు కోచ్ లు రమేష్, చరణ్ రాజు, రెఫరీ ఉసామా ఖాన్ తెలిపారు. జాతీయ స్థాయిలో విద్యార్థులు ప్రతిభ కనబ ర్చడంతో పట్టణ ప్రముఖులు, గ్రాప్లింగ్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.





# మరణాన్ని వణికించిన మహారాజ్

హ్యాట్రిక్ విజయాలను సొంతం చేసుకొని ద్విగిణీకృతమైన ఉత్సాహంతో ఉన్నారు అగ్ర కథానాయకుడు బాలకృష్ణ. ప్రస్తుతం ఆయన తన 109వ సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. బాబీ కొల్లి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రానికి 'డాకు మహారాజ్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. శుక్రవారం జరిగిన వేడుకలో టీజర్‌ను విడుదల చేశారు. బాలకృష్ణ శైలి పవర్‌ఫుల్ యాక్షన్ అంశాలతో టీజర్ ఆకట్టుకుంది. 'ఈ కథ రాజ్యం లేకుండా యుద్ధం చేసిన రాజుది. గండ్ర గొడ్డలి పట్టిన యమధర్మ రాజుది. మరణాన్ని వణికించిన మహారాజుది' అంటూ డాకు మహారాజ్ పాత్రలో బాలకృష్ణను పరిచయం చేసిన తీరు రోమాంచితంగా అనిపించింది. తమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ హైలైట్‌గా నిలిచింది. ఈ సందర్భంగా మాట్లాడిన దర్శకుడు బాబీ కొల్లి..ఈ సినిమాలో బాలకృష్ణ ఎలాంటి డూప్‌లను ఉపయోగించకుండా రియల్ ఫైట్స్ చేశారని, ఆయన్ని మునుపెన్నడూ చూడని విధంగా కొత్త పంథాలో ఆవిష్కరించే ప్రయత్నం చేశానని చెప్పారు. అభిమానులకు పండగలా ఉండే సినిమా ఇదని నిర్మాత సూర్యదేవర నాగవంశీ పేర్కొన్నారు. బాలకృష్ణతో తనకిది ఐదో చిత్రమని, మాస్ హంగులతో మెప్పిస్తుందని, మ్యూజిక్ గూజ్ బంప్స్ తెప్పిస్తుందని సంగీత దర్శకుడు తమన్ తెలిపారు.



# భిన్న ధ్రువాల సంఘర్షణ

**ధనుష్, నాగార్జున,** రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'కుబేర'. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మాతలు. శుక్రవారం ఫస్ట్‌గ్లింప్స్‌ను అగ్ర హీరో మహేష్‌బాబు విడుదల చేశారు. ఇందులో ధనుష్‌ను మురికివాడలో జీవితం గడుపుతున్న నిజాయితీపరుడైన వ్యక్తిగా పరిచేయం చేశారు. మరోవైపు అందుకు పూర్తి భిన్నంగా ముంబయిలో కుటుంబంతో కలిసి వుంటున్న రిచెస్ట్ బిజినెస్‌మ్యాన్‌గా నాగార్జున పాత్రను చూపించారు. ఇక రష్మిక మందన్న సంఘర్షణలతో సతమతమవుతున్న మధ్య తరగతి యువతిగా కనిపించింది. ఈ మూడు పాత్రల్లోని భావోద్వేగాల్ని ఆవిష్కరిస్తూ గ్లింప్స్ ఆసక్తికరంగా సాగింది. అసలు వీరిమధ్య సంబంధం ఏమిటన్నది ప్రేక్షకుల్లో ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేసేలా ఉంది. విజువల్స్ ఆకట్టుకున్నాయి. సమకాలీన సమాజంలోని ఆర్థిక అసమానతలు, వాటి తాలూకు పర్యవసానాలను చర్చిస్తూ సందేశాత్మక కథాంశంతో దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని తెరకెక్కించాడని చెబుతున్నారు. శేఖర్ కమ్ముల సహజశైలికి భిన్నంగా సొసైటీలోని సీరియస్ ఇష్యూని ఇతివృత్తంగా ఎంచుకొని ఈ సినిమా తీసినట్లుగా అర్థమవుతున్నది.



# అందంగా నవ్వాలి.. హద్దులు చెరిపేయాలి..

'పుష్ప 2'లో ఐటమ్ సాంగ్‌కి శ్రీలీల 5కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటున్నదని ఫిల్మ్ వర్గాల్లో టాక్. ఆమె డ్యాన్సింగ్ టాలెంట్‌కి అదేం పెద్ద ఎక్కువ కాదని శ్రీలీల అభిమానులు సోషల్ మీడియా వేదికగా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా వుంటే.. 'ది వైల్డ్ చైల్డ్' పేరుతో శ్రీలీల సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోషూట్ ప్రస్తుతం తెగ వైరల్ అవుతున్నది. ఇది కేవలం ముఖ హావభావాలకు సంబంధించిన ఫొటోషూట్ కావడం విశేషం. ఈ ఫొటోషూట్‌లో శ్రీలీల తన అందమైన కళ్లను, అంత కంటే అందమైన తన నవ్వునూ ఎలివేట్ చేస్తూ తెగ సందడి చేసింది. 'అందంగా నవ్వాలి.. హద్దులు చెరిపేయాలి.. వాలుగా చూడాలి.. కవ్వింతగా కనుసైగ చేయాలి..' ఇలా కొటేషన్స్ ఇస్తూ.. దానికి తగ్గట్టు క్లోజ్ ఎక్స్‌ప్రెషన్స్‌తో శ్రీలీల కనిపించిన తీరుకు అభిమానులు ఫిదా అయిపోతున్నారు. ఇక శ్రీలీల సినిమాల విషయానికొస్తే.. ఆమె ఐటమ్ నంబర్ చేసిన 'పుష్ప 2' వచ్చే నెల 5న విడుదల కానుంది. అదే నెల 25న క్రిస్మస్ కానుకగా నితిన్ 'రాబిన్‌హుడ్'తో ప్రేక్షకులను పలకరించనుంది శ్రీలీల. ఇక రవితేజ 'మాస్ జాతర' ఎలాగూ ఉంది. పవన్‌కల్యాణ్ 'ఉస్తాద్ భగత్‌సింగ్'లో కూడా శ్రీలీలే వన్ ఆఫ్ ది హీరోయిన్. వీటితోపాటు తమిళ్‌లో కూడా ఓ సినిమా చేస్తున్నదని సమాచారం.

# 'సాహిబా' ప్రేమలో..



అగ్ర హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం భారీ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. తాజాగా ఆయన 'సాహిబా' పేరుతో హిందీ మ్యూజిక్ ఆల్బమ్‌లో నటించారు. 'హీరియే..' గీతంతో పాపులర్ అయిన స్వరకర్త, గాయని జస్లీన్ రాయల్ ఈ పాటను కంపోజ్ చేయడం విశేషం. ఈ గీతంలో విజయ్ దేవరకొండకు జోడీగా రాధిక మదన్ నటించారు. సుధాంశు సరియా దర్శకత్వం వహించారు. శుక్రవారం ఈ ఆల్బమ్‌ను విడుదల చేశారు. వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో మెలోడీ ప్రధానంగా ప్రేమలోని సున్నిత భావోద్వేగాల్ని ఆవిష్కరిస్తూ ఈ పాట సాగింది. ఇందులో విజయ్ దేవరకొండ ఫొటోగ్రాఫర్‌గా కనిపించారు. 'హీరియే..' గీతం తరహాలోనే 'సాహిబా' సైతం సంగీత ప్రపంచంలో సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని మ్యూజిక్ డైరెక్టర్ జస్లీన్ రాయల్ ఆశాభావం వ్యక్తం చేసింది. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో విజయ్ దేవరకొండ ఓ పాన్ ఇండియా చిత్రంలో నటిస్తున్నారు. ఇటీవలే కేరళలో ఓ షెడ్యూల్ జరిగింది. ఈ సినిమాతో పాటు రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో పీరియాడిక్ చిత్రంలో నటిస్తున్నారు విజయ్ దేవరకొండ.

# మలయాళ దర్శకుడితో



ప్రస్తుతం 'హిట్ 3' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు నాని. ఈ సినిమా తర్వాత శ్రీకాంత్ ఓదెల సినిమా ఉంటుంది. ఆ తర్వాత సుజీత్ సినిమా. ఇలా క్షణం తీరిక లేకుండా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు నాని. ఇంత బిజీలో కూడా ఆయన మరో దర్శకుడి కథకు ఓకే చెప్పినట్టు ఫిల్మ్ వర్గాల సమాచారం. ఆ దర్శకుడి పేరు విపిన్ దాస్. మలయాళంలో 'జయ జయ జయ హే', 'గురువాయూర్ అంబలనడయిల్' చిత్రాలతో మంచి విజయాలను అందుకున్న దర్శకుడు తను. తాజాగా ఆయన చెప్పిన కథ.. నానికి బాగా నచ్చడంతో ఆ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలుస్తున్నది. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, హరీష్ పెద్ది ఈ సినిమాను నిర్మించనున్నట్టు సమాచారం. 2026లో ఈ సినిమాను సెట్స్‌కి వెళ్లే అవకాశం ఉంది.

# అన్‌స్క్రిప్టెడ్ 'ది రానా దగ్గుబాటి షో'



'ది రానా దగ్గుబాటి షో' పేరుతో హీరో రానా సెలబ్రిటీ టాక్‌షోకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. స్పిరిట్ మీడియా పతాకంపై స్వీయ నిర్మాణంలో రానా ఈ టాక్ షోను రూపొందించారు. అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ నెల 23 నుంచి ప్రతి శనివారం ఒక ఎపిసోడ్ స్ట్రీమింగ్ కానుంది. శుక్రవారం టాక్‌షోకు సంబంధించిన ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా రానా మాట్లాడుతూ 'ఇది వరకు నేను కొన్ని టాక్‌షోలు చేశాను. కానీ ఇది చాలా విభిన్నమైనది. ఇతర టాక్‌షోల మాదిరిగా ఎలాంటి నాటకీతయ లేకుండా సహజంగా అనిపిస్తుంది. ఎలాంటి ముందస్తు స్క్రిప్ట్ లేకుండా సెలబ్రిటీల మదిలోని భావాల్ని యథాతథంగా ఆవిష్కరిస్తుంది. వారికి సంబంధించిన ఎన్నో కొత్త విషయాలను పరిచయం చేస్తుంది. 240 దేశాల్లో ఈ షో ప్రసారమవుతుంది' అన్నారు. 'ది రానా దగ్గుబాటి షో'లో దుల్కర్ సల్మాన్, నాగచైతన్య, నాని, రిషబ్‌శెట్టి, సిద్ధు జొన్నలగడ్డ, శ్రీలీల, రాజమౌళి, రామ్‌గోపాల్‌వర్మ వంటి అనేకమంది ప్రముఖులు పాల్గొంటున్నారని అమెజాన్ ప్రైమ్ వీడియో ప్రతినిధులు పేర్కొన్నారు.

# వరల్డ్‌క్లాస్ మ్యూజిక్ స్టూడియో ఏర్పాటు చేస్తా!

'కథలోని భావోద్వేగాలను బట్టే సంగీతం తాలూకు నాణ్యత ఆధారపడి ఉంటుంది. సినిమాలో ఎమోషన్ లేకపోతే మ్యూజిక్ డైరెక్టర్ ఏం చేసినా వృథానే. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సినిమాల ఎంపికలో మంచి కథలకే ప్రాధాన్యతనిస్తున్నా' అన్నారు అగ్ర సంగీత దర్శకుడు తమన్. ప్రస్తుతం ఆయన ఓజీ, రాజాసాబ్, గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్ వంటి భారీ చిత్రాలకు మ్యూజిక్‌నందిస్తున్నారు. నేడు తమన్ జన్మదినం. ఈ సందర్భంగా శనివారం ఆయన పాత్రికేయులతో ముచ్చటిస్తూ పంచుకున్న విశేషాలు..



- ప్రస్తుతం తెలుగులో విభిన్న కథాంశాలు, కాన్సెప్ట్‌లతో సినిమాలొస్తున్నాయి. దానికి తగ్గట్టుగానే సంగీతంలో కొత్తదనం చూపించే ప్రయత్నం చేస్తున్నా. ఇప్పుడు నేను చేస్తున్న భారీ సినిమాలన్నీ వేటికవే ప్రత్యేకం.
- 'అఖండ' సినిమాకు మ్యూజిక్ చేసే టైమ్‌లో ఆ పరమశివుడే నన్ను ఆవహించాడనే భావన కలిగింది. అందుకే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌ను పూనకాలు వచ్చే విధంగా డిజైన్ చేయగలిగాను. మళ్లీ ఆ స్థాయిలో నేపథ్య సంగీతం ఇస్తానో లేదో తెలియదు.
- 'పుష్ప-2'లో కొద్ది భాగానికి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ చేశాను. ఈ సినిమా తర్వాత అవార్డులన్నీ అల్లు అర్జున్‌కే వస్తాయనుకుంటున్నా. అంత గొప్పగా నటించాడు. సినిమా కూడా అద్భుతంగా వచ్చింది. ఈ సినిమా కోసం పనిచేయడం గొప్ప అనుభూతినిచ్చింది.
- స్వరకర్తగా వందకుపైగా సినిమాలు చేశా. అయినా ఇంకా సాధించాల్సింది చాలా ఉంది. ప్రస్తుతం తెలుగు ఇండస్ట్రీ గ్లోబల్‌గా ఫేమస్ అవుతున్నది. విదేశీ ఆర్టిస్టులు మన సినిమాల్లో నటించడానికి ఆసక్తి చూపిస్తున్నారు. అందుకు తగినట్లుగా నేను కొత్త విషయాలను నేర్చుకొని గ్లోబల్ స్థాయిలో మ్యూజిక్ ఇవ్వాలనే ఆలోచన ఉంది.
- ఏఆర్ రెహమాన్ నాకు గురువు. ఆయన స్థాయికి వెళ్లాలన్నదే నా కల. శంకర్ గారి సినిమాకు మ్యూజిక్ అందించాలనే నా కల 'గేమ్ ఛేంజర్'తో సాకారమైంది. దిల్‌రాజు గారు 'గేమ్ ఛేంజర్' కోసం నన్ను శంకర్‌గారిని కలవమని చెప్పినప్పుడు ఎంతో టెన్షన్ పడ్డాను. ఆరు నెలల్లోనే ఆల్బమ్ పూర్తి చేశాను.
- ప్రభాస్ 'రాజాసాబ్' సినిమాలో మొత్తం ఆరుపాటలుంటాయి. అందులో ఓ రీమేక్‌సాంగ్ కూడా ఉంటుంది. జనవరి నుంచి పాటల తాలూకు అప్‌డేట్స్ వస్తాయి. త్రివిక్రమ్-అల్లు అర్జున్ చిత్రానికి కూడా నేనే పనిచేయబోతున్నా. ఆ సినిమాలో త్రివిక్రమ్ దర్శకుడిగా మరో స్థాయికి వెళ్తారు. ఇందులో ఆయన కొత్త ప్రపంచాన్ని చూపించబోతున్నారు.
- హైదరాబాద్‌లో త్వరలో మ్యూజిక్ స్కూల్ ఏర్పాటు చేయబోతున్నా. ఆర్థికంగా వెనకబడిన వారికి ఉచితంగా సంగీత పాఠాలు నేర్పించాలన్నదే నా లక్ష్యం. మూడేళ్లలో హైదరాబాద్‌లో వరల్డ్‌క్లాస్ మ్యూజిక్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తాను. అందుకు ప్రభుత్వం తరపున సహాయాన్ని కోరతాను. స్థలం ఇవ్వమని మాత్రం అడగను.

# 50 కోట్ల క్లబ్‌లో



**కిరణ్ అబ్బవరం** నటించిన పీరియాడిక్ థ్రిల్లర్ డ్రామా 'క'. సుజీత్, సందీప్ ద్వయం దర్శకత్వంలో చింతా గోపాలకృష్ణారెడ్డి నిర్మించిన ఈ చిత్రం దీపావళి కానుకగా విడుదలైంది. ఈ సినిమా మంచి విజయం సాధించిందనీ, 50కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్లను వసూలు చేసి కిరణ్ అబ్బవరం కెరీర్‌లోనే భారీ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిందని, ఓవర్సీస్‌లోనూ 'క' వసూళ్లు బావున్నాయని మేకర్స్ శుక్రవారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ నెల 22న ఈ సినిమా మలయాళంలో విడుదల కానుంది. అగ్రహీరో దుల్కర్ సల్మాన్ తన వేఫరర్ ఫిల్మ్స్ పతాకంపై ఈ సినిమాను విడుదల చేస్తున్నారు.

# మూడేళ్ల కష్టానికి ఫలితం



**'మంచి** చిత్రాలను ఆదరించడంలో తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ముందుంటారని 'కంగువ' విజయం మరోసారి రుజువైంది. తమిళ్ కంటే తెలుగులోనే ఈ సినిమాకు మంచి కలెక్షన్స్ వస్తున్నాయి. సూర్య కెరీర్‌లో టిల్ డేట్ హయ్యెస్ట్ కలెక్టెడ్ మూవీగా 'కంగువ' నిలుస్తుంది. నార్త్ బెల్ట్‌లో కూడా 'కంగువ'కు మంచి వసూళ్లు రావడం ఆనందంగా ఉంది. మూడేళ్ల కష్టానికి ఫలితం ఈ విజయం' అని కేఈ జ్ఞానవేల్‌రాజా అన్నారు. సూర్య హీరోగా శివ దర్శకత్వంలో ఆయన నిర్మించిన చిత్రం 'కంగువ'. గురువారం విడుదలైన ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తున్నదని జ్ఞానవేల్‌రాజా ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో ముచ్చటించారు. 'హ్యూజ్ ప్రొడక్షన్ వాల్యూస్, సీజీ వర్క్, సూర్య అనితరసాధ్య అభినయం ఈ సినిమాను మరో స్థాయిలో నిలబెట్టాయి. ప్రేక్షకులకు థియేటర్లలో ఓ కొత్త ప్రపంచాన్ని చూసిన అనుభూతికి లోనవుతున్నారు. పాత్రల్లోని జెన్యూనిటీ తగ్గకుండా, అద్భుతమైన కమర్షియల్ ఎలిమెంట్స్‌తో దర్శకుడు శివ ఈ సినిమాను రూపొందించారు. క్లైమాక్స్‌లో వచ్చే గెస్ట్‌రోల్‌ని సర్‌ప్రైజ్ కోసం ముందు రివీల్ చేయలేదు. అలా హైడ్ చేయడంవల్లే ఈ రోజు థియేటర్లో ఆ పాత్రను చూసి ఆడియన్స్ థ్రిల్ అవుతున్నారు.' అని తెలిపారు. ఇంకా చెబుతూ 'సూర్య రెండు పాత్రలుకూ మంచి అప్రిషియేషన్ వస్తున్నది. ఈ సినిమాకోసం ఆయన పడిన కష్టం తెరపై కనిపించింది. బాబీడియోల్ పర్‌ఫార్మెన్స్ మరో హైలైట్‌గా నిలిచింది. అలాగే దేవిశ్రీ పాటలతోపాటు నేపథ్య సంగీతానికి కూడా మంచి స్పందన కనిపిస్తున్నది. 'కంగువ 2' గురించి అభిమానులు అడుగుతున్నారు. అజిత్‌తో దర్శకుడు శివ ఓ సినిమా చేయాల్సివుంది. అది అయ్యాక 'కంగువ 2' మొదలవుతుంది' అని తెలిపారు జ్ఞానవేల్‌రాజా.

# వార్నింగ్ ఇచ్చి తిరిగొచ్చేశా



***టాలీవుడ్*** బిజీ హీరోయిన్స్‌లో కావ్యా థాపర్ ఒకరు. ఓటీటీ మూవీ 'ఏక్ మినీ కథ' ఆమె తొలిహిట్ కాగా, ఫస్ట్ థియేటర్ హిట్ 'ఊరుపేరు భైరవకోన'. పూరీ జగన్నాథ్ 'డబుల్ ఇస్మార్ట్', రవితేజ 'ఈగల్', గోపీచంద్ 'విశ్వం' సినిమాలతో బిజీ హీరోయిన్‌గా అవతరించింది కావ్యా థాపర్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ప్రారంభంలో ఎదురైన చేదు అనుభవం గురించి ఆమె మాట్లాడుతూ 'నేను నటిని కావడం మా నాన్న కల. ఆ కల నిజం చేయడానికే మోడలింగ్‌లోకి అడుగుపెట్టా. మోడల్‌గా వచ్చిన గుర్తింపే, తర్వాత కాలంలో నన్ను హీరోయిన్‌ని చేసింది. కెరీర్ పరంగా ఇప్పుడు సంతృప్తిగా ఉన్నా. భవిష్యత్ కూడా ఆశాజనకంగానే ఉంది. అయితే, నాకు ఈ స్థాయి తేలిగ్గా రాలేదు. కెరీర్ ప్రారంభంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా. మోడలింగ్ చేస్తున్న కొత్తలో ఓ వ్యక్తి ఆఫర్ ఇస్తానని నన్ను తన ఆఫీస్‌కి పిలిచాడు. తీరా వెళ్లాక, 'కమిట్మెంట్ ఇస్తే నాలుగు యాడ్స్ ఆఫర్ ఇస్తా..' అన్నాడు. నాకు అలాంటివి ఇష్టం ఉండదనీ, మరోసారి పిలవొద్దని వార్నింగ్ ఇచ్చి తిరిగొచ్చేశాను. గ్లామర్ ఫీల్డ్‌లో ఇలాంటివి సహజమని అప్పుడే అర్థమైంది. అందుకే.. బలహీనతలకు దూరంగా.. ఆత్మగౌరవంతో ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నా. దేవుడి దయవల్ల ఆ తర్వాత నాకు అలాంటి అనుభవాలేం ఎదురుకాలేదు.'అంటూ చెప్పుకొచ్చింది కావ్య థాపర్.

# అంచనాలు నిజమయ్యాయి

**మంచులక్ష్మి,** ఎస్తేర్, శివ కంఠమనేని ముఖ్య పాత్రల్లో నటించిన పీరియాడిక్ ప్రేమకథ 'ఆదిపర్వం'. ఆదిత్య ఓం కీలక పాత్ర పోషించారు. సంజీవ్ మేగోటి దర్శకుడు. రావుల వెంకటేశ్వరరావు సమర్పణలో అన్వికా ఆర్ట్స్ పతాకంపై ఏఐ ఎంటర్టైన్మెంట్స్ నిర్మించిన ఈ చిత్రం శుక్రవారం విడుదలైంది. ఈ సినిమా విషయంలో అంచనాలు నిజమయ్యాయని, ఎర్రగుడి నేపథ్యంలో అల్లుకున్న ఈ కథ ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని అందిస్తున్నదని, క్రిటిక్స్ నుంచి కూడాఅభినందనలు అందుతున్నాయని మేకర్స్ ఆనందం వెలిబుచ్చారు.



# అనాథ అడ్వెంచర్

**శ్రీఇంద్ర** హీరోగా నటిస్తూ నిర్మించిన యాక్షన్ అడ్వెంచర్ 'అనాథ'. ఈ చిత్రానికి సంగీతం దర్శకుడు కూడా ఆయనే కావడం విశేషం. నికిత స్వామి, యుక్త పెర్వి కథానాయికలు. కె.ఎ.అన్నాసేట్ దర్శకుడు. నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఈ నెల 28న విడుదల కానుంది. యువతరానికి కావాల్సిన అన్ని హంగులు ఈ సినిమాలో ఉంటాయని, పర్టిక్యులర్‌గా మ్యూజిక్ ఈ సినిమాకు హైలైట్‌గా నిలుస్తుందని నిర్మాత, హీరో శ్రీఇంద్ర తెలిపారు. అశ్విని, యశ్వంత్, శోభరాజ్ తదితరులు ఇతర పాత్రలుపోషించిన ఈ చిత్రానికి కెమెరా: వీరేష్ కుమార్.



# పుత్తడి బొమ్మ పూర్ణిమ



**బెల్లంకొండ** సాయిశ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్, అదితి శంకర్, దివ్య పిళ్లై ముఖ్య తారలుగా రూపొందుతోన్న చిత్రం 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకుడు. కె.కె.రాధామోహన్ నిర్మాత. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణ దశలో ఉంది. మరోవైపు మేకర్స్ ఈ సినిమా ప్రమోషన్స్‌ని కూడా వేగవంతం చేశారు. రీసెంట్‌గా విడుదల చేసిన బెల్లంకొండ సాయిశ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్, అదితి శంకర్‌ల ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమాపై బజ్ క్రియేట్ చేశాయి. శుక్రవారం పూర్ణిమగా దివ్య పిళ్లై ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో సంప్రదాయ చీరకట్టులో బంగారుబొమ్మలా దివ్య పిళ్లై మెరిసిపోతున్నారు. ఆమె పాత్ర కథలో కీలకంగా ఉంటుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: శ్రీ చరణ్ పాకాల, సమర్పణ: డా.జయంతిలాల్ గడ.

ప్రజాభూమి



## కరీమున్నీసా హత్య దారుణం మాజీ ఆప్కాస్ బోర్డ్ మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



కడప జిల్లా కాశినాయన మండలం చెన్నవరం పాపిరెడ్డి పల్లె సమీపంలో మహిళ అత్యాచారం హత్య దారుణమని మాజీ ఆప్కాస్ బోర్డ్ మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి శుక్రవారం పత్రికా ప్రకటనలో పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాపాడు మండలం ఖాదర్ పల్లి గ్రామానికి చెందిన కరీమున్నీసా 30 సంవత్సరాలు కాశినాయన మండ లం చెన్నవరం సమీపంలో కరీమున్నీసాపై అత్యాచారనికి పాల్పడి ఆమెను ఎవరు గుర్తుపట్టకుండా ఉండేందుకు బండరాయితో ముఖం మీద కొట్టి హత్య చేశారని తెలుస్తుంది అన్నారు. చాపాడు మండలం ఖాదర్ పల్లి గ్రామానికి చెందిన కరీమున్నీసా పై ఘాతుకానికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో బద్వేల్ లో కూడా బాలికపై అత్యాచారం హత్య చేయడం అది మరువక ముందే ఈ సంఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. నిందితులను ఎవరైనా ఎంతటి వారైనా వెంటనే శిక్షిస్తే ఇటువంటి సంఘటనలు పునరావతం కావని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన జోనల్ మలేరియా అధికారి లక్ష్మీనారాయణ నాయక్

ప్రజా భూమి ఒంటిమిట్ట:



సిద్ధవటం మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. మాధవరం ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జోనల్ మలేరియా అధికారి లక్ష్మీ నారాయణ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను ల్యాబ్ లను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీటక జనిత వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలని సీజన్ వ్యాధుల వలన వచ్చే మలేరియా టైఫాయిడ్ జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ జాగ్రత్తలు పాటించాల చూడాలని తెలియజేశారు దోమలు కుట్టడం వలన బోదకాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని రాత్రి వేళలో దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరు దోమ, తెరలు వాడాలని పల్లె ప్రాంతాల్లో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి డ్రైడే ఫ్రైడే సందర్భంగా ఆపరిశుభ్రత ప్రాంతాలలో లార్వా వ్యాప్తి చెందకుండా అబిట్, పిచికారి చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ త్యాగరాజు, మలేరియా అధికారి, మనోరమ సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు, డాక్టర్, ప్రకాష్, శివకుమార్, ఎం పి హెచ్ వో లు నిత్య పూజయ్య, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట ప్రజా సమస్యలపై మంత్రితో కలిసిన టిడిపి నాయకులు

### మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య

ప్రజా భూమి ఒంటిమిట్ట:



విజయవాడలోని రాష్ట్ర మంత్రివర్యులు గౌరవనీయులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని వారి క్యాంప్ కార్యాలయంలో ఒంటిమిట్ట మండలంలోని పలు సమస్యలపై టిడిపి సీనియర్ నాయకులు మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకటరసయ్య ఆయనతో మాట్లాడడం జరిగింది సమస్యలపై స్పందించిన మంత్రి సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించవలసిందిగా తగు ఆదేశములు జారీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ స్టేట్ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొమర వెంకట నరసయ్య మాజీ సర్పంచ్ కొండ మాచపల్లి శ్రీహరి యువ నాయకులు కట్టా సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## 200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామ సమీపంలో నాటు సారా తయారీకి సిద్ధంగా ఉన్న 200 లీటర్ల బెల్లం పూట ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి, టాస్క్ ఫోర్స్ సీఐ విశ్వనాథరెడ్డిలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల ప్రాంతంలో నాటు సారాను నిర్మూలించేందుకు ప్రత్యేక టీం లను ఏర్పాటుచేసి దాడులు నిర్వహిస్తున్నట్లు వారు తెలి పారు అందులో భాగంగా బ్రాహ్మణపల్లి సమీపంలో నాటు సారా బట్టి తో పాటు 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి బ్రాహ్మణపల్లి గ్రామాని కి చెందిన మల్లికార్జున అనే వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేశామన్నారు పులివెందుల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారా తయారు చేసిన, విక్రయిం చిన తమకు సమాచారం అందించాలని సమాచారం అందించిన పేర్లను గోప్యంగా ఉంచడం జరుగు తుందన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది వెంకటరెడ్డి, మల్లికార్జున, రమణయ్య, బాలసుబ్రమణ్యం, నాగేంద్ర లు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య

ప్రజాభూమి, వేంపల్లె



తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేంపల్లి లోని రాజారెడ్డి కాలనీ లో ఫ్రైడే - డ్రైడే సందర్భంగా ఇంటింటా ఫివర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో అబేట్ పిచికారి చేసి, ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతల సేకరించి వారానికి మూడు సార్లు ల్యాబ్ కు అందజేయాలి అని ఎవ్వరికైనా మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేసి గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చేయడం జరుగుతుంది అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యకమములో సి.హెచ్.ఓ. వెంకటరత్నం, యం.పి.హెచ్.ఈ.ఓ బాబా ఫక్రుద్దీన్, యం.ఎల్.హెచ్.పి. శంకరమ్మ , ఆరోగ్య కార్యకర్త శిరీష , ఆశా కార్యకర్త తులసి పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతు మాత్రమే కాదు, సమస్యల పరిష్కారం కోసం పోరాడే శక్తి ఎమ్మెల్సీ భూమిరెడ్డి

### కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా నియోజకవర్గ సమస్యలను శాసన మండలిలో ప్రశ్నించడమే కాక వారి పరిష్కారం కోసం పోరాడే శక్తి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అని కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో విలే కరుల సమావేశంలో మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో మరమ్మతులకు కోటి రూపాయలు నిధులు తీసుకు రావడం పులివెందుల నియోజకవర్గంలో ఉన్నటు వంటి మెడికల్ కళాశాల తరగతిన పూర్తి చేసి వచ్చే సంవత్సరానికి కల్లా ప్రారంభించేలా చర్యలు తీసు కోవాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లడం ప్రారంభిస్తామ ని మంత్రి చెప్పడం అదేవిధంగా వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగిస్తే రైతులు వ్యవసాయం చేయలేరని కాబట్టి రైతుల మోటర్లకు మీటర్లు బిగించకూడదని సభ దృష్టికి తీసుకెళ్లగా మంత్రి స్పందించి మోటర్లు బిగించే ప్రసక్తి లేదని చెప్పడం జరిగింది.కడప జిల్లాలోని కొన్ని మండలాలను కరువు మండలాలుగా కలెక్టర్ ప్రతిపాదనను పంపిన కూడా కరువు మండలాలుగా ప్రకటించలే దని వాటి గురించి పునర్ పరిశీలించాలని, అదే



విధంగా గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న పారి శుద్ధ కార్మికులకు వారి హక్కుగా వారికి రావలసిన పూర్తి జీతాలు వారికి వచ్చేలా సభ ద్వారా మంత్రి దృష్టికి తీసుకెళ్లడం ,రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఇటువంటి కార్మికుల కష్టాలకు తగిన జీతం ఇవ్వడం వలన వారి జీవన ప్రమాణ లు ఆర్థిక అభివృద్ధి చెందుతాయి దీని ద్వారా దారిద్రరేఖకు దిగువన ఉన్న బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతాయి కాబట్టి కార్మికుల శ్రమను దోచుకుంటు న్నటువంటి కాంట్రాక్టర్ల మీద చర్యలు తీసుకుని కార్మికులకు వారి పూర్తి జీతాలు వచ్చే విధంగా మంత్రిగారు చెప్పడం రాష్ట్రంలో గురుకుల పాఠశా లలో పని చేస్తున్నటువంటి పారిశుధ్య కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. ట్రిపుల్ ఐటీ లో విద్యార్థులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై శాసనమండలిలో వివరించడం అదేవిధంగా పులివెందుల నియోజకవర్గంలోని చక్రాయపేట మండలం కాలేటు వాగు ప్రాజెక్టుకు నీళ్లు వస్తే పులివెందుల నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని గాలేరు నగరి సుజల స్రవంతి నుంచి హంద్రీనీవా పనులు త్వరగా తిన పూర్తి చేయాలని భూముల రీ సర్వే పేరుతో రైతులు చాలా ఇబ్బందు లు గురవుతున్నారని అదేవిధంగా ఫ్రీ ఓల్డ్ భూముల అవినీతి గురించి సమగ్ర విచారణ చరపాలని అన్నమయ్య జిల్లాలో పేదల భూముల ను పెత్తందారులు ఆక్రమించడం జరిగిందని సరియై న లబ్ధిదారులను గుర్తించి వారి భూములను వారికి వచ్చే విధంగా సమక్షంలో మంత్రుల దృష్టికి తీసుకుపోవడం పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి బాటలో ప్రయాణింప చేసేలా పులివెందు ల నియోజకవర్గ సమస్యల పైన శాసనమండలిలో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడడం నిధులను తీసుకొని రావడం పులివెందుల ప్రజానీకం వర్షం వ్యక్తం చేస్తుంది రాజకీయాలకు అతీతం గా ప్రోటోకాల్ విషయంలో అందరికీ సమానంగా వర్తిం చాలని మాట్లాడడం రాజకీయా హుందాతనా నికి నిదర్శన మని కడప పార్లమెంటు కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి రోటరీ పురం రఫీ నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## సత్యసాయి బాబా జన్మదిన వేడుకలు

### బాబా జన్మదిన సందర్భంగా మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని పాత సంత మార్కెట్ సమీపంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ సత్య సాయి బాబా 99వ జన్మదినాన్ని పురస్కరించుకొని సత్య సాయిబాబా కు ఆలయ అర్చకులు తెల్లవారుజామున ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు బాబా సేవాసమితి సభ్యులు అన్నదానం కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి మున్సిపల్ ఇంచార్జి వై. ఎస్ మనోహర్ రెడ్డి , మాజీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, నూర్ భాష సంఘ రాష్ట్ర అధ్యక్షులు రసూల్, లు హాజరై నిర్వహించి భక్తులకు అన్నదానం వడ్డించే కార్యక్రమంలో పాల్గొన్నారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 99 జన్మదినాన్ని పురస్కరించుకుని భక్తులకు అన్నదానం కార్య క్రమం నిర్వహించడం చాలా గొప్ప విశేషం అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన దుస్తులను మున్సిపల్ సిబ్బందికి వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోజె. సి. ఎస్. ఇంచార్జి చంద్రమౌళి, దశరథ రామిరెడ్డి, నాగరాజు, సంపత్,విద్యార్థి విభాగం నాయకులు రామ లక్ష్మణ్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, గంగరాజు, గంగిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి పులివెందుల టౌన్

నేడు పట్టణంలోని పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ జేఈ రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు పట్టణంలోని కోతి సమాధి వద్ద నూతన ట్రాన్స్ఫర్మర్ ఏర్పాటు, ఎలక్ట్రికల్ లైన్స్ ఏర్పాటు పని నిమిత్తం పులివెందుల పరిధిలోని బ్రాహ్మణపల్లి చిన్న రంగాపురం ఎర్రమరెడ్డిపల్లి గ్రామాలలో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని, కావున దయచేసి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు

## అరుణ్ యోగిరాజ్ కు నరసింహ స్వామి విగ్రహ తయారీ బాధ్యతలు

### -ఒప్పందం కుదుర్చుకున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణ నడిబొడ్డులో ఉన్న గాంధీ సర్కిల్లో నూతనంగా నిర్మించనున్న లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో మూలవిరాట్ తయారీ బాధ్యతలను మైసూర్ కు చెందిన ప్రఖ్యాత శిల్పి అరుణ్ యోగిరాజ్ కు అప్పగించారు. అరుణ్ యోగి రాజ్ అయోధ్య రామాలయంలో బాలరాముడి విగ్రహాన్ని తయారుచేసిన శిల్పి కావడంతో శుక్రవారం స్థానిక ఆలయ కమిటీ ప్రతినిధులు మైసూర్ కి వెళ్లి ఆయనతో ఒప్పందం కుదుర్చుకున్నారు. అయోధ్య రామాలయంలో ప్రతిష్టించిన బాలరాముడి విగ్రహం సర్వాంగ సుందరంగా ఉండడంతో అదే తరహాలో లక్ష్మీనరసింహస్వామి మూలవిరాట్ విగ్రహాన్ని తయారు చేయాలని శిల్పిని కోరారు. అందుకు శిల్పి అరుణ్ యోగిరాజ్ సమ్మతం తెలిపినట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు జేఈ. వెంకటస్వామి, రఘునాథ్, సుధాకర్, నెట్టప్ప, సూర్యనారాయణ, నవీన్, నారాయణ, మైసూర్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## డెలిగేట్ చైర్మన్ సన్మానించిన వైకాపా నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఇటీవల డెలిగేట్ మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన బలరామిరెడ్డిని పలువురు వైకాపా నాయకులు శుక్రవారం సన్మానించారు. వివిధ గ్రామాలకు చెందిన వైకాపా నాయకులు, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు ఆయన కార్యాలయంలో బలరామిరెడ్డిని సన్మానించి బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం అందుబాటులో ఉంటూ అందరి సహకారంతో పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని బలరామిరెడ్డి ఆ నాయకులతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు నీలురి ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సాక్షిగా మంత్రులు అబద్ధాలు చెప్తున్నారని వాలంటీర్ల ధర్నా

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




అసెంబ్లీలో మంత్రి బాల వీరాంజనేయ స్వామి వాలంటీర్ల విషయంలో ప్రజలకు అసత్యాలు చెప్తుంటే చంద్రబాబు మౌనంగా ఉండడాన్ని తప్పుపడుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఏపీ గ్రామ వార్డు వాలంటీర్ల సంఘం కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ ధర్నాను ఉద్దేశిస్తూ సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, వాలంటీర్ల సంఘం నాయకులు వరుణ్, నందేశ్వరరావు మాట్లాడుతూ2023 ఆగస్టు తర్వాత వాలంటీర్లను రెన్యువల్ చేయకుండా 2024 మే వరకు వేతనాలు ఎలా చెల్లించారని ప్రశ్నించారు. ఎన్నికల విధుల నుండి వాలంటీర్లను తప్పించాలని హైకోర్టుకు ఎందుకు వెళ్లారని నిలదీశారు. దేవాలయం లాంటి అసెంబ్లీలో ప్రజలకు అసత్యాలు చెప్పడానికి మానుకోవాలని, మంత్రి బాల వీరంజనేయ స్వామి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వాలంటీర్లందరిని కొనసాగించి, 10వేలు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎన్నో ఆశలతో కూటమినేతలకు ఓట్లు వేసి గెలిపిస్తే ఇలా అబద్ధాలు చెప్పి నమ్మకాన్ని పోగొట్టుకోవద్దని, అవసరమైతే వాలంటీర్లందరిని సమీకరించి కలెక్టరేట్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. అడక్కుండా హామీలు ఇచ్చి, అడుక్కునేలా చేశారని నినాదాలిచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు ప్రకాష్, ఎవి.గంగాధర్, ఇ.వరుణ్ కుమార్, సంతోషి, లక్ష్మీ ప్రసన్న, భవాని, నాగలక్ష్మి, త్రిపుర సుందరి, భ్రమరాంబిక తదితరులు పాల్గొన్నారు

## మెగా లేఔట్ లో గృహ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయండి

### - గృహ నిర్మాణ సంస్థ పిడి రాజారత్నం



ప్రజాభూమి పులివెందుల టౌన్

పట్టణ పరిధిలోని మెగా లేఅవుట్లో నిర్మిస్తున్న గృహాలను వేగవంతంగా పూర్తి చేయాలని గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ రాజా రత్నం అన్నారు. శుక్రవారం ఆయన మెగా లేఅవుట్ ను పరిశీలించారు. సందర్భంగా హౌసింగ్ డిఈ రమణారెడ్డి, డిఇసి ఏజెన్సీ ప్రతినిధి శ్రీనివాస్ , ఆన్లైన్లో ఇంటి నిర్మాణ దశలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ రాముడు , హౌసింగ్ సిబ్బంది వార్డ్ ఎమినిటీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి పెండింగ్ బిల్లు లు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమం లో ఏఈ హౌసింగ్ రామసురా రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు వృత్తి,విద్య పై అవగాహన




ప్రజాభూమి, లింగాల

పులివెందుల నియోజకవర్గ లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్నడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం ఇప్పట్ల స్కూల్ విద్యార్థులకు ప్రత్యక్షంగా బోధించిన అనుభవాలతో ఉత్తమ అభ్యసనను అందించవచ్చునని పాఠశాల ప్రిన్సిపాల్ బి. సత్యవతమ్మ , వైస్ ప్రిన్సిపాల్ టి. లక్ష్మీనరసమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐఎస్ఇ సిటీ స్కిల్స్ వారి సహకారంతో పాఠశాల విద్యార్థులను పులివెందులలోని సోలార్ ప్లాంట్ కు తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అక్కడ రెనావబుల్ ఎనర్జీ స్కిల్స్ ప్రోగ్రాం ల పైన శిక్షణ నైపుణ్య తరగతులను స్పష్టంగా వివరించడం జరిగిందన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు వృత్తి విద్య పైన అవగాహన కల్పించేందుకు ఇండస్ట్రియల్ ఫీల్డ్ ట్రిప్పుకు తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు ప్రత్యక్ష అనుభవాల ద్వారా బోధన చేయడం ఉత్తమ ఫలితాలను ఇస్తుందని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ ఒకేషనల్ ట్రైనర్ టి కవిత,ఐటి ఒకేషనల్ ట్రైనర్ బి పార్వతి, పిఈటి, టీచర్ బి. నిఖిల రెడ్డి, ఎలక్ట్రిషన్ ఎస్. శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు లైసెన్సు తప్పనిసరి

### - ఎస్సై తిరుపాల్ నాయక్

ప్రజాభూమి, వేంపల్లె

వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలని ఎస్సై తిరుపాల్ నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక నాలుగు రోడ్ల కూడలి నందు తదితర ప్రాంతాలలో వాహనాలను సిబ్బందితో కలసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ఇంటి నుండి బయటకు వచ్చేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రతి వాహనదారుడు వాహనం లో వెళ్ళేటప్పుడు రికార్డులు తమ వద్ద వుంచుకోవలని సూచించారు. కార్ డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకొని డ్రైవింగ్ చేయాలన్నారు. హెడ్ కానిస్టేబుల్ సాయిబాబా కానిస్టేబుల్లు నాగరాజు, రవికుమార్, ఆనంద్ పాల్గొన్నారు.



ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

# లేపాక్షి పీహెచ్సీలో గర్భవతులకు వైద్య పరీక్షలు

## ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్ గర్భవతులకు అన్నదానం.

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం గర్భవతులకు వైద్యాధికారి వెంకట చిరంజీవి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులు ఆచరించాల్సిన పలు సూచనలు, సలహాలను అందజేశారు. గర్భవతులు నిత్యము పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. తల్లి ,బిడ్డ క్షేమంగా ఉండాలంటే శారీరక, మానసిక రుగ్మతలకు దూరంగా ఉండాలన్నారు. క్రమం తప్పక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో టీకాలను వేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లోనే వైద్య పరీక్షలు చేసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గర్భవతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ నేతృత్వంలో గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం, సి హెచ్ ఓ సీతా మహాలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ రమాదేవి లతోపాటు వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# దుర్గాలయంలో విశేష పూజలు

## భక్తులతో కిటకిటలాడిన వీరభద్రాలయం.

ప్రజా భూమి ,లేపాక్షి



ప్రపంచ పర్యాటక చిత్రపటంలో పేరెన్నికగన్న లేపాక్షి వీరభద్రాలయంలో వెలసిన దుర్గాదేవికి కార్తీక శుక్రవారం పురస్కరించుకొని విశేష పూజలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమారులు ఉదయం వీరభద్రస్వామి ,దుర్గాదేవి, పాపనాశశ్వర స్వామి లకు అభిషేక అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివార్లను వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ఈ సందర్భంగా దుర్గాదేవికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు మహా మంగళ హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో లేపాక్షి వీరభద్రాలయం కీటకిటలాడింది.

# శివకుమార్ కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పరిగి మండల పరిధిలోని ఇండియన్ డిజైన్ పరిశ్రమలో పనిచేస్తున్న శివకుమార్ అనే కార్మికుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం విదితమే. విషయం తెలుసుకున్న పరిగికి చెందిన కర్ణాటక హైకోర్టు న్యాయవాది, దివ్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ వేణుగోపాలరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. దహన సంస్కారాల కోసం తక్షణ సహాయం కింద రూ.5,000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

# పెండింగ్ లో ఉన్న ప్రోత్సాహకాలను వెంటనే విడుదల చేయాలి

## - ఎన్ఆర్ఈజీఎస్ ను మల్బరీ సాగుకు అనుసంధానం చేపట్టాలి

## - పట్టు పరిశ్రమ శాఖ కమిషనర్ ను కోరిన పట్టు రైతులు

ప్రజాభూమి, హిందూపురంటౌన్



రాష్ట్రవ్యాప్తంగా పట్టు రైతులకు, రీలర్లకు విడుదల చేయాల్సిన ప్రోత్సాహక నిధులను వెంటనే విడుదల చేయాలని పట్టు పరిశ్రమ శాఖ కమిషనర్ శ్రీనివాసులు ను కలిసి పట్టు రైతులు, రీలర్లు కోరారు. శుక్రవారం గుంటూరులో పట్టు పరిశ్రమ శాఖ కమిషనర్ ను కలిసి పట్టు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిని అందించారు. ఈ సందర్భంగా పట్టు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధనాపురం వెంకట్రామి రెడ్డి, జిల్లా నాయకులు సిద్ధారెడ్డి లు కమిషనర్ తో మాట్లాడుతూ, 2010-19 మధ్యకాలంలో పట్టు రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవడం జరిగిందన్నారు. 2019 అనంతరం ఏర్పడిన ప్రభుత్వం పట్టు రైతులను పూర్తిగా విస్మరించిందన్నారు. బై వోల్టిన్ పట్టును రైతు పండిస్తే ఒక కేజీ పట్టుకు 50 ప్రోత్సాహకంగా అందించిందని, దీంతో పాటు సెరిఫెడ్ రైతులకు 75 శాతం సబ్సిడీతో రోగ నిరోధక మందులు, ప్లాస్టిక్ నేత్రికలు, పరికరాలు అందించారని, 90 శాతం సబ్సిడీతో డ్రిప్ సౌకర్యం, 70 శాతంతో మల్బరీ మొక్కలు, 50 శాతంతో వేప పిండి అందించారు. పట్టుపురుగుల షెడ్ల నిర్మాణాలకు, వరండాల ఏర్పాటుకు 75 శాతం సబ్సిడీని అందించి అప్పటి ప్రభుత్వాలు అన్ని విధాలా సహకారం అందించినట్టు చెప్పారు. అయితే 2019 అనంతరం ఏర్పడిన ప్రభుత్వం పట్టు రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. రైతులకు ఇవ్వాల్సిన ఇన్సెంటివ్ సైతం విడుదల చేయలేదన్నారు. రైతు ప్రభుత్వమని చెప్పుకునే వైఎస్ఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పట్టు రైతులు మల్బరీ సాగు చేయడం వదిలేశారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వమైన పట్టు రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. వెంటనే రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఇవ్వాల్సిన ప్రోత్సాహక బకాయిలు రూ. 54 కోట్లు విడుదల చేసి, ఈ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలన్నారు. గత ప్రభుత్వం నిలిపివేసిన రాయితీలన్నింటిని కొనసాగిస్తూ, ఉత్పత్తి ఖర్చులు పెరిగిన దృష్ట్యా ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని కోరారు. పట్టు పరిశ్రమ శాఖలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, పదవీ విరమణ పొందిన స్థానాల్లో నూతనంగా నియమకాలు చేపట్టలేదని, ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ భర్తీ చేసి సాంకేతిక సలహాలను ఎప్పటికప్పుడు రైతులకు అందించాలన్నారు. రైతు భరోసా కేంద్రాలలో వీధుల నిర్వహిస్తున్న పట్టు పరిశ్రమ సహాయకులను పట్టు పరిశ్రమ శాఖ ఆధీనంలోకి తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో కూలీల సమస్య తీవ్రంగా వెంటాడుతుందని, మల్బరీ సాగును జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి అనుసంధానం చేసి అన్ని రకాల యంత్రాలను సబ్సిడీతో రైతులకు ఇవ్వాలన్నారు. పట్టుగుళ్ల మార్కెట్ లలో ఆన్ లైవ్ విధానాన్ని అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ టెక్స్ టైల్ చట్టాన్ని కఠినంగా అమలు చేసి పవర్ లూమ్స్ నిర్వాహకులు విధిగా పట్టుధారాన్ని ఉపయోగించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. రైతులు వివరించిన అన్ని సమస్యలను విన్న పట్టు పరిశ్రమ శాఖ కమిషనర్ సానుకూలంగా స్పందించి పట్టు పరిశ్రమకు పట్టు రైతులు, రీలర్లు రెండు కళ్ళని అన్ని సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పట్టు రైతు సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టు రైతు సంఘం నాయకులు పరిగి నవీన్, సోమశేఖర్, హనుమంతరాయప్ప, ధర్మవరం ఆదినారాయణప్ప, ఎనుములదొడ్డి మల్లి, పలమనేరు శంకర్ తో పాటు రైతులు, డీలర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# మంత్రివర్గ నిర్ణయం హర్షణీయం

## -చంద్రబాబు చిత్రపటానికి న్యాయవాదుల క్షీరాభిషేకం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం నిర్ణయించడం హర్షణీయమని న్యాయవాదుల సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించడానికి న్యాయవాదులు స్వాగతించారు. ఇందులో భాగంగా శుక్రవారం స్థానిక న్యాయస్థానం ముందు చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తన పాదయాత్ర సందర్భంగా కర్నూల్ లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగానే మంత్రివర్గం నిర్ణయించి అసెంబ్లీలో ఆమోదించడం పట్ల న్యాయవాదులు కృతజ్ఞతలు తెలిపారు. దీనికి తోడు లోకాయుక్త మానవ హక్కుల న్యాయస్థానాలను కర్నూలు నుండి తరలించేది లేదని ముఖ్యమంత్రి ప్రకటించడం ఈ ప్రాంత న్యాయవాదులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి పురోభివృద్ధికి సహకరించాలని కోరారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ లతోపాటు మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు రాజశేఖర్, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, టిడిపి న్యాయవిభాగ పార్లమెంటు అధ్యక్షులు శివశంకర్, న్యాయవాదులు సుదర్శన్, సిద్దు, నాగేంద్ర, మనోహర్ రెడ్డి, నాగరాజు రెడ్డి, కోదండ రామారావు, శ్రీరాములు, వెంకటేష్, మురళి, ఈశ్వర్ రవిచంద్ర, రకీబ్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యంపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి

## -తొమ్మిదో వార్డులో వైద్య పరీక్షలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్,



హిందూపురం నియోజకవర్గం ప్రజల ఆరోగ్యం పై స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఇప్పటికే పట్టణంలోని జిల్లాస్థాయి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్నో వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. దీనికి తోడు నియోజకవర్గంలోని గ్రామాల్లో ఆరోగ్య రథం ద్వారా వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 9 వ వార్డు లక్ష్మీపురం లో నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ ఉచిత ఆరోగ్య రథం ద్వారా వైద్య సేవలను అందించారు. ఈ సందర్భంగా స్థానికులకు సాధారణ జబ్బులతో పాటు బిపి, షుగర్ , థైరాయిడ్ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే మోకాళ్ళ నొప్పులు, ఇతర జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు, కౌన్సిలర్ డీఈ.రమేష్ కుమార్, 9 వ వార్డ్ కౌన్సిలర్ దుర్గా మంజుల, క్లస్టర్ ఇంచార్జి ప్రెస్ వెంకటేష్, బీసీ సెల్ అధ్యక్షులు దుర్గా నవీన్, నాయకులు ప్రసాద్, సునీల్ కుమార్, శివ, గోవింద్, దివాకర్, అబ్దుల్ అలీం, వెంకటేష్, షాకీర్, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 15 లోపు పంటల భీమాకు ప్రీమియం చెల్లించండి

## - మండల వ్యవసాయ అధికారిని కాత్యాయిని



ప్రజాభూమి, పుట్లూరు

రబీ 2024 పంటలకు భీమా ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన అండ్ రెస్ట్రిక్టెడ్ వెదర్ బేస్డ్ క్రాప్ ఇన్సూరెన్స్ రబీ 2024 నుండి కొత్తగా ఇచ్చిన మార్గదర్శకాల మేరకు రబీలో రైతులు ఎవరైతే పంట రుణాలు పొందుతారో వాళ్లకు బ్యాంక్ నుండే ప్రీమియం చెల్లింపబడుతుంది అని మండల వ్యవసాయ అధికారిని కాత్యాయిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంక్ లో పంట రుణాలు తీసుకొని రైతులు (నాన్ లోని ఫార్మర్స్) ఎవరైనా ఉంటే ఈ క్రింద తెలిపిన పంటలు పప్పు శనగ,వేరు శనగ, జొన్న , మొక్కజొన్న తదితర పంటలకు రైతులే మీసేవ లేదా CSC(కామన్ సర్వీస్ సెంటర్) లలో రైతులే ప్రీమియం చెల్లించవలసి ఉంటుంది.ఈ క్రింద తెలిపిన ప్రీమియం చెల్లించవలసిన పంటలు (1ఎకరానికి)వేరుశనగ - 480/-పప్పుశనగ - 450/-జొన్న - 315/-మొక్కజొన్న - 525/- రూపాయిల చొప్పున రైతులు పట్టాదారు పాసు పుస్తకాలు, ఆధార్, బ్యాంక్ అకౌంట్ జి మరియు పంట సాగు ధ్రువీకరణ పత్రం రైతు సేవా కేంద్రం(%=ాఖ%) సిబ్బంది నుంచి పొంది మీసేవ లో పంట భీమా ప్రీమియం కట్టవలసినది గా కోరడం అయినది. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగినచో పంటలకు భీమా వల్ల పంట నష్ట పరిహారం పొందే అవకాశం ఉంది కాబట్టి రైతు సోదరులందరు గమణించుకొని భీమా ప్రీమియం డిసెంబర్ 15 2024 లోపు చెల్లించాలని వారు తెలిపారు.

# ఇరాక్ దేశానికి "అనంత" అరటి ఉత్పత్తులు

**విజయవాడ నుంచి వర్చువల్ గా పాల్గొని ప్రారంభించిన వ్యవసాయ మార్కెటింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ .రాజశేఖర్, ఏపీ. గుంటూరు హార్టికల్చర్ అండ్ సిరికల్చర్ డైరెక్టర్ కె.శ్రీనివాసులు**

**- తాడిపత్రి రైల్వే స్టేషన్ నుంచి రైల్ ను పచ్చ జెండా ఊపి ప్రారంభించిన అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ., తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి.ప్రభాకర్ రెడ్డి, అధికారులు**




ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

అరటి ఉత్పత్తులు అనంతపురం జిల్లా నుంచి ఇరాక్ దేశానికి ఎగుమతి అయ్యే ప్రక్రియ ప్రారంభ మైంది. ఇందుకు సంబంధించి శుక్రవారం తాడిపత్రి రైల్వే స్టేషన్ లో బనానా రైలును అధికార యంత్రాంగం ప్రారంభించింది. తాడిపత్రి రైల్వే స్టేషన్ నుంచి ముంబైకి.. అక్కడి నుంచి షిప్ ద్వారా ఇరాక్ దేశానికి అరటి ఉత్పత్తులు వెళ్ళనున్నాయి. ఈ బనానా రైల్ ను విజయవాడ నుంచి వర్చువల్ గా పాల్గొని ప్రారంభించిన వ్యవసాయ, మార్కెటింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బి.రాజశేఖర్, ఏపీ.గుంటూరు హార్టికల్చర్ అండ్ సిరికల్చర్ డైరెక్టర్ కె.శ్రీనివాసులు, తదితరులతో పాటు అనంతరం తాడిపత్రి రైల్వే స్టేషన్ నుంచి అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ., తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ జెసి.ప్రభాకర్ రెడ్డి, న్యూఢిల్లీ ఏపీఈడీఏ జనరల్ మేనేజర్ వినీత సుధన్షు, హైదరాబాద్ కంటైనర్ కార్పొరేషన్, సీనియర్ జనరల్ మేనేజర్ అనిత బారిక్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు ప్రారంభించారు. కార్యక్రమంలో శ్రీకృష్ణ ఇంపెక్స్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అనిష్ అగర్వాల్, ఆర్డీఓ కేశవనాయుడు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎంఐపీ పిడి రఘునాథరెడ్డి, ఎడి ఫిరోజ్ ఖాన్, తాడిపత్రి రైల్వే స్టేషన్ మేనేజర్ అనిల్, కమర్షియల్ ఇన్స్పెక్టర్ హనూప్ కుమార్, ఆయా శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజా భూమి, లేపాక్షి:

మండల కేంద్రమైన లేపాక్షి లోని 33/11 కె.వి సబ్ స్టేషన్ లో ట్రాన్స్ఫార్మర్లకు అవసరమైన మరమ్మత్తుల కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీ ఎస్ పి డీసీఎల్ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేశులు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. లేపాక్షి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని చోళ సముద్రం, బసవన్నపల్లి, నాయన పల్లి, కుర్లపల్లి ,లేపాక్షి, నవోదయ విద్యాలయ, కంచి సముద్రం, బింగిపల్లి ఫీడర్లలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ అధికారులతో సహకరించాలని ఏఈ వెంకటేశులు ఒక ప్రకటనలో తెలిపారు.

# నిర్దేశించిన రుసుమే తీసుకోవాలి

## మీసేవ, ఆధార్ సెంటర్ నిర్వాహకులకు తహసిల్దార్ ఆదేశాలు



ప్రజాభూమి, ముదిగుబ్బ

ముదిగుబ్బ తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండలంలో పనిచేస్తున్న మీసేవ, ఆధార్ సెంటర్ ల నిర్వాహకులతో తహసిల్దార్ నారాయణస్వామి సమావేశమయ్యారు. ఈసందర్భంగా వారితో మాట్లాడుతూ ప్రతిపనికి ప్రభుత్వం నిర్దేశించిన రుసుమునే తీసుకోవాలని అదనంగా తీసుకుంటున్నట్లు తన దృష్టికి వచ్చిన, ప్రజలు ఫిర్యాదులు చేసిన విచారించి క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఇప్పటికే పలువురు నిర్వాహకులు ఆధార్ అప్డేట్, పాసుబుక్కుల కొరకు రైతులు చేసుకుంటున్న మ్యుటేషన్లలోను, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇంకా ఇతరాత్ర దృవపత్రాలపై ఆదానంగా ఊహించని విధంగా మొత్తాలు దండుకుంటున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఆ ఒకరిద్దరి పేర్లు బహిర్గతం చేయనని మీరే మానవతా దృక్పథంతో విద్యార్థులు, రైతులు, ప్రజలు వివిధ రకాల ధ్రువపత్రాల కోసం మీ దగ్గరికి వచ్చినప్పుడు గౌరవ మర్యాదలతో ప్రవర్తించి వారికి సహాయ సహకారాలు అందించినప్పుడే నానుంచి మీకు సహాయ సహకారాలు అందుతాయని సూచించారు.

# మండలంలో వరుస చోరీలతో బెంబేలుఎత్తుతున్న రైతులు



ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండలంలోని ఏ కొండాపురం గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి కాపర్ వైర్ను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లడం జరిగినది. సంఘటన స్థలాన్ని ఏఈ విజయ్, ఎస్సై హేమాద్రి పరిశీలించడం జరిగినది. మండలంలో బోరుబావులకు సంబంధించిన విద్యుత్ వైర్లు చోరీ చేసిన దొంగలు నేడు ఏకంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను పగలగొట్టి కాపర్ వైర్ దొంగలించడంతో ఎస్ఐ హేమాద్రి సంఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి దొంగతనానికి పాల్పడిన వారిని తొందరలోనే పట్టుకోవడం జరుగుతుందని, ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా అనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు. ఏఈ విజయ్ మాట్లాడుతూ ఇలాంటి దొంగతనాలు జరగకుండా రైతులు రాత్రి వేళలో కూడా అప్పుడప్పుడు పొలాలకు వెళ్తూ ఉంటే ఇలాంటి దొంగతనాలను అరికట్టవచ్చని ఆయన తెలిపారు.

# కొటిపిలో ఉచిత వైద్య శిబిరం

## -100 మందికి వైద్య పరీక్షలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండల పరిధిలోని కొటిపి లో శుక్రవారం వాసవ్య మహిళా మండలి విప్రో కేర్ సహకారంతో కుశాల్ హెల్త్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత శ్రీ వ్యాధుల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు వందమంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం నిర్వహించిన వైద్య శిబిరంలో ఎక్కువ మంది మహిళలు నెలసరి సమస్యలతో ఉన్నారన్నారు. ఆయా మహిళలు పాటించాల్సిన ఆరోగ్య నియమాలను, ఆహారపు అలవాట్లను ఆమె వివరించారు. అదేవిధంగా వివిధ వయస్సుల మహిళల్లో వచ్చే వ్యాధులు, నివారణ చర్యలను గురించి తెలియజేశారు. కార్యక్రమంలో కుశాల్ హెల్త్ క్లినిక్ సిబ్బంది సహకారం అందించారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677